సూపర్ సిక్స్ - సూపర్ హిట్

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-9-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 220 పేజీలు: 12 వెల: 6.50

స్వాగతం - సుస్వాగతం
బాబు సూపర్ 6



10-09pg2exHMNWJQER 2nd_10-09pg2exHMNWJQER.qxd 9/9/2025 11:55 PM Page 1





పార్లమెంటులో మంగళవారం జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ స్పీకర్ హరివంశ్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, నిర్మలాసీతారామన్, జైశంకర్, జెపి నడ్డా, గడ్కరి, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్

# నాలుగు దశల్లో స్థానిక ఎన్నికలు

>> ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు ఇటీవల లేఖలు రాశారు. నగర పాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవి కాలం 2026, మార్చిలో.. అలాగే సర్పంచుల పదవీ కాలం సైతం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగియనుంది. దీంతో మూడు నెలలు ముందే ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తన లేఖలో తెలిపారు. ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్‌ను అనుసరించి 2025 అక్టోబర్ 15 లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, ప్రచురించాలి.

నవంబర్ 1 నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాలి. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలి. డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి. చివరగా 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి.. అదే నెలలో ఫలితాలు ప్రకటించాలి.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్!

>> చేస్తోందని, తమ అయిదేళ్ల పాలనలో ఈ కాలేజీలను సక్రమంగా నిర్వహించి ఉంటే పిపిపి మోడల్ అవసరమే ఉండేది కాదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అనేక కుంభకోణాలకు పాల్పడ్డారని మంత్రి ఆరోపించారు. రాయలసీమకు అక్రమ మద్యం, నిధుల బదిలీ వంటి అంశాల్లో కేతిరెడ్డి వెంకట్రెడ్డి పాత్రపై తీవ్ర అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తానికి, ప్రజల ఆశీర్వాదం కారణంగానే రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోందని, ఈ అభివృద్ధి పథంలో అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం అవసరమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్- సూపర్ హిట్ మహాసభ ద్వారా రాష్ట్రంలోని 5 కోట్లు 30 లక్షల ప్రజలకు కృతజ్ఞతలు తెలపడానికి ఈ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.

# వ్యాపిస్తున్న విషజ్వరాలు

>> మారుతున్నాయి. నగరంలో 27 కిలోమీటర్ల పరిధిలో ఏలూరు, బందర్, రైవస్ కాలువలు, 15 కిలోమీటర్ల మేర బుడమేరు ప్రవహిస్తోంది. వీటిలో చెత్తా చెదారం వేయడం దోమల వ్యాప్తికి దారితీస్తోంది. ఒకట్రెండు రోజులైనా జ్వరం తగ్గనివారు, వైద్యులను సంప్రదిస్తున్నారు. విజయవాడలోని పలు ప్రాంతాల్లో పైప్‌లైన్ లీకేజీలతో తాగునీరు కలుషితమవుతోంది. దీనివల్ల కూడా జ్వరాలు పంజా విసురుతున్నాయి. జీజీహెచ్‌లో రోజూ 40 నుంచి 50 ఓపీ కేసులు వైరల్ జ్వరాలవే నమోదవుతున్నాయి. సగటున రోజుకు 28 ఇన్ పేషెంట్లను చేర్చుకుంటున్నారు. వర్షాకాలం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడమే ప్రధాన కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు. డెంగీ బారినపడితే ప్రాణాపాయం ముప్పు ఎక్కువ ఉంటుంది. ముందుగానే గుర్తించి అప్రమత్తమవ్వకపోతే ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది. ప్రధానంగా ప్లేట్‌లెట్స్ పడిపోవడం, శరీర వ్యాధి నిరోధక వ్యవస్థపై దాడి చేయడం జరుగుతుంది. డెంగీకి కారణమయ్యే దోమలు మంచినీటిలో పెరుగుతాయి. ప్రధానంగా వర్షం పడినప్పుడు ఇళ్లకు చుట్టుపక్కల ఉండే ఖాళీ పాత్రలు, కుండీల్లో నీరు చేరి వాటిలో డెంగీ దోమలు పెరుగుతుంటాయి. మురికి కాల్వల దగర ఇవి తక్కువ ఉంటాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో వారాల తరబడి చికిత్స కోసం చేరి ఆర్థికంగా, శారీరకంగా ఎన్నో కుటుంబాలు చితికిపోయాయి. విజయవాడలో ఎక్కువగా ప్రైవేటు ఆస్పత్రులను బాధితులు ఆశ్రయిస్తుండగా పెద్దసంఖ్యలో ప్రభుత్వ ఆస్పత్రులకు సైతం వస్తున్నారు. ప్రజలు వర్షాకాలం వేళ తగిన జాగ్రత్తలు తీసుకుంటే జ్వరాలు రాకుండా అదుపు చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. సాధ్యమైనంతవరకు కాచి వడబోసిన నీటిని తాగడం మంచిదని సూచిస్తున్నారు. ఇక ఇంతగా విషజ్వరాలు ప్రబలుతుంటే ఆరోగ్యశాఖ తగిన రీతిలో స్పందించడం లేదనే అభియోగాలున్నాయి. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లులు ఫీవర్ సర్వేలు చేయడం లేదు, పలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో తగిన మందులు లేవు.

## పిఎస్ఆర్, కాంతి రాణాల
# సస్పెన్షన్ పొడిగింపు

>> ఈ రివ్యూ కమిటీ ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. దీంతో ఆయన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలలపాటు పొడిగించాలని ప్రభుత్వానికి రివ్యూ కమిటీ సిఫార్సు చేసింది. దీంతో అందుకు అనుగుణంగా సీఎస్ కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో 2026, మార్చి8 వ తేదీ వరకు పీఎస్ఆర్ ఆంజనేయులుపై సస్పెన్షన్ పొడిగించినట్లు అయింది. ఐపీఎస్ అధికారి కాంతి రాణా టాటాపై ఇప్పటికే ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆయనపై కూడా మరో 6నెలలపాటు పొడిగించింది. రాణా టాటాపై ఉన్న సస్పెన్షన్ వేటు ఎత్తి వేస్తే.. ఈ కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందని రివ్యూకమిటీ తన సమావేశంలో అభిప్రాయపడింది. ఇదే కారణాన్ని ప్రభుత్వానికి వివరించింది. దాంతో కాంతి రాణా టాటాపై సైతం ప్రభుత్వం సస్పెన్షన్‌ను పొడిగించింది. దీంతో 2026, మార్చి 8వ తేదీ వరకు ఆయనపై సస్పెన్షన్ విధించింది.

# జాతీయ సగటు దాటిన ఎపి వృద్ధి

>> టన్నులకు పెరిగింది (8 శాతం వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది. ఈ రంగాల్లో ఆదాయం మరింతగా వృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశాలున్నాయని సీఎం అన్నారు. కీలకంగా ఈ రంగాల్లో సుస్థిర ఆదాయ వృద్ధి మరింతగా ఉండాలన్నారు. అనుకున్న టార్గెట్స్ ఈ రంగంలో ఉండాలన్నారు. మైనింగ్ క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54 శాతం వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93 శాతం వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57 శాతం వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది. ఈ క్రమంలో ఈ రంగంలో ఆదాయం మరింత రెట్టింపు కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. హోటళ్లు, రవాణా పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92 శాతం వృద్ధి), రియల్ ఎస్టేట్ ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70 శాతం వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08 శాతం వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1 శాతం వృద్ధి)గా ఉంది. సేవారంగంలోను తగిన దృష్టిని పెడితే ఆదాయం వృద్ధి ఉంటుందన్నారు. ఆదాయం బాగా పెరిగితే సంక్షేమం పెరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు.

## 1500 కోట్ల తక్షణసాయం

>> ప్రధానిమోడీ ప్రశంసించారు. వరద నష్టాలను అంచనావేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్‌లోపరనయటించాయి. ఈ క్రమంలో కేంద్ర నివేదికలతోరాష్ట్ర ప్రభుత్వం అందించిన విజ్ఞప్తుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని ప్రధాని ప్రకటించారు.

## వారం - వర్జ్యం

10-09-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
తదియ మ.3.38
రేవతి సా.4.03
వర్జ్యం : ఉ.10.19-11.47
దు.ఉ.11.41-మ.12.30
శుభసమయం: ఉ.6.30-7.15, సా.5.15-5.45
రాహుకాలం - మ.12.00-1.30

## వారాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహకరమైన పరిస్థితి నెలకొంటుంది.

**వృషభం:** కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** అదృష్టానికి దగ్గరగా రోజులు గడుస్తున్నట్లు తోస్తుంది. సంపూర్ణమైన శుభఫలితాలు మాత్రం చేతికి అందవు.

**కర్కాటకం :** విదేశీయానికి చేసే ప్రయత్నాలు అనూహ్యంగా ముందుడుగు వేస్తారు.

**సింహం:** జీవిత భాగస్వామితో సామరస్యంగా వ్యవహరించి కుటుంబ వాతావరణాన్ని అనుకూలంగా మలచుకుంటారు.

**కన్య :** విద్యార్థినీ విద్యార్థులు విశేషమైన శ్రమ చేయవలసి ఉంటుంది. వాహనసౌఖ్యం.

**తుల :** శుభకార్యాలకు, సంఘంలో హోదా పెంచే కార్యక్రమాలకు అధికంగా ఖర్చుచేస్తారు.

**వృశ్చికం:** మంచి వ్యక్తిగా, మధ్యవర్తిగా పేరుగడిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**ధనుస్సు:** కీలక వ్యవహారాలలో అవరోధాలు ఏర్పడినా పూర్తి చేస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసినప్పుడు ఆలోచించి ముందుకు సాగడం మంచిది.

**కుంభం:** ఉద్యోగులకు విధి నిర్వహణలో బాధ్యతలు పెరుగుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారు సామరస్యం వహించటం మేలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్

>> ఓట్లు వచ్చాయని ఎన్నికల అధికారి పిసి మోడీ తెలిపారు. 152 ఓట్ల మార్జిన్ అంటే ఉపరాష్ట్రపతి ఎన్నికలో అతితక్కువ మెజార్టీ అనే చెప్పాలి. 2022లో జగదీప్ ధనకర్ ప్రత్యర్థి మార్గరెట్ ఆల్వాను భారీమెజార్టీతో ఓడించి గెలిచారు. గడచిన ఆరు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అన్నింటికంటే ఎక్కువ ఓట్లు సాధించారు. యానకు 528 ఓట్లు రాగా ఆల్వాకు కేవలం 182 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కూడా జరిగిందని చెపుతున్నారు. కనీసం 19 మంది ఎంపిలు ఎన్డీయే అభ్యర్థికి ఓటువేసినట్లు ఇండియా కూటమి అనుమానిస్తోంది. కాంగ్రెస్ పార్టీ 315 మంది విపక్ష ఎంపిలు తమకు ఉన్నారని ప్రకటించినా కేవలం 300 ఓట్లు మాత్రమే వచ్చాయి. చెల్లని 15 ఓట్లు ఇండియాకూటమి ఖాతాలోనే వేస్తున్నారని ఆరోపించింది. ఈ ఎన్నికలో 13 మంది ఎంపిలు ఓటింగ్‌కు హాజరుకాలేదు. బిజుజనతాదళ్ ఏడుగురు, భారత రాష్ట్రసమితినుంచి నలుగురు, శిరోమణి అకాలిదళ్‌నుంచి ఒకరు, ఒక స్వతంత్ర ఎంపి ఈ ఎన్నికలో పాల్గొనలేదు. ఉదయం పదిగంటలనుచి సాయంత్రం ఐదు గంటలవరకూ పోలింగ్‌కొనసాగితే సాయంత్రం ఆరుగంటలనుంచి ఓట్లలెక్కింపును ప్రారంభించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రధాని నరేంద్రమోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షాలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి మెజార్టీపట్ల అభినందించారు.

**రాధాకృష్ణన్‌ప్రస్థానం ఇదీ...!**

తమిళనాడులోని తిరుప్పూరులో 1957 అక్టోబరు 20వ తేదీ జన్మించిన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘునుంచి తన ప్రజాజీవితం ప్రారంభించారు. 17 ఏళ్లకే ఆయన భారతీయ జన్‌సింఘ్‌లోచేరి తదనంతరం బిజెపిలోకి వచ్చారు. 1980లో పార్టీ ఆవిర్భావంనుంచి కూడా బిజెపికి సైనికుడిలా పనిచేసారు. తమిళనాడు యూనిట్‌లో అనేక కీలక పదవులు పోషించారు. రాష్ట్ర అధ్యక్షుడుగా 2004 నుంచి 2007 వరకూ పనిచేసారు. 93రోజులపాటు 19 వేల క ఇలోమీటర్ల రథయాత్రలో తమిళనాడు ప్రాంతం మొత్తం చుట్టివచ్చారు. నదుల అనుసంధానం, ఉగ్రవాదంపై పోరాటం, సామాజిక సంస్కరణలు, డ్రగ్స్ వ్యతిరేకప్రచారంతో ఈపాదయాత్రను నిర్వహించారు. ఆ తర్వాత మరో రెండు ప్రత్యేక అంశాలపై రెండు సార్లు పాదయాత్రలునిర్వహించారు. మొదటిసారిగా 1988లో పార్లమెంటులోకి కోయంబత్తూరు స్థానంనుంచి ఎన్నికయ్యారు. తిరిగి 1999లో కూడా ఆస్థానం నిలబెట్టుకున్నారు. అనేక పర్యాయాలు పోటీచేసిన ఆయన 2014లో బిజెపి సొంతంగాపోటీచేసినా కూడా 3.9లక్షల ఓట్లతో గెలిచారు. పార్లమెంటులో ఆయన టెక్స్‌టైల్స్ పై నియమించిన స్థాయీ సంఘానికి ఛైర్మన్‌గా నియమించారు. పిఎస్‌యులు, ఫైనాన్స్, స్టాక్ ఎక్ఛేంజి కుంభకోణాల కమిటీకిఛైర్మన్‌గాపనిచేసారు. బిబిఎ చదివిన రాధాకృష్ణన్ పారిశ్రామిక వేత్తగా కూడా కొనసాగారు. 1985నుంచి 1988 వరకూ నూలు వడికిన ఫాబ్రిక్‌ను ఆయన బంగ్లాదేశ్‌కు ఎగుమతిచేసారు. యూరోప్, ఆసియా, మధ్యప్రాచ్యదేశాలతో ఎగుమతి సంబంధాలు కూడా పెంచుకన్నారు. కోయిర్ బోర్డుకు 2016 నుంచి 2020వరకూ ఛైర్మన్‌గాపనిచేసారు. కేరళ ఇన్‌ఛార్జిగా 2022లోపనిచేసారు. జార్ఖండ్‌కు గవర్నర్‌గా 2023 ఫిబ్రవరిలో నియమితులు కాగా పార్టీ రాజకీయాలనుంచి రాజ్యాంగ పదవిలోకి మారారు. నాలుగునెలల కాలంలోనేమొత్తం 24 జిల్లాల్లోపర్యటించారు. తెలంగాణకు కూడా ఇన్‌ఛార్జిగవర్నర్‌గా పనిచేసారు. పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా కొనసాగారు. 2024 జులైనుంచి ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా కొనసాగుతున్నారు.

# రైతు సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

>> మద్దతు ధరలతో సహాయాన్ని అందిస్తోందని అని తెలిపారు. రైతు సంతోషంగా ఉంటేనే గ్రామం, రాష్ట్రం బాగుంటాయని, రైతును మోసం చేసిన వైసీపీ పాలనకు రైతులు గుణపాఠం చెప్పారని, రైతు సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది 81వేల హెక్టార్లలో అధికంగా పంటలు వేయడం మరియు వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వలన రైతులు భయపడి, భవిష్యత్ అవసరాల కొరకు యూరియాని అధికంగా కొనుగోలు చేయటం వలన యూరియా డిమాండ్ అనూహ్యంగా పెరిగిందన్నారు. మధ్యలో ఒక నెల డ్రై స్పెల్ వచ్చి తరువాత ఒకేసారి వర్షాలు విస్తారంగా పడటం వలన ఎరువుల అవసరం పెరిగి యూరియా సరఫరా పై ఒత్తిడి పెరిగిందని, వాస్తవానికి ఖరీఫ్ సీజన్ కి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే 6.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని తెలిపారు. నేటివరకు 5.97 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా షాపుల్లోనూ మరియు ఆర్.ఎస్.కే. ల ద్వారా అమ్మకానికి సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించారని, దీంతో పూర్తి స్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉండి, యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందన్నారు. 2019 తరువాత పంటల భీమా పూర్తిగా విఫలం అయిందని, 201819 తరువాత ఏ రబీ సీజన్లో కూడా ఎలాంటి భీమా పరిహారం చెల్లించలేదని తెలిపారు. ఉచిత పంటల భీమా అని చెప్పి 202021లో ఖరీఫ్ కి మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకున్నారని, తరువాత శలీనీతీత్రో కలిసి ఉచిత పంటల భీమా అమలు చేస్తాం అని ప్రకటించి, రైతుల వాటా, రాష్ట్రం వాటా రెండిటినీ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది అని హామీ ఇచ్చి, 2022 ఖరీఫ్ తరువాత ప్రీమియం సబ్సిడీ చెల్లింపు చేయకుండా ఇచ్చిన హామీని గాలికి వదిలేసి, రైతులను నట్టేట ముంచారని, దీని కారణంగా 202223 రబీ నుండి రైతులకు భీమా పరిహారం సరైన సమయానికి చెల్లించక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.



కఠ్మాండులో మంగళవారం ఆందోళనల్లో పాల్గొన్న ప్రజలు

# నేపాల్‌లో కల్లోలం

>> సోషల్‌మీడియా బ్యాన్‌ను ఎత్తివేసినా కూడా ఎక్కడా తగ్గలేదు. మంత్రులు, ప్రధానులు, అధ్యక్షుడి వ్యక్తిగత నివాసాలను కూడా దగ్ధంచేస్తున్న ఆందోళనకారులు మంత్రులను పరుగులు పెట్టించి ఎగిరితన్ని మరీ కొడుతున్నారు. ఆందోళనకారుల అరాచకానికి వెనుకంజవేస్తున్న మంత్రులు రమేష్ లేఖక్; రామ్‌నాథ్ అధికారి, ప్రదీప్ యాదవ్ తదితరులతోపాటు అనేక మంది ఎంపిలు కూడా రాజీనామాలు అందచేసారు. ఈక్రమంలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసిన ప్రధాని కెపిఓలి శర్మ ప్రధానికార్యాలయంలో ఉండగానే ఆందోళనకారులు దూసుకురావడంతో ఓలి రాజీనామాచేసారు. అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ కూడా ప్రజ్వరిల్లిన హింసకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాలు చేసారు. ఆయనతోపాటు మంత్రులు, ఎంపిలు కూడా రాజీనామాలుచేసారు. అధ్యక్షుడు నివాసంతోపాటు మాజీ ప్రధాని పుష్కమాల్ దహల్, మంత్రి పృథ్వీసుబ్బ గురుంగ్, మాజీ హోంమంత్రి రమేష్ లేఖక్‌ల ఆస్తులను ధ్వంసంచేసారు. ఆర్థికమంత్రి బిష్ణుప్రసాద్ పౌడెల్‌ను వీధుల్లో పరుగులు పెట్టించారు. మాజీ ప్రధాని షేర్ బహాదూర్ దేవుబా, ఆయన సతీమణి ప్రస్తుత విదేశాంగమంత్రి అర్జురాణా దేవుబాలపైనా దాడులుచేసారు. ఈక్రమంలోనే ప్రస్తుత ప్రధాని కెపిశర్మ ఓలి చికిత్సచేయించుకునే నెపంతో దుబాయికి వెళ్లేందుకు సమాయత్తం అయ్యారు. వెంటనే ఆర్మీచీఫ్ అశోక్‌రాజ్ సిగ్డెల్‌తో చర్చలుజరిపిన తర్వాత రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. దీనితో నేపాల్ మొత్తం ఇపుడు ఆర్మీచేతుల్లోకి వెళ్లింది. ఆందోళనకారులను కట్టడిచేసేందుకు సైనిక పాలన ఒక్కటే మార్గంగా కనిపించింది. ప్రధాని తన నివాసం నుంచి సురక్షితంగా దుబాయ్‌కు వెళ్లేందుకుగాను హిమాలయన్ ఎయిర్‌వేస్ విమానం కూడా సిద్ధంచేసినట్లు సమాచారం. ఇదిలా ఉంటే అనేకమంది ఎంపిలు, మంత్రులు, ఇతర విఐపిలందరినీ సైనిక బ్యారక్‌లలోకి హెలికాప్టర్లలో తరలించారు. ఇప్పటివరకూ అధికారిక సమాచారంప్రకారం మొత్తం 22 మంది చనిపోగా 300మందికిపైగా గాయపడ్డారు. మాజీ ప్రధాని ఝూలానాథ్ ఖనాల్ నివాసానికి ఆందోళన కారులు నిప్పంటించడంతో ఆయన సతీమణి రాజ్యలక్ష్మి చిత్రకార్ తీవ్రంగా గాయపడ్డారు. ఆందోళన కారులు ఆమెను ఇంట్లో బంధించి నిప్పంటించారు. మంటల్లో చిక్కుకున్న ఆమెను సాయుధ సిబ్బంది బయటికి తెచ్చి హుటాహుటిన ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందారని ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు. సోషల్‌మీడియా నిషేధం, అవినీతి, నెపోకిడ్‌కు వ్యతిరేకంగాచేపట్టిన ఆందోళన రానురాను తీవ్రం అయి బంగ్లాదేశ్, శ్రీలంకలను పోలిన ఆందోళనగా మారిపోయింది. జనరేషన్‌జెడ్ ఆందోళనలు కాస్తా రాజకీయ సంక్షోభంలోకి మారిపోయింది. సునద్ గురుంగ్ ఈ ఆందోళనలకు మూలకారకుడని ప్రభుత్వం గుర్తించింది. ప్రస్తుత నేపాల్ ఉద్యమంలో యువత విద్యార్థులే అత్యధికులు పాల్గొన్నారు. దీనితో ఆందోళనకు ఆగ్రహావేసాలు తోడయి మంత్రులు, ప్రధానులు, దేశ అధ్యక్షుడు, మాజీ ప్రధానులు ఇళ్లు, ఇతర వ్యక్తిగత ఆస్తులు కూడా విధ్వంసానికి గురయ్యాయి.

**తాత్కాలికప్రధాని ఎంపికకు కసరత్తు**

ప్రధాని కెపిశర్మ ఓలి రాజీనామాచేయడంతో ఇపుడు తాత్కాలిక ప్రభుత్వాధినేతను ఎన్నుకోవాల్సి ఉంది. ఓలి దేశం వీడి వెళ్లే ప్రయత్నాల్లో ఉండటంతో తాత్కాలిక ప్రధానిగా ఖాట్మండు మేయర్ బాలేంద్రషా అవుతారని ప్రచారం తెరపైకి వచ్చింది. ప్రజలు ఆయన్ను బాలెన్ అని పిలుచుకుంటుంటారు. అయితే సైనిక పాలనలోకి వెళ్లనున్నట్లయితే ఇక తాత్కాలిక ప్రభుత్వం అవసరం ఉండదని, ముందు ఆందోళనలను కట్టడిచేసేందుకు సైనిక పాలన ఒక్కటే కీలకమని తేల్చారు. నేపాల్‌లో పెచ్చుమీరిన హింసకారణంగా అక్కడి భారతీయ పౌరులను కేంద్ర విదేశాంగశాఖ అప్రమత్తంచేసింది. అవసరమైతే తప్ప బయటికి రావద్దని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైతే భారత హైకమిషన్‌ను సంప్రదించాలని సూచించింది. ప్రస్తుతం నిరసనలు, ఆందోళనలను గమనిస్తున్నామని, ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని విదేశాంగశాఖ వెల్లడించింది. ఇతర నగరాల్లో కర్ఫ్యూకూడా ఉందని నేపాల్‌ప్రభుత్వం శాంతియుత మార్గాలు చర్చల ద్వారా సమస్యలను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్లు విదేశాంగశాఖప్రకటన విడుదలచేసింది. ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేయడంతో భారత్‌నుంచి ఖాట్మండు వెళ్లిన విమానసర్వీసులు నిలిచిపోయాయి. ఎయిర్ ఇండియా, ఇండిగో విమాన సర్వీసులు నిలిపివేసాయి. అక్కడి విమానాశ్రయంలో ల్యాండింగ్ సంకేతాలు రాకపోవడంతో తిరిగి లక్నోకే వచ్చేసాయి. దీనితో ప్రయాణీకులను అప్రమత్తం చేస్తూ ఆసంస్థలు మార్గదర్శకాలు కూడా జారీచేసాయి.

## ఎపిలోమరో నాలుగు రోజుల పాటు
# వర్షాలు కురిసే అవకాశం!

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ ఒడిశాఉత్తరాంధ్ర తీరాలకు ఆనుకొని వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, బుధవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని తెలిపింది. గంటకు 3040 కి.మీ. వేగంతో బలమైన గాలులకు తోడు పిడుగులు పడే అవకాశముందని హెచ్చరించింది. సోమవారం విశాఖపట్నం, అనకాపల్లి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కొన్ని చోట్ల గంటల వ్యవధిలోనే 60 మి.మీ పైగా వర్షపాతం నమోదైంది. అత్యధికంగా సాయంత్రం ఐదు గంటల వరకు విశాఖ జిల్లా పెందుర్తిలో 81 మి.మీ., అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో 68.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఈ వారాంతంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఏపీతోపాటు తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్రపై దీని ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపిన సంగతి తెలిసిందే. ఇది పశ్చిమవాయవ్య దిశగా ఏపీ, ఒడిశా, తెలంగాణ వైపు కదిలే అవకాశముందని, దీని ప్రభావంతో ఈ నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవొచ్చని పేర్కొంది.

# విజయవాడ నగరం పరిధిలో మరో భారీ ఫ్లైఓవరు !

**విజయవాడ,సెప్టెంబరు9ప్రభాతవార్తప్రతినిది:** విజయవాడ నగరం పరిధిలో మరో భారీ ఫ్లైవోవరు అందుబాటులోకి రానున్నది. హైదరాబాద్ - విజయవాడ 65వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గొల్లపూడి నుంచి పున్నమిఘాట్ వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. తాజాగా ఎన్‌హెచ్65 రహదారి విస్తరణ గొల్లపూడి వరకు పరిమితం చేయకుండా భవానీపురంలోని పున్నమిఘాట్ వరకు కొత్తగా విస్తరిస్తున్న నేపథ్యంలో కొత్తగా ఏర్పాటు చేసే 4 కిలోమీటర్ల పొడవున పైవంతెన నిర్మాణం చేపట్టాలనేది ప్రతిపాదన. దీంతో పాటు ఇబ్రహీంపట్నంలోనూ ఓ పైవంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రతిపాదనలరు ఎన్‌హెచ్‌ఏ ఆమోదం పొందితే నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరతాయి. బ్రహీంపట్నం ఊరిలో 1.3 కిలోమీటర్ల మేర మరో ఫ్లైఓవర్ నిర్మాణానికి అడుగులు వేస్తున్నారు. ఇందుకోసం కన్సల్టెన్సీ వారు ఎన్‌హెచ్ అధికారులకు ప్రతిపాదించారు. ఊరి ప్రారంభం నుంచి చివరి వరకు ఎటువంటి రహదారి ప్రమాదాలకు తావు లేకుండా ఫ్లైఓవర్ నిర్మించాలనే ఆలోచన చేసారు. హైదరాబాద్ వెళ్లేవారు, దుర్గగుడి, బస్టాండ్‌తో పాటు నగరంలోకి వచ్చే వారితో ఈ మార్గంలో ట్రాఫిక్ రోజురోజుకు రద్దీగా మారుతోంది. ప్రయాణికులు రోడ్డు మీదే ఇబ్బందులు పడరతున్నారు. దీనికి పరిష్కారంగా రహదారిని పున్నమిఘాట్ వరకు విస్తరించడమే భారీ ఊరట కలిగిస్తుంది. కాగా పైవంతెన కూడా నిర్మిస్తే నగరవాసులకు పెద్దవరం కాబోతోంది. ప్రతిపాదనల ప్రకారం గొల్లపూడి పశ్చిమ బైపాస్ దగ్గర ఈ పైవంతెన నిర్మాణం మొదలై దుర్గగుడి వంతెనలో కలుస్తుంది. ముందుగా అనుకున్న విధంగా రహదారి విస్తరణ చేపడితే గొల్లపూడి నుంచి భవానీపురం, ఇబ్రహీంపట్నం పరిధిలో ఆరు లైన్ల విస్తరణకు దాదాపు 150 ఎకరాలు అవసరం అవుతుంది. అయితే ఆయా ప్రాంతాల్లో మార్కెట్ విలువ ప్రకారం ఎకరం ధర రూ.1030 కోట్లు ఉంది. భూసేకరణకు రూ.100ల కోట్లలో పరిహారం చెల్లించాలి. దారిపొడవునా ఉన్న దుకాణ, వ్యాపార సముదాయాలను పూర్తిగానో పాక్షికంగానో తొలగించాల్సి వచ్చేది. కోర్టుల్లో వివాదాలు వంటి అనేక సమస్యలు వచ్చే వీలుంది. ఇప్పుడు ఈ సమస్యలేవీ లేకుండా పైవంతెనతో పరిష్కారం చూపనున్నారు.

: fb.com/vaartha Digital
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
10-9-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 220 పేజీలు: 12 వెల: 6.50
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

అధ్యక్షుడు, ప్రధాని, మంత్రుల రాజీనామా
వారి ఇళ్లపై దాడులు జరిపిన నిరసనకారులు
మాజీ ప్రధాని ఝులానా ఖనాల్ సతీమణి హత్య
దుబాయికి వెళ్లేందుకు ప్రధాని ప్రయత్నం
పాలన సైనికుల చేతుల్లోకి!




# నేపాల్‌లో కల్లోలం

## దద్దరిల్లిన హిమాలయ దేశం

### అవినీతి, సోషల్ మీడియా బ్యాన్‌కు వ్యతిరేకంగా భారీ ఆందోళనలు

**ఖాట్మండు, సెప్టెంబరు 9:** నేపాల్‌ను ఇపుడు సోషల్‌మీడియా బ్యాన్‌పై ఉన్న వ్యతిరేకతతోపాటు నెపోకిడ్‌రూపంలో మరో ఉద్యమం తీవ్రస్థాయికి చేరడంతో రాజకీయ సంక్షోభంలోని నేపాల్‌చేరింది. ఆందోళనల్లో నిరసనకారులు >>2




# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్

## ఎన్డీయే అభ్యర్థి విజయం

152 ఓట్ల ఆధిక్యత

19 మంది క్రాస్ ఓటింగ్ చేసినట్లు ఇండియా కూటమి అనుమానం




ఓటు వేస్తున్న ప్రధాని మోడీ




ఓటు వేస్తున్న సోనియా


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రతిష్టాత్మకంగాజరిగిన ఉపరాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికలో ఎన్డీయే అభ్యర్థి మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ విజయం సాధించారు. 68 ఏళ్ల రాధాకృష్ణన్ ఎన్నికలనంతరం జరిగిన ఓట్లలెక్కింపులో 452 ఓట్లు సాధించారు. ఆయనకు ప్రత్యర్థిగా ఇండియా కూటమి పార్టీల తరపున పోటీచేసిన సుప్రీం మాజీ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 మొదటి ప్రాధాన్యత ఓట్లు లభించాయి. దీనితో 152 ఓట్ల మెజార్టీతో సిపి రాధాకృష్ణన్ ఎన్నికయినట్లు ప్రకటించారు. మొత్తం 781 ఓట్లలో 767 ఓట్లు పోల్ అయితే 15 ఓట్లుచెల్లనివిగా ప్రకటించారు. 14 మంది ఎంపిలు ఓటింగ్‌కు హాజరుకాలేదు. చెల్లుబాటయిన ఓట్లలోనే 452 ఓట్లు రాధాకృష్ణన్‌కు మొదటి ప్రాధాన్యత ఓట్లుగా వచ్చాయి. ప్రత్యర్థి జస్టిస్ రెడ్డికి 300 >>2

# జాతీయ సగటు దాటిన ఏపి వృద్ధి

## గతేడాదికంటే మెరుగైన ఫలితాలు

### జిఎస్డీపీ తొలి త్రైమాసికంలో రెండంకెల పురోగతి

### సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



**విజయవాడ సెప్టెంబర్ 9,ప్రభాతవార్త ప్రతినిధి:** సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 202526 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతంవృద్ధి సాధనకు కృషిచేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు. మనం ఎప్పటికప్పుడు మంచి ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో వృద్ధిరేటు అధికంగా ఉండాలన్నారు.

**అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం**

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు. ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని మరింత వ్యూహాత్మకంగా వృద్ధి శాతం పెంచుకోవాలన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో అవకాశాలను గుర్తించాలన్నారు. దీని వలన ఆర్థిక వృద్ధి పెరుగుతుందన్నారు.

**పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి**

జాతీయ సగటును మించి 202526 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు. జీఎస్డీపీ మరింతగా వృద్ధి చేయడానికి అవకాశాలను గుర్తించాలన్నారు. ఈ విషయంలో ప్రణాళికా విభాగం మరింత దృష్టి కేంద్రీకరించాలన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65 శాతం వృద్ధి), చేపల పెంపకంఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52 శాతం వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ >>2

# వరద పీడిత హిమాచల్‌కు 1500 కోట్ల తక్షణసాయం

## ప్రధాని మోడీ ఏరియల్ సర్వే



మంగళవారం హెలికాప్టర్‌లో హిమాచల్ ప్రదేశ్‌లో వరద వివరాలు వెల్లడిస్తున్న నేవీ అధికారి

**సిమ్లా, సెప్టెంబరు 9:** భారీ వర్షాలు వరదలతో అతలాకుతలం అయిన హిమాచల్‌ప్రదేశ్‌కు తక్షణ సాయం కిందప్రధానిమోడీ రూ.1500 కోట్లుప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వేద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి 50 వేల వంతున పరిహారం ప్రకటించారు. ఏరియల్‌సర్వే అనంతరం ప్రధానిమోడీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్‌శుక్లా తదితరులతో సమీక్ష నిర్వహించారు. నష్టాన్ని అంచనావేసారు. వరద బాధితులు కొందరినిపరామర్శించారు. ప్రస్తుత విపత్కరపరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటి ఉంటామని వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్నివిధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నం అయిన ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రాష్ట్ర యంత్రాంగం సేవలను >>2



# రైతు సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## వైఎస్సార్సీ హయాంలో అన్నదాతలు కన్నీరు పెట్టారు

### మంత్రి అచ్చెన్నాయుడు

**అనంతపురం, సెప్టెంబర్ 09(ప్రభాత వార్త బ్యూరో):** వైసీపీ పాలనలో రైతులను నరకం అనుభవించేలా చేశారని, యూరియా కోసం రైతులు రాత్రిళ్లు క్యూలలో నిలబడ్డారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లా పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభాప్రాంగణం వద్ద మంగళవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. జగన్ ఉచిత పంటల భీమా పేరుతో రైతులను మోసం చేశాడని, ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించినా ఒక్క కేజీ కూడా కొనలేని చేతకాని వాడు జగన్ అని మండిపడ్డారు. వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యరంగాలను సర్వనాశనం చేసి, నేడు కూటమి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ క్షణక్షణం పని చేస్తోందని, రైతులు ఇబ్బందిపడకుండా ముందుగానే యూరియా, విత్తనాలు, భీమా, >>2

# పిఎస్ఆర్, కాంతి రాణాల సస్పెన్షన్ పొడిగింపు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు పై విధించిన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు ప్రభుత్వం పొడిగించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంగళవారం జారీ చేశార. ముంబైకి చెందిన నటి కాదంబరి జత్వానికి వ్యతిరేకంగా నమోదైన కేసులో సదరు ఐపీఎస్ అధికారి అధికారి.. అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు గతంలో నిర్ధారణ అయింది.పీఎస్ఆర్ ఆంజనేయులు సస్పెన్షన్‌పై రివ్యూ కమిటీ.. సెప్టెంబర్ 2వ తేదీన సమావేశమైంది. అందులో భాగంగా జత్వాని కేసులో తాజా పరిణామాలను ఈ రివ్యూ కమిటీ పరిశీలించింది. సస్పెన్షన్ ఎత్తి వేస్తే..ఈకేసును ఆయనప్రభావితం చేసే అవకాశాలున్నాయని >>2

# నాలుగు దశల్లో స్థానిక ఎన్నికలు

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని



**విజయవాడ,సెప్టెంబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వెల్లడించారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఎస్ఈసీ నీలం సాహ్ని మీడియాతో మాట్లాడు తూ.. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు. అయితే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను వాడారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఇక ఈవీఎంల కొనుగోలు, వినియోగంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను మూడునెలల ముందుగానే అంటే.. 2026, జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడునెలలు ముందుగా >>2

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్!

## నేటి మహాసభకు పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు

### వైఎస్సార్సీ అసత్య ప్రచారాలకు తగిన సమాధానం ఇస్తాం: మంత్రి సత్యకుమార్ యాదవ్



సభా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు సత్యకుమార్‌యాదవ్, పయ్యావుల

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, అలాగే ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలపడం లక్ష్యంగా ఈ నెల 10వ తేదీ (బుధవారం) అనంతపురం నగరంలో నిర్వహించబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ మహాసభ ఏర్పాట్లు అతి పెద్ద స్థాయిలో కొనసాగుతున్నాయి. ఈ మహాసభ విజయవంతం కావడంలో ఎటువంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం సభా ప్రాంగణాన్ని స్వయంగా సందర్శించి సమీక్షించారు. ఈ పరిశీలనలో సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా బీజేపీ ప్రధాన నాయకులు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాధ్యక్షులు, ప్రముఖ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ సూపర్ సిక్స్-సూపర్ హిట్ మహాసభ రాష్ట్ర రాజకీయ చరిత్రలో మైలురాయిగా నిలిచేలా, జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు విస్తృతంగా తెలియజేయడం కోసం ఈ సభ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జర్నలిస్టులకూ వర్తింపు, ఆరోగ్య భీమా పథకం కింద రెండున్నర లక్షల మందికి ప్రభుత్వం ఉచితంగా ప్రీమియం చెల్లింపులు చేసింది. ఇక అభివృద్ధి రంగంలోనూ రాష్ట్ర ప్రభుత్వం వేగవంతంగా ముందుకెళ్తోందని మంత్రి వివరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చురుకుగా కొనసాగుతుండగా, అమరావతి రాజధాని నిర్మాణంకు వేగం పెరుగుతోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో రాష్ట్రానికి రెండు లక్షల పది వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, దీని ఫలితంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. మెడికల్ కాలేజీల పిపిపి మోడల్పై వైసీపీ అవాస్తవాలు వ్యాప్తి >>2

# వ్యాపిస్తున్న విషజ్వరాలు

## వణికిపోతున్న గ్రామాలు

### గుంటూరు, ప్రకాశం, తూ.గో., ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో అధికం

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో జనం జ్వరంతో వణుకుతున్నారు,.తరుణ వ్యాధులైన డెంగీ, మలేరియాతో పాటు చికున్ గున్యా.టైఫాయిడ్ లక్షణాలతో కూడిన విషజ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్నాయి.ఈ విషజ్వరాలు శోకిన వారిలో రాత్రి సమయాల్లో అత్యధిక టెంబరేచర్,జలుబు,తలనొప్పితో ఇబ్బందివడుతున్నారు.క్రమంగా అరికాళ్లలో, మోకాళ్లల్లో నొప్పులు వంటి లక్షణాలతో ఇబ్బంది పడుతున్నారు. శ్వాస సంబంధమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు. ప్రకాశం, తూర్పుగోదావరి, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలో విషజ్వరాలు అధికంగా ఉన్నాయి.దాదాపు ప్రతి జిల్లాల్లో ఆస్పత్రుల్లో రోగులు కిటకిటలాడుతున్నాయి.రోగులు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు క్యూలు కడుతున్నారు.ఆసుపత్రులకు క్యూకడుతున్నారు. వర్షాకాలంలో వైరల్ జ్వరాలు సాధారణమే అయినప్పటికీ ఈసారి కాస్త ఎక్కువగా నమోదవుతున్నాయి. ఇంటికి ఒకరిద్దరు చొప్పున జ్వరాల కేసులు నమోదవుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. విజయవాడ నగరంలోని పటమట, కృష్ణలంక, హౌసింగ్‌బోర్డ్‌కాలనీ, మాచవరం, గుణదల, సింగ్‌నగర్, జక్కంపూడి కాలనీల్లో వైరల్ జ్వరాలు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. మారిన వాతావరణ పరిస్థితులు, ప్రధానంగా ఓపెన్ డ్రైనేజీలు అధికంగా ఉండడం, దోమల వ్యాప్తి పెరగడంతో విషజ్వరాలను అదుపు చేయడం కష్టంగా మారుతోంది. విజయవాడ నగరంలో వెయ్యికి పైగా ప్రాంతాలను ప్రమాదకరమైనవిగా గతంలోనే గుర్తించారు. చాలా కాలనీల్లో చెత్తను వీధుల్లో విచ్చలవిడిగా పడేస్తున్నారు. ఇవే దోమలకు ఆవాస కేంద్రాలుగా >>2



రాజకీయం ముఖ్యమైన అంశం. దాన్ని పూర్తిగా పార్టీలకి, రాజకీయులకి వదిలివేయడం ప్రమాదకరం.

-చార్లెస్ డీగాల్

# ఈ చావులను ఆపలేరా?

యుద్ధానికి వెళ్తున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లుగా కథనరంగంలో దూకుతాడు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగి రావడమో లేక పోరులో అమరులు కావడమో జరుగుతుంది. ఇలా యుద్ధంలో అసువులు బాసినా దానికో లక్ష్యం, అర్థం, పరమార్థం ఉంటుంది. వీటన్నింటిని మించి దేశం కోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని తృప్తి ఉంటుంది. మనదేశం కోసం పోరాటంలో అసువులు బాసిన మన వీరజవానులను ఇప్పటికీ మనం మననం చేసుకుంటూనే ఉంటాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేదు, అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలై పోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరో ఇద్దరో కాదు, ఒకరోజో, రెండు రోజులో కాదు యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చే గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే ఇరవైయేళ్లలో తొంభైఆరు లక్షలకుపైగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటే ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో ఇరవైతొమ్మిదివేల ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలినవారెందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైనప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీ నష్టం జరుగుతున్నది. ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. మితిమీరిన వేగంతోపాటు మద్యం మత్తులో కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విద్యార్థులను తరలిస్తున్న పధ్నాలుగు మంది స్కూలు బస్సు డ్రైవర్లు మరో ఇరవైఆరు మంది ఆటోడ్రైవర్లు పూర్తిగా తాకిన మైకంలో ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. కేవలం మత్తుపదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం వల్ల దేశవ్యాప్తంగా 2022లో పదివేల ప్రమాదాలు చోటుచేసుకోగా వాటిలో నాలుగువేల రెండువందల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఒక్క హైదరాబాద్ పరిధిలోనే గత యేడాది దాదాపు ఎనభైవేలకుపైగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఈ యేడాది తొలి నాలుగు నెలల్లోనే పదిహేడువేల కేసులకుపైగా పోలీసులు గుర్తించారు. ఇక జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు అంతే లేకుండాపోతున్నది. కొన్ని సందర్భాల్లో కార్ల వేగం నూట ఇరవై కిలోమీటర్లకుపైగా ఉండడంతో బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. అసలు పోలీసు రికార్డుల్లో రాని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. చనిపోయినవారిలో అధికశాతం పద్దెనిమిది నుంచి ముప్ఫైయేళ్లలోపు వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడినోకోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి. వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాద గాథవింటుంటే ద్రవించని హృదయం ఉండదు. ప్రకృతి బీభత్సంతో వందో, రెండువందల మందో చనిపోతే భూమి ఆకాశం దద్దరిల్లినట్లు కేకలు వేసే మన నాయకులు ఈ ప్రమాదాల్లో ఇంత పెద్దఎత్తున మరణించిన, మరణిస్తున్నవారి గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవుతున్న వారిని ఆదుకోవద్దని చెప్పడం లేదు. ఆపన్న హస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాదిమంది రోడ్డు ప్రమాదంలో అసువులు భాస్తుంటే పట్టించుకోకపోవడం మాత్రం క్షంతవ్యంకాదు. ఈ ప్రమాదాల గురించి పాలకులకు తెలియంది కాదు. ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడు, పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటున్నామని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆ తర్వాత మరచిపోవడం సాధారణమైపోయింది. ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా, గత రెండు, మూడు దశాబ్దాలుగా లక్షలాది మంది అసువులు బాసినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారనేది కాదనలేని వాస్తవం. నామమాత్రపు జరిమానాలతో శిక్షలతో సరిపెడుతున్నారు. అప్పుడప్పుడు లైసెన్సులు రద్దు చేస్తున్నారు. అయినా పరిస్థితుల్లో మార్పురాకపోడం చట్టం లోనే లోపం ఉందేమోననిపిస్తున్నది. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో మద్యం సేవించి వాహనాన్ని నడిపి మరణానికి కారణమైతే ఇరవైయేళ్ల వరకు కఠినకారాగార దండన విధి స్తారు. అమెరికా, జపాన్, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో పదిహేనేళ్ల దాకా జైలుశిక్ష వేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణ హోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతోనో వాహనాన్ని నడిపి ఎంత మందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.

స్నేహంపై ఆధారపడ్డ వ్యాపారం కన్నా వ్యాపార పరంగా ఏర్పడ్డ స్నేహమే మంచిది.



అరిస్టాటిల్

వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



డావిన్సి

## ప్రజావాక్కు



### ఓట్లు మాయం

మనదేశంలో ఘరానా మోసగాళ్లకుఅధికారపార్టీ అండదండలు, ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. ఆ ధైర్యంతోనే వాళ్లు బ్యాంకులకు కోట్ల రూపాయలకు టోపీపెట్టి విదేశాల్లో హాయిగా కాలంగడుపుతున్నారు. ఇక అధికార పార్టీలో ఉంటే చాలు వారు ఎన్ని తప్పులు చేసినా అవి బయటపడకుండా చూస్తారు. చట్టం శిక్షించకుండా కాపాడతారు. అలాగే ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిఓట్ల మయంతో ప్రజాతీర్పుని తారుమారు చేస్తున్న వారినీ కాపాడతారు. వారి బండారం బయటపెట్టాలని రాహుల్‌గాంధీ, విపక్షాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా వారి ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరులా అవుతాయి.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### పరోక్ష పన్నుల నుండి కాస్త ఉపశమనం

జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం ద్వారా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నుల విధానంలో సరళీకరణ, పన్నుల్లో కోతల ద్వారా ప్రజలకుఉపశమనం కలుగజేసింది. కొద్దిరోజుల్లో రానున్న ఈ మార్పులు దేశ ఆర్థికానికి, ప్రజల జేబులకు కొంత మేలు చేయగలవు. అది ఏస్థాయిలోనన్నది ఇప్పుడే చెప్పలేం కానీ మంచి మాత్రం జరుగుతుంది. నిత్యావసరాల్లో చాలా వాటిపై పన్ను 18 శాతం నుండి ఐదు శాతానికి తగ్గడం సామాన్యులకు ఊరట. కొన్ని ప్రాణరక్షక మందులు, ఆహార పదార్థాలు, ఆరోగ్య బీమాపాలసీలపై పన్నులు పూర్తిగా ఎత్తివేయడం అభినందనీయం. ఒకే దేశం ఒకే పన్ను స్ఫూర్తికి దగ్గరగా ఉండే విషయం. ఈ మార్పుల వల్ల రాగల లాభం, అంతిమ వినియోగదారుని వరకూ బదిలీ కావాలి. అప్పుడే వస్తుసేవల వినిమయం పెరిగి ఆర్థిక వ్యవస్థకు దన్నుగా మారుతుంది

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### మానవ వనరుల వినియోగం అవసరం

గత ఐదేళ్లలో అయిదుగురు ప్రధానులు మారి చైనా వేసిన వలకు చిక్కిన నేపాల్ చేప లాగా గిలగిల కొట్టుకొని ఒడ్డున పడి ఇప్పుడు ఇప్పుడే తెరుకుంటున్న తరుణంలో నిరుద్యోగ సమస్య పులిమీద పుట్రాలాగా సంభవించింది. ఏ దేశమైన అభివృద్ధి సాధించాలి అంటే మానవ వనరుల వినియోగం తప్పనిసరి. ప్రజాస్వామిక రాజకీయాలు చేస్తున్న నేపాల్ ప్రస్తుతం నిలకడ లేమితో బాధపడుతుంది.

- భారత అవినాష్, జనగామ

### ఎన్నికల వాయిదా?

తెలంగాణ ప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించడానికి హైకోర్టు వద్ద మరింత సమయం కోరిన వార్త ప్రస్తుత పరిస్థితుల్లో చర్చనీయాంశమైంది. స్థానికసంస్థలు ప్రజాస్వామ్యానికి పునాదిలాంటివి. గ్రామాలు, మండలాలు, మునిసిపాలిటీ స్థాయిలో ప్రజలకు ప్రాతినిధ్యం లభించడం, స్థానిక సమస్యలు పరిష్కారం కావడం, అభివృద్ధి పథకాలుఅమలవడం ఇవన్నీ స్థానిక సంస్థల ద్వారానే సాధ్యమవుతాయి. ఎన్నికలు సమయానికి జరగకపోవడం వలన పలు సమస్యలు తలెత్తుతాయి. ఎన్నికైన ప్రజాప్రతినిధులు లేకపోవడంతో బాధ్యతారాహిత్యంపెరిగే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలుకావు. ప్రజల అభిప్రాయాలు ప్రతిబింబించవు. ప్రభుత్వం ఓటరు జాబితాల సవరణలు, రిజర్వేషన్ ప్రక్రియలు, సాంకేతిక అంశాలు కారణంగా సమయం కావాలని వాదిస్తోంది. పదే పదే ఎన్నికలు వాయిదా పడితే ప్రజాస్వామ్యంపై నమ్మకం తగ్గిపోవచ్చు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### సైనికుల సంక్షేమం పట్టని హోంశాఖ

దేశ రక్షణలో భాగంగా సేవలందించి పదవీ విరమణ పొందిన త్రివిధ దళాల మాజీ సైనికుల సంక్షేమం రాష్ట్రాలలో హోంశాఖ పరిధిలోకి వస్తుంది. మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి అని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంలో 21 నెలలు గడుస్తున్నా స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రే హోం మంత్రిగా బాధ్యతలు చూస్తున్నా ఏ ఒక్కరోజు కూడా బాధ్యతగా హోంమంత్రి హోదాలో రాష్ట్రంలో మాజీ సైనికుల సంక్షేమం పై సమీక్ష నిర్వహించలేదు. ఆపరేషన్ సింధూర్ సమయంలో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల కంటేముందే జాతీయ జెండా చేతపట్టుకొని సెక్రటేరియట్‌ముందు ర్యాలీతీసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి మాజీ సైనికుల సంక్షేమంపట్ల చిత్తశుద్ధి లేదనేది వాస్తవం.

- బందెల సురేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా

### మనలో మంచి చెడులు ఫిల్టరవ్వాలి

భగవంతుడు మనసుకు, ఆలోచనకు ఒక రూపం ఇవ్వలేదు. విస్తృతి కూడా చెప్పలేదు. అవి ఎంతేసి ఉంటాయో ఎవరికీ తెలియక, పరిధిని మించి ఉపయోగిస్తూఉంటారు. అయినా మనం, మనసు ముక్కలై పోయింది, తల పగిలి పోతోంది అంటూ ఆర్భాటాలు చేస్తూ ఉంటాం. అవసరాన్ని మించి ఏపని చేసినా భారమే. అందుకే, మనం, మన కుటుంబం అంటూ ఒక పరిధి ఏర్పరచుకొని, అంతవరకే ఆలోచిస్తే ఉభయత్రా మంచిది.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సంఘటితమైతేనే పరస్పర ప్రయోజనం

ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమ్మిట్ తర్వాత మాట్లాడటంకూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. శాశ్వత శత్రుత్వాలు దేశాల మధ్య ఉండవు. పరిస్థితులను బట్టి మారుతుంటాయి. అదే ప్రస్తుతం అంతర్జాతీయంగా జరుగుతున్నది. ఆసియాలో బలమైన దేశాలు చైనా, భారత్ తమ దేశాల మధ్య ఉన్న విభేదాలను ప్రక్కకు పెట్టి, రష్యా సహకారంతో ట్రంప్ దాష్టీకాన్ని ఎదుర్కోటానికి సిద్ధంగా ఉంది. మోడీ, పుతిన్, జింగ్‌పిన్ ఈ ముగ్గురు నాయకులు షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌ను వాడుకొని అమెరికాకు బలమైన సంకేతాన్ని ఇచ్చారు. అమెరికన్ ప్రసిడెంట్ అందుకనే వారి ముగ్గురు కలిసి ఉన్న ఫొటోను ప్రస్తావిస్తూ భారత్‌ను చైనా, రష్యా స్వప్రయోజనాల కోసం చేరదీస్తున్నదని వాపోయారు. నిజమే మరి వ్యక్తికైనా, వ్యవస్థకైనా, దేశానికైనా స్వప్రయో జనాలే ముఖ్యంగా వాటి కోసమే ఎన్ని అవరోధాలనైనా ఎదుర్కొంటారు. అధిగమిస్తారు. ట్రంప్ సుంకాల ఎత్తుగడను ఈ దేశాలు సంఘటితంగా స్వప్రయోజనాల కోసం ఎదుర్కోవటంలో తప్పేముంది.



రావులపాటి సీతారాం రావు

అమెరికా సార్వభౌమాధికారాన్ని నిలుపుకోటానికి ట్రంప్ వేసిన సుంకాల హెచ్చింపు పథకం పారలేదు. దాదాపు 30 దేశాల మీద టారిఫ్ అస్త్రాన్ని ఉపయోగించి, ఆర్థికంగా ఆ దేశాల పునాదులు కదిలించి ఏకఛత్రాధిపత్యం అటు అంతర్జాతీయ రాజకీయ రంగంలోనూ, ఇటు ఆర్థిక వ్యవస్థల మీదనూ, సాధించుకోవాలని రెండవసారి అమెరికా అధ్యక్షుడుగా గద్దెనెక్కిన డొనాల్డ్ ట్రంప్ పన్నిన పన్నాగం బెడిసికొట్టింది. ట్రంప్ రాజకీయంగా వాతావరణాన్ని చెల్లాచెదురు చేసి, రష్యా, చైనా లాంటి దేశాలను కూడా పావులుగా వాడాలనుకున్నారు. అమెరికాలోని రాజకీయ నాయకులకు తమ దేశాన్ని 'సూపర్‌పవర్'గా భావించే అహంభావం కొన్నిసార్లు కొట్టొచ్చినట్లు కన్పడుతుంది. పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోతున్న సందర్భంలో భారత్ చారిత్రికంగా తన వంతు పాత్రను పోషించక తప్పలేదు. ఆ సందర్భంలో అప్పటి అమెరికన్ అధ్యక్షుడు భారత్ సామర్థ్యాన్ని తప్పుగా అంచనా వేసి అహంభావంతో ప్రవర్తించటం వల్ల ప్రపంచ దేశాల మధ్య పలచనైయ్యారు. ఇందిరాగాంధీసునిశిత రాజకీయ పరిపక్వతకు చాలా దేశాలు జేజేలు పలకక తప్పలేదు. బుద్ధుడు, గాంధీ పుట్టిన దేశంలోంచి వచ్చిన ఇందిరాగాంధీ మానవీయ కోణంలో సహాయసహకారాలు బంగ్లాదేశ్‌కు అందించి, యుద్ధంలో పరిపూర్ణ విజయాన్ని సాధించినా, విలువలకే కట్టుబడి పాకిస్థాన్ ఓటమిని కించపర్చలేదు. దురదృష్టవశాత్తు ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పాటుపడాల్సిన అమెరికా దేశం, అటు వియత్నాంలోనూ, ఇటు అరబ్బు దేశాలపైనా నియంతృత్వ ధోరణిని ప్రదర్శించటం చరిత్రలో నమోదు అయింది. బిన్‌లాడెన్, ఆల్‌ఖయిదా సృష్టికర్తగా మారిన అమెరికా భస్మాసురహస్తం కథలో మాదిరి, తానే ఎదురుదెబ్బలు తినాల్సిన పరిస్థితిని కేవలం ఆధిపత్య అహంకారంతో కొని తెచ్చుకుంది. అమెరికాలోని ప్రజలు నిజానికి నికార్సయిన ప్రజాస్వామ్యవాదులు, వ్యక్తిగత స్వాతంత్ర్యానికి విలువనిచ్చే పౌరులు తరతమ భేదం లేకుండా అన్ని దేశాల వారిని అక్కున చేర్చుకొనే సంస్కారవంతులు! కానీ అధ్యక్ష పదవిని చేపట్టిన కొందరు రాజకీయ నాయకులు ఆ దేశం అసలు సిసలైన విలువలకు తిలోదకాలు ఇచ్చి రాజకీయం చేయడానికి పూనుకోవటం వల్ల, ప్రస్తుత పరిస్థితి అమెరికాకు ఏర్పడింది. డొనాల్డ్ ట్రంప్ నిజాయితీగా ఉక్రెయిన్ పరిస్థితిని చాకచక్యంగా చక్కదిద్దవచ్చు. కానీ చమురు రాజకీయాలను తెరమీదికి తెచ్చి ఉక్రెయిన్‌నూ, జెలెన్స్కిని కార్నర్ చేయడంతో రష్యా తెలివిగా పరిస్థితులను తమకు అనుకూలంగా త్రిప్పుకుంది. ఇజ్రాయిల్ విషయంలోనూ, ఎవరికీ అర్థంకాని, రాజకీయాన్ని ట్రంప్ ప్రదర్శించబోయి ఆ సందర్భంగానూ దెబ్బతిని ప్రాధాన్యతను కోల్పోయారు. బిజినెస్ మాన్, రాజకీయ విజ్ఞతను ప్రదర్శించటం సాధ్యం కాదని ట్రంప్ నిరూపించుకున్నారు. నిలకడలేని మాటలతో పహల్గాం సంఘటనలోనూ మధ్యవర్తిత్వం చేస్తున్నట్లు నటిస్తూ పాకిస్థాన్‌కు సహకారం అందించే విషయంలోనూ తప్పుల మీద



తప్పులు చేశారు. భారత్‌ను దూరం చేసుకున్నారు. తాను అనుకున్నది కాకపోవటంతో భారత్ ప్రధాని మోడీ తాను చెప్పినట్లు వింటారనే అపోహ తొలిగిపోవటంతో ఇరుకున పడి పరువు దక్కించుకోవటానికి అమెరికాలోని ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దే నెపంతో, సుంకాల పథకాన్ని తెరమీదకి తెచ్చారు. అంతటితో అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నమైంది. తమను తాము ఆర్థికంగా, రాజకీయంగా కాపాడుకోవటం కోసం, రష్యా, చైనా, భారత్‌లు ఏకమయ్యే పరిస్థితిని ట్రంపే సృష్టించారని, ఒక విధంగా చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఎస్.ఇ.ఓ (షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్) సమ్మిట్ నేపథ్యంలో రష్యా, చైనా, ఇండియా మధ్య అనేక కారణాల వల్ల (ముఖ్యంగా ట్రంప్ అనాలోచితంగా విధిస్తున్న హెచ్చు టారిఫ్‌ల వల్ల) స్నేహబంధం దృఢంగా ఏర్పడుతున్నదన్న సంకేతాలు బలంగా వినపిస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ కొన్ని కీలక వ్యాఖ్యాలు ఆ సదస్సు తర్వాత చేయడం గమనార్హం. భారీ సుంకాల విధింపు లాంటి చర్యలు, భారత్ చైనాలపై చేపట్టడం సరియైనది కాదని కచ్చితంగా చెప్పారు. ఆసియాలోని రెండు అతి పెద్ద శక్తులను అణగదొక్కేందుకు ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా అమెరికా ఉపయోగించడానికి పూనుకోవటం గర్హనీయమని భావించారు. 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారత్, చైనాలు శక్తివంతమైన ఆర్థికవ్యవస్థలు. ఆయా దేశాలకు రాజకీయ వ్యవస్థలూ, చట్టాలూ ఉన్నాయి. టారిఫ్‌లతో వారిని శిక్షించే ప్రయత్నం చేస్తే కచ్చితంగా ఆ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోటానికి ఆ దేశాల నాయకులు ప్రయత్నిస్తారు. అని రష్యా అధినేత పుతిన్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పటం ప్రత్యేకంగా గుర్తుంచుకోవాల్సిన విషయం. ఆసక్తికరమైన మరో విషయం ఈ సందర్భంగా ప్రస్తావించక తప్పదు. ఎస్.సి.ఓ సదస్సు సందర్భంగా పుతిన్ మోడీ రాక కోసం దాదాపు పదినిముషాలు ఆగి, అటు తర్వాత తన కారులో మోడీని సదస్సు జరిగే స్థలానికి తీసుకొని వచ్చారు. నలభైఅయిదు నిముషాలు ఇద్దరూ మాట్లాడుకున్నారని రాజకీయంగా గుసగుసలు వినపడటంతోపాటు ఏం మాట్లాడుకొని ఉండవచ్చు అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ సంభాషణల్లో ట్రంప్ ప్రస్తావన వచ్చిందని పుతిన్ వెల్లడించారు. అలాస్కాలో డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చలను గురించి మోడీకి తెలియపర్చానన్నారు. ప్రపంచ దేశాలపై ఇబ్బడిముబ్బడిగా ట్రంప్ పన్నులు విధించే విషయంలో కోర్టులు బ్రేకులు వేస్తున్నాయి. ఫెడరల్ చట్టం ప్రకారం అధ్యక్షుడికి దిగుమతులపై సుంకాలు విధించే హక్కు ఉందని ట్రంప్ వాదిస్తున్నారు. ఈ విషయంలో కోర్టులలో తేలాల్సి ఉంది. ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమ్మిట్ తర్వాత మాట్లాడటంకూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. శాశ్వత శత్రుత్వాలు దేశాల మధ్య ఉండవు. పరిస్థితులను బట్టి మారుతుంటాయి. అదే ప్రస్తుతం అంతర్జాతీయంగా జరుగుతున్నది. ఆసియాలో బలమైన దేశాలు చైనా, భారత్ తమ దేశాల మధ్య ఉన్న విభేదాలను ప్రక్కకు పెట్టి, రష్యా సహకారంతో ట్రంప్ దాష్టీకాన్ని ఎదుర్కోటానికి సిద్ధంగా ఉంది. మోడీ, పుతిన్, జింగ్‌పిన్ ఈ ముగ్గురు నాయకులు షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌ను వాడుకొని అమెరికాకు బలమైన సంకేతాన్ని ఇచ్చారు. అమెరికన్ ప్రసిడెంట్ అందుకనే వారి ముగ్గురు కలిసి ఉన్న ఫొటోను ప్రస్తావిస్తూ భారత్‌ను చైనా, రష్యా స్వప్రయోజనాల కోసం చేరదీస్తున్నదని వాపోయారు. నిజమే మరి వ్యక్తికైనా, వ్యవస్థకైనా, దేశానికైనా స్వప్రయో జనాలే ముఖ్యంగా వాటి కోసమే ఎన్ని అవరోధాలనైనా ఎదుర్కొంటారు. అధిగమిస్తారు. ట్రంప్ సుంకాల ఎత్తుగడ ను ఈ దేశాలు సంఘటితంగా స్వప్రయోజనాల కోసం ఎదుర్కోవటంలో తప్పేముంది. •

# ప్రగతికి బాటలు వేస్తున్న 'సూపర్ సిక్స్'



వాసంశెట్టి సుభాష్

నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరు వినగానే ప్రజల్లో ఒక నమ్మకం, భరోసా కలుగుతుంది. సూపర్ సిక్స్‌తో సూపర్ హిట్ చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిన శక్తి ఆయనిది. గత అయిదేళ్ల వైసీపీ ఆర్థిక విధ్వంసంతో కుదేలైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో రాష్ట్ర ప్రజలకు అందించిన పరిపాలనదక్షుడు నారా చంద్రబాబు నాయుడు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకే మాట ఒకే బాటగా కొనసాగుతూ ప్రజలకు మేలు చేసేలా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ సాధించారు. దీపం పథకం, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అమలు చేసిన కూటమి ప్రభుత్వాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు పొగడకుండా ఉండలేకపోతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల పెన్షన్ ఇచ్చేందుకు ఏదో ఒక పేద కుటుంబాన్ని ఎంచుకోవడం, ప్రజల నడుమే తిరగడం, సూపర్ సిక్స్ పథకాలు అమలుతో ప్రజల్లో మరో ఇరవై ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలనే కోరిక పెరిగిపోయింది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ ద్వారా నవ్యాంధ్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలు కాబోతున్నది. అనంతపురం వేదికగా సెప్టెంబర్ 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగసభ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ఘట్టం కానుంది. ఈ సభద్వారా కూటమి ప్రభుత్వం తమ 15నెలల పాలనలో సాధించిన విజయాలను ప్రజల ముందుంచనుంది. సాధారణంగా ఎన్నికల ముందు పార్టీలు తమ హామీల గురించి చెప్తాయి. కానీ ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమ పాలనా విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు చెప్పడం అరుదు. అలాంటి అరుదైన అవకాశం ఈ సభ ద్వారా ప్రజలకు దక్కనుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం ఆర్థికంగా అనేక సవాళ్లను ఎదుర్కొంది.




అప్పుల భారం, గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల సంక్షేమ పథకాల అమలులో కొన్ని అడ్డంకులు ఎదురైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉన్న పరిపాలన అనుభవంతో వాటిని అధిగమించగలిగారు. ఆయన మొక్కవోని పట్టుదల అంకిత భావం, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే తత్వంవల్లే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయనే చెప్పాలి. సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత నిచ్చి సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీసుకు వెళ్లగలిగారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు తగ్గిపోయాయి. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామికవేత్తలకు రాష్ట్రంపై నమ్మకం పెరిగింది. వైసీపీ పాలనలో అయిదేళ్లలో రూ. 2 లక్షల కోట్లకు పైగా సంక్షేమ పథకాలకు వెచ్చిందామని గొప్పలు చెప్పుకోవడం మినహా ఆచరణలో శూన్యం. అందుకే ప్రజలు కీలెరిగి వాత పెట్టినట్టుగా 11 సీట్లతో ప్రతిపక్షహోదా కూడా లేకుండా చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మాటలు తక్కువ చేతలు ఎక్కువగా చేసి చూపింది. కేవలం 15నెలల్లో ప్రజల సంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి రూ.లక్ష కోట్లకుపైగా వ్యయం చేసిందంటే రాష్ట్ర ప్రగతిపట్ల కూటమి సర్కార్‌కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. సుపరిపాలన పెట్టుబడులకు భరోసా అనే నినాదం ఎన్నో సత్ఫలితాలను సాధించింది. మళ్లీ నవ్యాంధ్రకు అంతర్జాతీయ స్థాయిలో ఒక బ్రాండ్ ఇమేజ్ వచ్చిందంటే అది చంద్రబాబు నాయుడువల్లే సాధ్యమైంది. అనంతపురం సభ కేవలం ఒక రాజకీయ సమావేశం కాదు. ఇది రాష్ట్ర పునరుద్ధరణకు అభివృద్ధికి, సుపరిపాలనకు సంకేతంగా నిలవనుంది. సాధారణంగా కూటమి ప్రభుత్వంలోని పార్టీల మధ్య సమన్వయం లోపించవచ్చని చాలామంది భావిస్తారు. కానీ ఈ అనంతపురం సభద్వారా తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు ఏక త్రాటిపై ఉన్నాయని దాటి చెప్పబోతున్నారు. రాష్ట్రాభివృద్ధిపట్ల తన చిత్తశుద్ధి, నిబద్ధతను దాటుకోవడానికి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వానికి రాష్ట్రప్రజల ప్రశంసలకు ఈ బహిరంగ సభ వేదిక కానుంది. కలిసి వచ్చాం, కలిసి గెలిదాం.. కలిసి పని చేస్తాం. ఇక భవిష్యత్తులోనూ కలిసే ఉంటాం అనేరీతిలో ఓ బలమైన సంకేతానికి సూపర్ సిక్స్ సూపర్ హిట్ వేదిక సూచికగా నిలవనుంది. •

(కార్మికశాఖ మంత్రి)

# ధైర్యంగా సాగుతూ ..బతికి సాధిద్దాం

రుద్రరాజు శ్రీనివాసరాజు

ప్రతీ ఒక్కరి జీవితంలో మరణం అనేది తథ్యం అయితే ఆ మరణం అనేది సహజం అయితేనే ఆ జీవితానికి సార్థకత. అయితే నేటి సమాజంలో జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోలేక, మారుతున్న జీవన పరిస్థితులలో మనిషి మనోధైర్యాన్ని కోల్పోతున్నాడు. చిన్న అపజయాన్ని కూడా తట్టుకోలేకపోతున్నాడు. చిన్నచిన్న సమస్యలను సైతం భూతద్దంలో చూస్తూ భయపడిపోయి ఆత్మహత్యలకు పాల్పడేవారు ప్రస్తుత పరిస్థితులో అధికమవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలే ఎక్కువగా ఉంటున్నాయి. ఈసృష్టిలోవిచక్షణా శక్తి ఉన్న ఏకైక జీవి మనిషి మాత్రమే. ఇతర ఏ జీవులకు మేధస్సు లేదు. మేధస్సు కలిగిన మనిషి మాత్రం అవివేకంగా బలవంతంగా నిండు ప్రాణాన్ని తనకు తానుగా బలిపెట్టుకుంటున్నాడు. చిత్రం ఏమిటంటే సృష్టిలో ఏ ఒక్క ఇతర జీవి కూడా ఆత్మహత్యకు పాల్పడటం లేదు. ఓ కష్టం, ఓ నష్టం, ఓ ఆవేదన, ఓ ఆవేశం, ఆక్రోశంఅనిశ్చితి, అభద్రత ఇలా ఏదో ఒక కారణంతో ఒత్తిడి పెంచుకుని ఒక్క క్షణంలో విలువైన ప్రాణాలను తీసుకుంటున్నాడు మేధస్సు కలిగిన మనిషి. కారణం పరిష్కారం ఉన్న సమస్యలను కూడా ఎదుర్కోలేని మానసిక బలహీనత. దాని కారణంగానే జీవనయానంలో నిండు ప్రాణాన్ని నిలువునా తీసుకుంటున్నాడు. ఏళ్ల తరబడి ఎంతో అపురూపంగా తీర్చిదిద్దుకున్న ఒక నిండు ప్రాణాన్నిఎలా తీసుకోవాలనిపిస్తుంది. చావడానికి ఎంత ధైర్యం కాదు, ఎంత బలహీనత. మేధస్సు కలిగిన మనిషి ఎందుకు ఇలా పిరికివాడై పోతున్నాడు. కాలక్రమేణా కాలంతోపాటు జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. పూర్వం ఉండే ప్రేమలు ఆప్యాయతలు బంధాలు క్రమేపీ పలుచనైపోయాయి. వ్యక్తిగత కుటుంబాల ప్రాబల్యం పెరిగిపోయాయి. అందమైన జీవితంలో ఆనంద క్షణాలు కనుమరుగవుతున్నాయి. ఆర్థిక సమస్యలతో ఒకరు, కుటుంబ కలహాలతో మరొకరు, భార్య కాపురానికి రావడం లేదని, భర్త వేధిస్తున్నాడని, తల్లిదండ్రులు మందలించారని, ప్రేమ విఫలమైందని, ఆకతాయిలు వేధించారని, సెల్‌ఫోన్ కొనివ్వలేదని కారణమేదైనా కావచ్చు క్షణికావేశంతో ఎందరో మృత్యుఒడిని ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండేటప్పుడు కుటుంబంలో ఎవరికి ఎలాంటి బాధలు వచ్చినా, ఆపదలు ఎదురైనా మిగిలిన కుటుంబ సభ్యులంతా మద్దతుగా నిలిచి సదరువ్యక్తిలో ఆత్మస్థైర్యాన్ని నింపేవారు. ఒకరికొకరు తోడుగా ఉండేవారు. కానీ ప్రస్తుతం




వ్యక్తిగత కుటుంబాల విస్తృతి వలన ఆవ్యవస్థ కనుమరుగయ్యింది. బ్లూవేల్ వంటి కిల్లర్ గేమ్ ఇప్పుడు ఆత్మహత్యలకు పురిగొల్పుతోంది. సామాజిక మాధ్యమాల అందుబాటులోకి వచ్చిన తరువాత ఒంటరిగా ఉండే యువత వాటిమాయలో పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పరీక్ష లలో ఫెయిల్ అయ్యాం అని, మంచి మార్కులు రాలేదని మంచి ర్యాంక్ రాలేదని, తల్లితండ్రులు తమపై పెట్టుకున్న లక్ష్యాలు చేరుకోలేక పోయాం అని నిలువునా ప్రాణాలు తీసుకుంటున్న వారు అనేకులు. దీనికి ప్రధానంగా తల్లితండ్రులది లోపం. పిల్లల సామర్థ్యాన్ని గుర్తించకుండా పొరుగు పిల్లలతో పోల్చి పిల్లలకు లక్ష్యాలు ఇవ్వడం వలన ఇవి ఎక్కువ జరుగుతున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. చిత్రం ఏమిటంటే నూటికి 98శాతం మార్కులు వచ్చిన వాళ్లు కూడా 99 శాతం మార్కులు రాలేదని ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లు లేకపోలేదు. ఈస్థితికి ఖచ్చితంగాతల్లితండ్రులదే బాధ్యత అని చెప్పవచ్చు. నేటి విద్యా విధానంలో అవాంఛనీయ పోటీ నెలకొని ఉంది. మార్కులు. ర్యాంకులే పరమావిధిగా కొనసాగుతున్న విద్యా వ్యవస్థలో నైతిక విద్యకు కానీ మనోవికాసానికి చెందిన అంశాలపై బోధన చేసే అవకాశం ఉపాధ్యాయులకు లేదు. తల్లితండ్రు లు కూడా కోరుకోవడం లేదు. ఇటువంటి వాతావరణంలో పిల్లల్లో సున్నిత మనస్కులు ఎక్కువగా తయారు కావడం కూడా ఒక కారణం. మాదక ద్రవ్యాలు తీసుకునేవారు, మద్యం తాగేవారు క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటున్న సందర్భాలు కోకొల్లలు. మద్యం, డ్రగ్స్ మనిషిలో విచక్షణ కోల్పోయేలా చేస్తాయి. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడేలా పురిగొల్పుతాయి. అభిమాన నటులు, నాయకులు మరణించినా లేదా ఓటమి పాలైన తట్టుకోలేని మితి మీరిన అభిమాన గుణం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ మధ్యకాలంలో రైతు ఆత్మహత్యలు బాగా పెరిగిపోయాయి. పంట కోసం కుటుంబ పోషణ కోసం తీసుకున్న రుణాలు పెరిగి ఋణగ్రస్తతకు గురైనపుడు, అవి తీర్చలేం అనే భీతితో ప్రాణాలు తీసుకుంటున్న చిన్న రైతులు అనేకమంది. వరుసగా పంట నష్టపోతున్న రైతులు కూడా ఈ దురాఘతానికి పాల్పడుతున్నారు. మన దేశ ప్రజానీకంలో 48.9 శాతం ప్రజలు పూర్తిగా వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్నారు. సంస్కరణల నేపథ్యంలో వ్యవసాయం వెనకబడి రైతాంగం ఆత్మహత్యలు ఏటేటా ఎక్స్‌ప్రెస్ వేగంతో దూసుకుపోతున్న చేదు వాస్తవాన్ని మనం కళ్లారా చూస్తున్నాం. ప్రపంచం అంతటా రోజుకు 3వేలమంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. అంటే ప్రతి 40సెకండ్లకు ఒకరిప్రాణాలుపోతున్నాయన్న మాట. ఇలా బలవన్మరణాలకు పాల్పడుతున్నవారిలో ఎక్కువమంది యువతీయువకులే. అదీ 15-29 ఏళ్ల మధ్యవారే ఎక్కువగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ప్రపంచంలో ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఆత్మ హత్యల విషయంలో మనదేశం 22వ ర్యాంకులో ఉందని గణాంకాలు చెబుతున్నాయి. ఏటా లక్షా 35 వేలమంది ఇక్కడ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భారతదేశంలో గంటకు 14 ఆత్మహత్యలు జరుగుతున్నట్లునేషనల్ క్రైమ్స్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. •



# జిజిహెచ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నసీర్

-రోగులకు సేవ అదృష్టంగా భావించాలి --వైద్యులు నిబద్ధతతో పనిచేయాలి

--ప్రిస్కిప్షన్‌లో అన్ని వివరాలు ఉండాలి --కార్పొరేట్‌కు ధీటుగా జిజిహెచ్ అభివృద్ధి

గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త : రోగులకు మందులు ఎన్నిరోజులకు వాడుకోవాలనే విషయం ఓపిపై స్పష్టంగా రాయకపోతే ఎలా? ఔషధం ఎక్కువ మోతాదులో తీసుకుంటే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి కదా? రోగులను సేవ చేసే అదృష్టం వైద్యులకు మాత్రమే ఉంటుంది.వైద వృత్తిని బాధ్యతగా చేయాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే,అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు.తొలుత



ఓపి కేంద్రం వద్దకు వెళ్ళి అక్కడ రోగులను పలకరించారు.ఎక్కడ నుండి వచ్చారు? అనారోగ్య సమస్యలేంటీ? అస్పత్రిలో వైద్యసేవలు సక్రమంగా అందుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం మందులిచ్చే గది వద్దకు వెళ్ళి ప్రిస్కిప్షన్ ను పరిశీలించారు.మందులు ఎన్నిరోజులకు వినియోగించాలనే విషయం లేకపోవడంతో సంబంధిత వైద్యులను పిలిచి మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తున్నామన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత రూ.1500కోట్లతో రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధి చేపట్టారని చెప్పారు.జిజిహెచ్‌లో ప్రతి రోజు మూడు వేలకు పైగా ఓపి ఉంటుందని,ప్రతి విభాగాన్ని పటిష్టం చేస్తున్నామని తెలిపారు.రోగులకు మంచి వైద్యమందేలా ప్రతినిత్యం కృషి చేస్తున్నామన్నారు.

## 'అవగాహన'లో 'మనమూ పాడుదాం రండి'

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 18సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర ్వహిస్తున్న మనమూ పాడుదాం రండి కార్యక్రమం సెప్టెంబర్ 10వ తేదిన సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఔత్సాహిక గాయనీ గాయకుల కోసం నిర్వహించే 337వ మనమూ పాడుదాం రండి కార్యక్రమంలో ప్రముఖ సినీనటి,దర్శకురాలు భానుమతి జయంతి,ప్రముఖ సినీగేయ రచయిత ఆచార్య ఆత్రేయ వర్థంతి కార్యక్రమాలు నిర్వహించబడతాయని.గాయనీ గాయకులు ఆ ఇరువురి సినీరంగ ప్రముఖుల పాటలు ఆలాపించివారికి స్వరనీరాజనం అర్పిస్తారన్నారు.వయస్సు,అనుభవంతో సంబంధం లేకుండా ఎవరైనా వచ్చి మంచి సినీ,ప్రైవేటు గీతాలను ఆలాపించవచ్చని తెలిపారు.

## ప్రజావైతాళికుడు కాళోజీ నారాయణరావుకు నివాళి

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త : నా గొడవ లాంటి అనేక రచనలతో ప్రజల వైపు నిక్కచ్చిగా నిలబడి సమకాలీన సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించిన కాళోజీ నారాయణరావు ప్రజా



వైతాళికుడని అవగాహన మనమూ పాడుదాం రండి బృందసభ్యులు నివాళులర్పించారు. కార్యక్రమంలో రచయిత్రి,జర్నలిస్టు పింగళి భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ తన జీవితకాలంలో జరిగిన ప్రతి ఉద్యమాన్ని ఊపిరిగా మార్చుకొని వాటిలో తమ వంతు పాత్రను చురుగ్గా పోషించిన కాళోజీ నారాయణరావు రాజ్యం మీద అక్ష రామాదాలను గురిచూసి సంధించిన ప్రజా వైతాళికుడన్నారు. తెలుగు,హిందీ,ఉర్దూ, మరాఠీ,కన్నడ,ఆంగ్ల భాషల్లో కవిగా ఆయన సుప్రసిద్దులన్నారు.మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అంటూ ఆలోచనా జ్యోతులను వెలిగించిన కాళీజీ ప్రజల పక్షం వహించిన కవిగానే కాదు,ప్రజాకాంక్షలను ఎలుగెత్తి చాటిన అసలు సిసలైన ఉద్యమకారుడిగా ఖ్యాతిగడించారన్నారు.1992లో కేంద్ర ప్రభుత్వం కాళోజికి పద్మవిభూషణ్ పురస్కారం అందించిందన్నారు.ఈ సందర్భంగా కాళోజి కవితలను,కవులు జమదగ్ని,రమణి,సాహితీవేత్త ప్రసాదరావు,సుబ్రహ్మణ్యం లు ఆలాపించారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన

గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త : రాష్ట్రంలో యూరియా కొరత ఎక్కడా లేదు,సీఎం చంద్రబాబు నాయుడు అడిగిన వెంటనే కేంద్ర ప్రభుత్వం 59వేల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే పంపించింది.అసలు సమస్య లేకుండానే జగన్ విమర్శలు చేస్తున్నారు.అందుకే వైసీపీ ని పనికిమాలిన పార్టీ అంటున్నారని తూర్పు ఎమ్మెల్యే,అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు.స్థానిక రైలుపేటలో రూ.23.80లక్షలతో సిసి రోడ్లు,డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైలుపేట ప్రాంతంలో స్థానిక కూటమి నేతల సహకారంతో శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.కేవలం ఏడాదికాలంలో సూపర్ సిక్స్ ను



సూపర్ హిట్ చేశామని,అందుకే ప్రజలు నిండు మనస్సుతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని చెప్పారు.తల్లికి వందనం,ఉచిత గ్యాస్ సిలిండర్లతో మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత నిచ్చామని అన్నారు.తాజాగా స్త్రీశక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణంతో మహిళల ఆనందానికి అవధుల్లేవని పేర్కొన్నారు.తూర్పు నియోజకవర్గంలో ప్రతి ప్రాంతంలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్ పోతురాజు సమత,డివిజన్ అధ్యక్షులు మండవ శ్రీనివాసరావు,క్లస్టర్ ఇన్‌చార్జి పోతురాజు చంద్ర,సుబ్రహ్మణ్యం,ఫిరోజ్,బాజీ మాస్టర్,జీజ,గంటా కిరణ్,మహేష్,దుర్గ,అనిల్,కొనకళ్ళ సత్యం,వేదాంతం శ్రీనివాస్,పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్‌కు సత్కారం


గుంటూరు విద్య, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ నాయకుడు రాష్ట్ర మీడియా కో కన్వీనర్ వెలగలేటి గంగాధర్ రాష్ట్ర బ్రాహ్మణ వె ల్ ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అయిన సందర్భంగా బిజెపి రాష్ట్ర పబ్లిసిటీ లిటరేచర్ ప్రముఖ్ పాలపాటి రవికుమార్ ఆధ్వర్యంలో బ్రాడిపేట లోని మా కార్యాలయంలో మిత్రులు రిటైర్డ్ ప్రాసిక్యూషన్స్ డిప్యూటీ డైరెక్టర్ పాతూరి మధుసూదనరావు, రిటైర్డ్ ఎక్సైజ్ ఏ ఈ ఎస్ జి.నరసింహారావు, రియల్ ఎస్టేట్ అధినేత ఒరుగంటి లక్ష్మీ నారాయణ, రిటైర్డ్ స్త్రీ శిశు సంక్షేమశాఖ సూపరింటెండ్ వేములూరి ప్రసాద లింగం, పార్టీ నాయకులు ఈమని మాధవరెడ్డి, ప్రతాప ప్రసాద్, సాయి రాధాకృష్ణ , మారుతి గౌతమ్ తదితరుల సమక్షంలో అభినందన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా పాలపాటి రవికుమార్ మాట్లాడుతూ 28 సంవత్సరాలుగా పార్టీ కోసం పార్టీ అభ్యున్నతే ధ్యేయంగా పని చెసిన గంగాధర్ కి భారతీయ జనతాపార్టీ ఇచ్చిన గౌరవమే ఈ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బాధ్యత అని, పార్టీ కోసం నిబద్ధతతో నిజాయితీగా పనిచేసిన గంగాధర్ తనకిచ్చిన కార్పొరేషన్ అభివృద్ధికి, పేద బ్రాహ్మణ ప్రజలను గుర్తించి వారి కోసం వారి అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచిస్తూ వారికి అభినందనలు తెలియచేశారు. ఈసందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ నాకు ఈపదవి రావటానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్ కి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు కి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ కి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు కి మరియు నన్ను వెన్నంటి ప్రోత్సహించిన రాష్ట్ర, జిల్లా నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని గంగాధర్ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే ఆనందబాబు పుట్టినరోజు సందర్భంగా పేదవిద్యార్థులకు పుస్తకాల పంపిణీ

గుంటూరు విద్య, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: వేమూరు శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు పుట్టినరోజు సందర్భంగా సమాజ చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటూరు పరిశుద్ధ రావు ఆధ్వర్యంలో గుంటూరులోని బృందావన్ గార్డెన్స్ నాలుగో లైన్ లో ఉన్న దివ్యాంగుల వసతి గృహం నందు పలువురు దివ్యాంగ విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ జరిపారు. సూరే తేజ, గుంటూరు చైతన్య, గద్దం ప్రవీణ్, బిల్లా .రాజేష్, కర్రీ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెదనందిపాడు కళాశాల అభివృద్ధికి రూ.5లక్షల విరాళం

పెదనందిపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పూర్వ విద్యార్థి కాకుమానుకు చెందిన నల్లమోతు వెంకట రత్తయ్య(ఎరిస్ రత్తయ్య) తాను చదువుకున్న కళాశాల అభివృద్ధి కోసం ఐదు లక్షల విరాళాన్ని మంగళవారం కళాశాల పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత విజిలెన్స్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ కు అందజేశారు. ఈ సందర్భంగా దాత వెంకటరత్తయ్యను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ ఘనంగా సత్కరించారు. దాత వెంకటరత్తయ్యకు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్. విజ్ఞాన సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య. పాలకవర్గ సభ్యులు సిహెచ్ చలపతిరావు. నర్రా బాలకృష్ణ. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీర రాఘవయ్య. వైస్ ప్రిన్సిపాల్ కె ప్రతాప్ కుమార్ లు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.



# తురకపాలెంలో చేపడుతున్న కార్యక్రమాలపై గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రకటన

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 9: గుంటూరు గ్రామీణ మండలం తురకపాలెం గ్రామాన్ని జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో వైద్య నిపుణుల బృందం మంగళవారం సందర్శించి, ఇన్ఫెక్షన్ కారణాలను విశ్లేషించి చేపట్టిన నియంత్రణ చర్యలను సమీక్షించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం సంయుక్త సంచాలకులు డాక్టర్ హేమలత, డాక్టర్ ప్రవీణ్ నిపుణుల బృందం గ్రామంలోని ఆరోగ్య పరిస్తితిని పర్యవేక్షిస్తూ అసాధారణ మరణాల కారణాలను పరిశీలిస్తున్నారన్నారు. ఇంటింటికి నిర్వహించిన సర్వేలో సేకరించిన రక్త నమూనాలో అసాధారణ ఫలితాలు వచ్చిన వారికి గ్రామంలోని వైద్య శిబిరంలో చికిత్సలు అందించడంతో పాటు , మందులు , సూచనలు ఇవ్వడం జరిగిందని , అవసరమైన వారికి అధునాతన స్కాన్ల కోసం జీజీహెచ్ రిఫర్ చేస్తున్నారన్నారు. గుంటూరు మెడికల్ కళాశాల బృందం, ప్రైవేట్ ఆసుపత్రుల సంక్రమణ వ్యాధి నిపుణులతో కలిసి కేసు షీట్లు పరిశీలిస్తూ మరణాల కారణాలను నిర్ధారించే ప్రక్రియను ప్రారంభించారన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్లు గ్రామంలో నిధి కార్యక్రమాల ద్వారా వ్యక్తిగత పరిశుభ్రత, చుట్టుపక్కల శుభ్రత, భద్రమైన ఆహార అలవాట్లపై గ్రామస్తులకు నిరంతరం విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారన్నారు. డాక్టర్ ఏ.సిరి ఆధ్వర్యంలోని రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ గ్రామంలోని ఆరోగ్య పరిస్థితులను క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. అదే విధంగా అసాధారణ మరణాల కారణాలను పలు రాష్ట్రాల వైద్య ఆరోగ్య అధికారులు విశ్లేషిస్తున్నారని , రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమాలను పరిశీలిస్తున్నారన్నారు. గ్రామంలో ఎపిడెమిక్ కంట్రోల్ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ రెస్పాన్స్ టీములు ఇంటింటికి వెళ్ళి ప్రజల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు. గ్రామంలో ఆగస్టు 31 వ తేదీ నుండి సెప్టెంబర్ 9 వ తేదీ వరకు నిర్వహించిన వైద్య శిబిరంలో 415 రక్త నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించారన్నారు. గ్రామంలో ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు మొత్తం 7 కేసులు (2 మెలియోడోసిస్ ధృవీకరించబడి, 5 అనుమానిత) నమోదు అయ్యాయని తెలిపారు. వీరిలో 6 మంది జీజీహెచ్ లో, ఒకరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని , ప్రస్తుతం వీరందరి ఆరోగ్యంగా వుండని తెలిపారు. జిల్లా పంచాయితీ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో 21 మంది సిబ్బంది (స్వీపర్లు, పర్యవేక్షకులు, మలేరియా శాఖ సిబ్బంది) తో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగు తున్నాయని తెలిపారు. సుమారు 2 కి.మీ. రహదారులు శుభ్రపరచి చెత్తను తొలగించరాని, కాలువలలో పూడిక తీసి శుభ్రపరచారని , అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేక శుభ్రత పనులు జరిగాయని , మలేరియా శాఖ ద్వారా గ్రామమంతా ఫాగింగ్ జరుగుతుందన్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో 4,000 లీటర్ల సామర్థం గల 28 ట్యాంకర్లు, 12,000 లీటర్ల సామర్థం గల 5 ట్యాంకర్ల ద్వార త్రాగునీటిని సరఫరా చేస్తున్నారని , అదనంగా 650 వాటర్ బబుల్స్ గ్రామస్తులకు పంపిణీ చేస్తున్నారన్నారు. గ్రామంలో సోమవారం రాత్రి భోజనం 3,103 మందికి , మంగళవారం ఉదయం అల్పాహారం 3,264 మందికి, మధ్యాహ్న భోజనం 3,261 మందికి అందించడం జరిగిందన్నారు.

# వైకాపా 'అన్నదాత పోరు' లో ఉద్రిక్తత

- పాల్గొన్న మాజీమంత్రి విడుదల రజిని, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు

నరసరావుపేట, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో మంగళవారం వైకాపా ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. మాజీమంత్రి విడుదల రజిని, వైకాపా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడులకు అర్ధరాత్రి నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్ట్ చేయడంపై పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి పోలీసుల అనుమతి కోరడం, ఓరల్‌గా వారు సమ్మతించి శాంతియుతంగా చేసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. అయితే సిఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ఒత్తిడి మేరకు అర్ధరాత్రి తమ ఇళ్ళల్లోకి వచ్చి నోటీసులు ఇవ్వడం అన్యాయంగా ఉందన్నారు. ఈ చర్యలు దుర్మార్గమని తెలిపారు. పోలీసుల ఆంక్షల నడుమ వారు ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి వినతిపత్రం అందజేశారు. అనంతరం



మాజీమంత్రి విడుదల రజిని, వైకాపా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడులు మాట్లాడుతూ యూరియా ఇవ్వకుండా రైతులను కూటమి



ప్రభుత్వం వేధించడం ఘోరంగా ఉందన్నారు. ఒక వైపు యూరియా నిల్వలు ఉన్నాయని చెప్తు మరో వైపు చంద్రబాబు కేంద్రానికి లేఖ రాసి తమకు యూరియా నిల్వలు కావాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. కలెక్టర్, ఎస్పీలు స్వయంగా అర్ధరాత్రులు చెక్‌పోస్టుల వద్ద బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న యూరియాను పట్టుకున్నారని గుర్తు చేశారు. తనిఖీలలో పట్టుబడ్డ యూరియా అధికారపార్టీ నాయకులు మాయం చేశారన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఆర్‌బికేల ద్వారా ఇళ్ళకు వచ్చిన ఎరువులు ఇప్పుడు బ్లాక్ మార్కెట్‌లో రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. మిర్చి, కంది, మామిడి, ఉల్లి, పొగాకు, టమాటా, వరి రైతులు పంటలకు కనీస గిట్టుబాటు ధరలు కల్పించాలని రోడ్డెక్కి భార్య బిడ్డలతో ఆందోళనలు చేసే దారుణ స్థితిని కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవడం జరిగిందని, రైతు భరోసాను అందించామని మాజీమంత్రి విడుదల రజిని, వైకాపా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడులు గుర్తు చేశారు. తొలుత ఆర్డీవో కార్యాలయం ఎదుట పోలీసులకు, వైకాపా శ్రేణులకు మధ్య వాగ్వివాదం, తోపులాటలు చోటు చేసుకున్నాయి.

## రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొరత లేదు: 'మక్కెన'

వైకాపా దుష్ప్రచారంపై రైతులు ఆందోళన చెందొద్దు

వినుకొండ,సెప్టెంబర్9,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొరత లేకపోయినా వైకాపా నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని దాన్ని నమ్మి రైతులు ఎటువంటి ఆందోళన చెందొద్దని వినుకొండ మాజీ ఎమ్మెల్యే,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పేర్కొన్నారు. మంగళవారం ఈ మేరకు తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మకె ్కన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు. పల్నాడు జిల్లాలో 2024-25లో 5.30లక్షల బస్తాల యూరియా పంపిణీ చేశామని అలాగే ఈ ఏడాది 2025-26కిగాను ఇప్పటి వరకు 6.73లక్షల బస్తాలు సరఫరా చేయడం జరిగిందన్నారు. మరో 75వేల బస్తాలు రావడానికి సిద్ధంగా ఉందన్నారు. అలాగే వినుకొండ నియోజకవర్గంలో సరిపడా యూరియాను రైతులు అందజేయడం జరిగిందని చెప్పారు. వాస్తవాలు ఇలా ఉంటే మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాత్రం అబద్దాలను ప్రచారం చేయడం ద్వారా రైతుల గుండెల్లో అలజడి



రేపేందుకు కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టిన కూటమి ప్రభుత్వం ఎరువులు,విత్తనాలు,నీరు పంటలకు గిట్టుబాటు ధర కలి ్పంచడం వంటి విషయాలపై ప్రణాళికాబద్ధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు అమలు సూపర్ హిట్ అవ్వడంతో కడుపుమంటతో జీర్ణించుకోలేక వైకాపా దుష్ప్రచారం చేస్తుందని ప్రజలు గమనించాలని కోరారు. సమావేశంలో శావల్యాపురం సొసైటీ ఛైర్మన్లు గడిపూడి విశ్వనాథం,పెసల వెంకటనారాయణ,బొల్లాపల్లి మండల తెదేపా అధ్యక్షులు హనుమాన్‌నాయక్,వినుకొండ మార్కెట్‌యార్డు డైరెక్టర్ కాళింగరాజు,ఆదర్శ రైతు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రైతుధర్నా నేపథ్యంలో గృహనిర్బంధం

- అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని రైతుల్లో కదలిక

- హౌస్ అరెస్టుతో ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తున్నారని రైతు నేతల మండిపాటు

మాచర్ల, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: రాష్ట్రంలో అన్నదాతలు యూరియా, ఎరువులు అందక బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ రైతుల పొటన్న కొడుతున్న కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయాల వద్ద రైతుల ధర్నాకు పిలుపునిచ్చింది. ప్రధానంగా పల్నాడులో పెద్దఎత్తున నిరసన తెలిపేందుకు రైతులు సన్నద్ధమయ్యారు. గత కొద్ది రోజులుగా



పిన్నెల్లికి నోటీసులు ఇస్తున్న పోలీసులు

పల్నాడు జిల్లాలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రైతుల్లో చైతన్యం నింపుతూ రైతఉ ధర్నాకు మద్దతు కూడగడుతున్నారు. ధర్నాకు వేలాదిగా రైతులు, వైసీపీ కార్యకర్తలు తరలిరానున్నట్లు ఇంటెలిజెన్స్ నిఘాతో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. దీంతో మాచర్లలో పోలీసులు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంటిని చుట్టుముట్టి హౌస్ అరెసఉ్ట చేశారు. పిన్నెల్లిని ఇంటి నుంచి కదలనీయకుండా చేసి ధర్నాకు సన్నద్ధమయ్యే రైతులను నిర్బంధించి రైతు ధర్నాలను విఫలం చేయాలని సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

**'పిన్నెల్లి' ర్యాలీతో 'కూటమి' నేతల్లో గుబులు**

మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాచర్లకు వచ్చే ముందు తాళ్లపల్లి వద్ద నుంచి అభిమానులు, కార్యకర్తలు తండోపతండాలుగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. దీంతో కూటమి నేతల్లో గుబులు మొదలైంది. పిన్నెల్లి క్రేజ్‌ను ఎలాగైనా నిలువరించాలనే ఉద్దేశంతో పోలీసులను సాకుగా చూపి హౌస్ అరెస్టు చేయించారు. పిన్నెల్లి హౌస్ అరెస్టు ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేమని రైతు నాయకులు మండిపడుతున్నారు. తమకు ఎరువులు, యూరియా బ్లాక్ మార్కెట్‌కు పోకుండా సక్రమంగా అందించాలని ప్రజాస్వామ్యయుతంగా వైసీపీ తలపెట్టిన ధర్నా అడ్డుకునేందుకు పోలీసుల సాకు చూపి పిన్నెల్లిని హౌస్ అరెస్టు చేయడం పట్ల సామాన్య ప్రజల్లో సైతం కూటమి ప్రభుత్వ నిర్వాకం పట్ల ఆగ్రహం పెల్లుబుకుతోంది.

## విద్యుత్ సబ్ డివిజన్ బదిలీ ప్రక్రియను నిలిపివేయాలి : వైకాపా

నరసరావుపేట, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : రొంపిచర్ల, ఈపూరు, శావల్యాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ల బదిలీ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని వైకాపా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విద్యుత్‌శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో కలిసి స్థానిక ఎస్.ఇ.కార్యాలయంలో వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ నకరికల్లు, రొంపిచర్ల, ఈపూరు, శావల్యాపురం మండలాల విద్యుత్ సబ్‌స్టేషన్‌లను నరసరావుపేట సబ్ డివిజన్ నుండి తొలగించి చిలకలూరిపేట సబ్ డివిజన్‌కు తరలించడం దారుణమన్నారు. నరసరావుపేటకు కూతవేటు దూరంలో ఈ నాలుగు మండలాలు ఉన్నాయన్నారు. నరసరావుపేటలోనే డిఈ, ఎస్.ఈ, ఈఈ, కలెక్టర్ కార్యాలయాలు



అందుబాటులో ఉన్నాయన్నారు. చిలకలూరిపేటకు వెళ్ళి సమస్యలు తెలియజేయడం వినియోగదారులకు ఎంతో ఆర్థిక భారమని, వ్యయ ప్రయాసలతో కూడిందని ఈ సందర్భంగా వైకాపా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి : కేసన శంకరరావు

మంగళగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: 2024 ఎన్నికల ముందు చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం, వెనుకబడిన తరగతులైన బీసీలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను వెంటనే అమలు పరచాలని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయం లో బీసీ నాయకులువివిధ కుల సంఘ నాయకులతో జరిగిన సమావేశంలో, ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లకు ర్యాలీగా వెళ్లి,బీసీల ఐదు ప్రధాన డిమాండ్లపై కలెక్టర్లకు మెమోరండం సమర్పించాలనే "రాష్ట్ర కమిటీ పిలుపు"ను జయప్రదం చేయాల్సిందిగా వారు అన్ని స్థాయిల సంఘ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వం వెనుకబడి ఉన్న బీసీలకు ఎస్సీ,ఎస్టీల వలెనే"ప్రత్యేక రక్షణ చట్టం"తెస్తామని ఎన్నికల వాగ్దానం చేశారన్నారు. ఏడాదిన్నర గడుస్తున్నా,ఈ ప్రభుత్వం ఇంతవరకు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. అలాగే చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలు నామినేటెడ్ పదవులునామినేషన్ వర్క్స లలో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరుపుతామని మరో వాగ్దానం చేసి ఉన్నారన్నారు. వాస్తవంగా బీసీ సమాజం ఎస్సీఎస్టీలకు వలెనే బీసీలకు కూడా తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు అమలు జరపాలని కోరుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, సీనియర్ బీసీ నాయకులు మద్దినేని శ్రీనివాసరావు, అన్నం శివరాఘవయ్య,బత్తుల వెంకటేశ్వరరావు, వీసం నాగేశ్వరరావు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు



## ఉద్రిక్తతల మధ్య వైకాపా 'అన్నదాత పోరు' ర్యాలీ

తెనాలిటౌన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: రైతులకు యూరియా కొరత ఉందంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమం ఉద్రిక్తంగా సాగింది.ప్రధానంగా ఎరువుల కొరత, రైతుల సమస్యలపై, తెనాలి నియోజకవర్గ వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కార్యకర్తలు గంగానమ్మపేటలోని వైసీపీ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వస్తుండగా పోలీసులు ఎక్కడికక్కడ బ్యారికెట్లు ఏర్పాటు చేశారు అలాగే సబ్ కలెక్టర్ కార్యాలయంలోనికి వినతిపత్రం ఇచ్చేందుకు పరిమితంగా లోనికి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేసిన బారికేడ్లు,పోలీసులను కార్యకర్తలు నెట్టుకుంటూ వెళ్లిపోయారు. ఈ తోపులాటల్లో కొందరు కార్యకర్తలు క్రిందకు పడిపోయారు. ఈ సందర్భంగా యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను పంపిణీ చేయాలని ఎరువుల బ్లాక్ మార్కెట్ను నియం త్రంచాలని ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.మాజీ శాసన సభ్యులు అన్నాబ త్తుని శివకుమార్ మాట్లా డుతూ, రాష్ట్రంలో యూరి యా అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదని, ఓవైపు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పవన్ కళ్యాణ్ సినిమాలు చూడండి అని మంత్రులు చెబుతున్నారని, ఓ జి సినిమా టిక్కెట్లు కొంటేనే రైతులకు యూరియా ఇస్తారా అని సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా జరిగిన రైతు పోరులో ప్రభుత్వం పై ఆయన పలు విమర్శలు చేశారు. వైసిపి మహిళా నేత నటి శ్యామల మాట్లాడుతూ, ఇటీవల ఏర్పడిన చంద్రగ్రహణం మూడు గంటల్లో వీడినప్పటికీ, ఏడాదిన్నర క్రితం రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణం ఇంకా మూడున్నర ఏళ్లు పట్టిపీడిస్తుందని,రైతుల




కడుపు కొట్టి కూటమి ప్రభుత్వ నేతలు తమ కడుపులు నింపుకుంటున్నారని, రైతులను మనుషులుగా కూడా గుర్తించటం లేదని, ఆమె తీవ్రంగా విమర్శించారు. అలాగే వైసిపి మహిళా నేత నందమూరి లక్ష్మీ పార్వతి మాట్లాడుతూ,చంద్రబాబు నాయుడు ఆయన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో రైతులకు ఏమాత్రం ఉపయోగపడలేదని, రైతు ద్వేషిగా చరిత్రలో మిగిలిపోయారని, వ్యవసాయం దండగ అంటూ విమర్శించేవాడని,అంటూ తీవ్రంగా దుయ్యబట్టారు. రైతులు మేలు కోసం పాటుపడేది కేవలం వైయస్ జగన్ మాత్రమేనని ఆమె అన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వినతి పత్రంలో పేర్కొన్న అంశాలుయూరియాతో సహా అవసరమైన ఎరువులను రైతులకు వెంటనే పంపిణీ చేయాలని,బ్లాక్ మార్కెట్ను నియంత్రించాలని, ఎరువులను దారి మళ్ళించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉచిత పంట బీమాను పునరుద్ధరించి రైతులందరికీ వర్తింప చేయాలని, వర్షాభావ ప్రాంతాల్లోని రైతులకు వెంటనే ఇంపుట్ సబ్సిడీ అందించాలని, వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి అందుబాటులో లేకపోవడంతో మండల తహసిల్దార్ కేవి. గోపాలకృష్ణ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు,పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి,మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధిక, పలువురు ఎంపీటీసీ లు, సర్పంచులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోడి పాలెం,కొత్తివానిపాలెం గ్రామాల్లో ' పొలం పిలుస్తోంది'

కాకుమాను, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: మండలంలోని బోడిపాలెం, కోతివానిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించనట్లు మండల వ్యవసాయ అధికారి వి.సుధాకర్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి వి.సుధాకర్




మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయింది కనుక కౌలు రైతులందరూ తప్పనిసరిగా కౌలు రైతు గుర్తింపు కార్డులును ,అర్హులైన కౌలు రైతులను గుర్తించి వాళ్లకి కౌలు రైతు కార్డులు ఇప్పించవలసిందిగా ఆర్ఎస్కే సిబ్బందికి సూచన చేశారు. ఖరీఫ్ సీజన్లో వరి ని వెద పద్ధతి లో సాగు చేస్తున్నారు. కాబట్టి అందరు కూడా తప్పనిసరిగా పంట నమోదును ఆర్ఎస్కే సిబ్బంది ద్వారా చేయించుకోవాల్సిందిగా రైతులకు తెలియజేసారు. ప్రధాన పంట వరి వేసిన రైతులందరూ ప్రధాన పంటకు , మల్టీకే ఐదు నుంచి 10 గ్రాముల వరకు లీటర్ నీటిని కలిపి పిచికారి చేసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఆర్ఎస్కె సిబ్బంది వీఏఏ మహేష్ మరియు ఆయా గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు

## యూరియా గురించి రైతులు ఆందోళన వద్దు: గుంటూరు ఏడి మోహన్ రావు

పెదనందిపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: రైతులకు చెంతకు యూరియా కార్యక్రమంలో భాగంగా జి డి సి ఎం ఎస్ పుసులూరు సొసైటీని గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ మోహన్ రావు మంగళవారం సందర్శించారు. ఇప్పటివరకు జిడిసిఎంఎస్ పూసులూరు కు ఇప్పటివరకు 144 టన్నులు యూరియా 85 టన్నులు డిఏపి తెప్పించామని ఇప్పుడు కూడా గోడౌన్ లో 440 బస్తాలు స్టాక్ ఉందని కనుక రైతులు ఎవరు కూడా ఆందోళన చందనవసరం లేదన్నారు. రైతులు కూడా అవసరం ఉన్నంత వరకే యూరియాని తీసుకోవాలని సూచించారు.ప్రైవేట్ డీలర్స్ కి రైతు సేవ కేంద్రాలు కూడా




అవసరాన్ని బట్టి యూరియా,డిఎపి,కాంప్లెక్స్ ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరాకి ఎనిమిది లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకుని పురుగుని. పురుగు యొక్క ఉనికిని. ఉధృత్తిని గమనించా లన్నారు.ఎకరాకి 400 ఎం.ఎల్ ప్రొఫెనోఫోస్ మరియు వేప నూనె ఒక లీటర్ వంతున కలిపి ఎకరాకి స్ప్రే చేయాలని రైతులకి సూచించారు. ఈ కార్యక్రమంలో పలు రైతులు పాల్గొన్నారు.

## గనుకపూడిలో పొలం పిలుస్తోంది..

పెదనందిపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: గొట్టిపాడు మరియు గనికపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పత్తి పొలాలను పరిశీలించడం జరిగింది. ప్రత్తి పంట ప్రస్తుతం 4050 రోజుల దశలో ఉంది. ప్రస్తుత పరిస్థితులలో ప్రత్తి పొలంలో గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరానికి 8 నుంచి 10 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. బుట్టలు పెట్టిన తర్వాత మూడు రోజులు వరుసగా రోజుకి ఎనిమిది నుంచి పది పురుగులు పడినచో ఎకరానికి ఒక లీటరు వేప నూనెను పిచికారి చేయాలని తెలియజేశారు.రైతులు తమ పొలంలో తామర పురుగులను గమనించనచో ఈ క్రింది విధంగా చర్యలు తీసుకోవలను. ఇమిడాక్లోప్రిడ్0.4/లీ, నీటికి పిచికారీ చేయాలి.పచ్చదోమ చూచిన యెడల ఎసిఫేట్ 1.5 / ఇమిడాక్లోప్రిడ్ 0.4 / ఏసీటమీప్రిడ్ 0.2. ఒక్క లీటర్ నీటిలో కలిపి వేసుకోవాలి. పేనుబంక చూచిన యెడల ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ. లేదా థయోమిథాక్సమ్ 0.2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.గనికపూడి గ్రామంలో రైతు సేవా కేంద్రం ద్వారా యూరియా రైతులకు అందచేయడం జరిగింది. రైతులు ఎరువుల విషయంలో ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని షేక్. సుగుణ బేగం ఏ. ఓ. గారు తెలియజేశారు. ఈ కార్యక్రమనికి షణ్ముఖ్ రెడ్డి, ఉష మరియు గ్రామంలోని రైతులు హాజరైయ్యారు.

## చిన్నారులకు పలకలు, పుస్తకాలు, కిట్లు అందజేత

పెదనందిపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: పెదనందిపాడు మండలంలోని 47 అంగన్వాడీ కేంద్రాల్లో 200 మంది ఫ్రీ స్కూల్ విద్యార్థులకు దాత. పి సాయి కుమార్ రూపశ్రీలు. పలక పుస్తకాలు పెన్సిల్స్ గల కిట్లను మంగళవారం పెదనందిపాడు మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథి పిఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వీరరాఘవయ్య ద్వారా చిన్నారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వీర రాఘవయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఏ స్థాయిలో వారైనప్పటికీ వారు చదువుకునే



పరికరాలను దాతలు ఉచితంగా అందజేయడం మంచి సాంప్రదాయమన్నారు. ఈ సందర్భంగా దాతలు సాయికుమార్ రూప శ్రీ. లను ప్రిన్సిపాల్ అభినందించారు. పత్తిపాడు నియోజకవర్గ మహిళా శిశు సంక్షేమ అధికారి జి విజయలక్ష్మి మాట్లాడుతూ. చిన్నారుల తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాల టీచర్లు సిబ్బంది మీద ఉన్న గౌరవంతో తమ పిల్లలను పంపుతున్నారని చిన్నారుల పట్ల సిబ్బంది తగు జాగ్రత్తలు వహించి వారి తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టి అంగన్వాడీ కేంద్రాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఎంఐ జలీన. ప్రధానోపాధ్యాయులు అనిత. అంగన్వాడి టీచర్స్ అమరేశ్వరి. ధనలక్ష్మి కోటేశ్వరమ్మ . పద్మ. సైదాని.కమల. నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మండలంలో 'పొలం పిలుస్తోంది'

ప్రత్తిపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: మండలంలోని గొట్టిపాడు మరియు గనికపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం భాగంగా ప్రత్తి పొలాలను పరిశీలించడం జరిగింది.ప్రత్తి పంట ప్రస్తుతం 4050 రోజుల దశలో ఉంది. ప్రస్తుత పరిస్థితులలో ప్రత్తి పొలంలో గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరానికి 8 నుంచి 10 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.బుట్టలు పెట్టిన తర్వాత మూడు రోజులు వరుసగా రోజుకి ఎనిమిది నుంచి పది పురుగులు పడినచో ఎకరానికి ఒక లీటరు వేప నూనెను పిచికారి చేయాలని తెలియజేశారు.రైతులు తమ పొలంలో తామర పురుగులను గమనించనచో ఈ క్రింది విధంగా చర్యలు తీసుకోవలను. ఇమిడాక్లోప్రిడ్ 0.4 ఎమ్మెల్ ఒక లీటర్ నీటికి పిచికారి చేయాలి.పచ్చదోమ చూచిన యెడల ఎసిఫేట్ 1.5 గ్రాము లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.4 ఎమ్మెల్ ఏసీటమీప్రిడ్ 0.2 గ్రాములు ఒక్క లీటర్ నీటిలో కలిపి వేసుకోవాలి. పేనుబంక చూచిన యెడల ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు.లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ.లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ.లేదా థయోమిథాక్సమ్ 0.2 గ్రా.లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.గనికపూడి గ్రామంలో రైతు సేవా కేంద్రం ద్వారా యూరియా రైతులకు అందచేయడం జరిగింది. రైతులు ఎరువుల విషయంలో ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని షేక్.సుగుణ బేగం ఏ.ఓ తెలియజేశారు.ఈ కార్యక్రమనికి విహెచ్ఎ షణ్ముఖ్ రెడ్డి,వీఏఏ ఉష మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకంతో అధిక లాభాలు పొందండి!

కారంపూడి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: కారంపూడి పట్టణంలోని జీడీసీఎంఎస్ నందు ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని కారంపూడి మండల ప్రత్యేక అధికారి ఎం.నవీన్‌కుమార్, ఏడీ ఇందట్టీస్ తహశీల్దారు ఆర్.వెంకటేశ్వర్లు నాయక్, మండల వ్యవసాయాధికారి పి.నరసింహారావు పర్యవేక్షించారు.



రైతులతో మాట్లాడుతూ యూరియాకు ఎటువంటి కొరత లేదని తగినంత సరఫరా ఉందని, రైతు సేవా కేంద్రాలకు కూడా వస్తుందని, జిల్లాలోగానీ, మండలంలోగానీ యూరియా కొరత లేదని, రైతులెవ్వరూ అపోహలకు భయాందోళనలతో ఎక్కువ యూరియా కొనుగోలు చేసి దాచు కోవాల్సిన అవసరం లేదని, అవసరమైన మేరకు యూరియా కొనుగోలు చేసి వాడుకోవాలన్నారు. అంతేకాకుండా వాడాల్సిన మోతాదు మేరకు యూరియా వాడాలన్నారు. వాడాల్సిన మోతాదు కంటే ఎక్కువ యూరియా వాడటం వల్ల పెట్టుబడి ఎక్కువ అవడమే కాకుండా పంటలకు జరిగే అనర్థాల గురించి, చీడపీడల బెడద పెరగడం గురించి, తద్వారా పురుగు తెగుళ్ల మందుల వాడకం పెరిగి మరలా పెట్టుబడి పెరుగుతుందన్నారు. వరి నాట్లు వేసేటప్పుడు ఎకరాకు 35 కేజీలు, నెల తర్వాత 35 కేజీలు సరిపోతుందన్నారు. అంతకుమించి వెయ్యకూడదన్నారు. నానో యూరియా ఎకరాకి అరలీటరు చొప్పున పిచికారి చేసుకుంటే మంచి దిగుబడులతోపాటు భూమి, నీరు, వాయుకాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చన్నారు. యూరియా బస్తా ద్వారా వేసింది 30 శాతం మాత్రమే మొక్క ఉపయోగించుకుంటుందని, అదే నానో యూరియా వాడితే 80 శాతం వరకు మొక్క వినియోగించుకుంటుందన్నారు. రైతులు నానో యూరియాను వాడటం అలవాటు చేసుకోవాలని, తద్వారా, పెట్టుబడి తగ్గి అధిక లాభాలు పొందాలన్నారు. ఈ గ్రామ వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 'గిరిజన సమాఖ్యకు వన్నెతెచ్చే విధంగా కృషి చేయాలి'

చిలకలూరిపేట,సెప్టెంబర్9,ప్రభాతవార్త: ఎపి గిరిజన సమాఖ్యకు వన్నె తెచ్చేవిధంగా ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర సహయ కార్యదర్శిగా ఎన్నికైన శీనునాయక్ కృషి చేయాలని సిపిఐ నాయకులు అన్నారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశానికి గిరిజన సంఘ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వి కోటానాయక్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ శ్రీనునాయక్ గిరిజనుల సమస్యలపై దృష్టి పెట్టి ఆయా



సంఘ గౌరవానికి వన్నె తేవాలని కోరారు. సిపిఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబూరావు మాట్లాడుతూ శీనునాయక్ విద్యార్థి దశనుంచే వామపక్ష భావాజాలంతో ఉన్నాడని, గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేయాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రజలపై అనుసరిస్తున్న ధ్వంద వైఖరికి నిరసనగా రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన సంఘాల ఏకత్రాటి పైకి రావాలని అన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో గిరిజన ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారికోసం సమిష్టిగా ఉద్యమం చేసేందుకు పార్టీ సహకరిస్తుందని బాబూరావు తెలిపారు. అనంతరం సిపిఐ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు శీనునాయక్‌ను శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు పిడిఎం రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు, దాసరి వరహలు, చెరుకుపల్లి నిర్మల, చౌటుపల్లి నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహయ కార్యదర్శిషేక్ సుభాని, లక్షాధికారి, ఆర్‌పిఐ నాయకుడు వంజా ముత్తయ్య,బిసి సంఘ నాయకులు కొండ్రముట్ల నాగేశ్వరరావు,కన్స్యూమర్ రైట్స్ పల్నాడు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మురికిపూడి ప్రసాద్, రవినాయక్, తుర్లపాటి నగేష్,సలికినీడి నాగరాజు,గిరిజన,ఎస్సీ,బిసి,ముస్లిం సంఘాల నాయకులు బి చిన్ననాయక్, పాలపర్తి శ్రీనివాసరావు,సిద్దాంతి కరిముల్లా,పాశం సురేష్,గుంజి బాలసుబ్రహ్మణ్యం, బి బాలకోటినాయక్, కంచర్ల శ్రీనివాసరావు, ఆర్ మోహన్ నాయక్, తన్నీరు శ్రీనివాసరావు, బి అంజిబాబు,నాయక్, పుట్టా బుల్లోడు, చుండూరి ఆనంద్‌బాబు, హరిప్రసాద్ తదితర నాయకులు పాల్గొని శీను నాయక్‌ను శాలువాలతో సన్మానించారు.

## యూరియా కొరత లేదు : వ్యవసాయశాఖ అధికారి సిహెచ్ సరిత

చిలకలూరిపేట,సెప్టెంబర్9,ప్రభాతవార్త: మండలంలో ఎక్కడా యూరియా కొరత లేదని వ్యవసాయశాఖ అధికారి సిహెచ్ సరిత తెలిపారు. మంగళవారం మండలంలోని వేలూరు మరియు మానుకొండవారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వేలూరు రైతుసేవా కేంద్రం వద్ద ఉన్న ఎరువులను మరియు ఈ పాస్‌లో నమోదైన నిల్వలను



సరిచూసారు. ఈ సందర్భంగా ఆమె రైతు సేవా కేంద్ర సిబ్బందికి పలు సూచనలు చేశారు.పంట కాలవ్యవధిని బట్టి ఎరువులు విడతల వారీగా కొనుగోలు చేయాలన్నారు. పత్తిలో యూరియా ఎక్కువగా వాడటం వలన గులాబీ రంగు పురుగు పెరిగే అవకాశం ఉందని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలస్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కమిటీలలో మండల వ్యవసాయశాఖ అధికారి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ పోలీస్, గ్రామ ఉద్యానవన అధికారి ఉంటారని తెలిపారు. అనంతరం గ్రామంలోని పత్తిపంటను పరిశీలించి పచ్చదోమ మరియు నల్లి వంటి కీటక నాశనిని గుర్తించారు. వీటి నివారణకు పచ్చదమును అదుపులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ ప్రవీణ్, నాగరాజు, గ్రామ వ్యవసాయ అధికారి పి హనుమంతురావు, శాంతి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి చొరవతో ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునిక సౌకర్యాలు కలిగిన '108' వాహనం


చిలకలూరిపేట,సెప్టెంబర్9,ప్రభాతవార్త: చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవతో ఆధునిక సౌకర్యాలు కలిగిన కొత్త 108 వాహనం మంగళవారం అందుబాటులోకి వచ్చింది. ఈ వాహనాన్ని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఈ అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంబులెన్స్




అందుబాటులోకి రావడానికి సహకరించిన మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు, జిల్లా, రాష్ట్ర వైద్యాధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కొత్త అంబులెన్స్‌లోని ఆధునాతన పరికరాలు అత్యవసర పరిస్థితులలో రోగులకు సకాలంలో చికిత్స అందించడానికి సహయ పడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## విఆర్వోలు లక్ష్యాలను పూర్తి చేయాల్సిందే!

పొన్నూరు, సెప్టెంబరు 9,ప్రభాతవార్త: విఆర్వోలు వారి పరిధిలో వారికి కేటాయించిన అన్నీ లక్ష్యాలను పూర్తి చేయాల్సిందేనని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి విఆర్వోలతో సమీక్షా సమావేశం జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. అన్నీ గ్రామాల్లోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అన్నదాత సుఖీభవ, స్మార్ట్ కార్డుల పంపిణీ, సుమోటోగా చేయాల్సిన ఇన్‌కం, క్యాస్ట్, కౌలు రైతుల కార్డులు, అడంగల్, పిజిఆర్‌ఎస్‌లో వచ్చిన అన్ని రకాల అర్జీలను, ఇతర సర్టిఫికెట్లను పూర్తి చేయాలన్నారు. మీ లాగిన్‌లో పెండింగ్‌లో



వున్న అన్ని సమస్యలకు పరిష్కారం చూపాల్సిందేనన్నారు. ఏవో సాకులు చెప్తూ తప్పించుకుందామంటే కుదరదన్నారు. లక్ష్యాలను పూర్తి చేయనివారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. తాము ఎప్పటికప్పుడు విఆర్వోల ప్రగతిని గమనిస్తూనే ఉంటామన్నారు. గ్రామాల వారీగా కంప్యూటర్ స్క్రీన్‌పై చూస్తూ పెండింగ్‌లో ఎన్ని ఉన్నాయి...? ఎన్ని పూర్తి చేశారు..? తదితర వివరాలను విఆర్వోలకు సూచించారు. ప్రతి విఆర్వోని పేరు పేరున మొత్తం అర్జీలు, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్నవి, పెండింగ్‌లో ఉంటే ఎందుకు ఉన్నాయి..? తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. మసిపూసి మారేడుకాయ చేద్దామంటే కుదరదన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయని విఆర్వోలపై కఠిన చర్యలకు సిఫారసు చేస్తామన్నారు. సకాలంలో స్పందించిన విఆర్వోలకు కితాబులిస్తామన్నారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఇతర కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## ఎరువులపై అపోహలు వద్దు!

పొన్నూరు, సెప్టెంబరు 9,ప్రభాతవార్త: ఎరువులపై రైతులు ఎలాంటి అపోహలకు వెళ్లవద్దని రెండు, మూడు రోజుల్లో ఎరువులు పుష్కలంగా అందుతాయనిల లాం ఫాం డాట్ సెంటర్ కోఆర్డినేటర్ ఎ.వినోద్ సూచించారు. మండల పరిధిలోని కసుకర్రు రైతు సేవా కేంద్రం వద్ద యూరియా మీ చెంతకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ యూరియా అన్నీ రైతు సేవా కేంద్రాలకు, పిఏసిఎస్‌లకు రోజు మార్చి రోజు లోడ్ వస్తుందన్నారు. రైతులు కూడా ఇప్పటి అవసరాలకు మాత్రమే ఎరువులను తీసుకెళ్ళాల



న్నారు. ప్రైవేట్ డీలర్లకు కూడా వీటిని అందిస్తామని, వారి వద్ద నుంచి కూడా రైతులు ఎరువులను తీసుకెళ్ళావచ్చున్నారు. ఎరువుల దుకాణదారులు కావాలని కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. అదేవిధంగా అధిక ధరలకు విక్రయించినా చర్యలు తీసుకొంటామన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులను సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకొందన్నారు. ప్రైవేట్ డీలర్లు, ప్రాథమిక సహకార సంఘాలు రైతు ఆధార్ నెంబర్లు, పొలం పాసుపుస్తకాలు ఆధారంగా వారి వేలి ముద్రలు సేకరించి డిబిటి ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ఆ విధంగా చేయకపోతే మన కేంద్రాల వద్ద యూరియా నిల్వలు ఉన్నట్లు ఆన్‌లైన్‌లో చూపబడతాయన్నారు. యూరియా మీ చెంతకే వస్తుందన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, వ్యవసాయ సహాయకులు పి.దుర్గమ్మ, ఎంపిఈఓ ఎస్.సురేష్‌బాబు, రైతులు తదితరులున్నారు.

## జగన్‌కు తెలిసింది విషప్రచారం - చంద్రబాబుది ఆచరణాత్మక విధానం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,సెప్టెంబర్9,ప్రభాతవార్త: జగన్, వైసిపి నేతలు ఉనికికోసమే లేని సమస్యలు ఉన్నట్లు మాట్లాడుతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అనంతరపురంలో బుధవారం జరిగే సూపర్‌సిక్స్ - సూపర్‌హిట్ ప్రభుత్వ బహిరంగసభ ఏర్పాట్లును ప్రత్తిపాటి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీపీపీ విధానం లేకుండా ప్రపంచంలో ఎక్కడైనా అభివృద్ధి జరుగుతుందా అని ప్రశ్నించారు. రాష్ట్రం లో ఎరువుల కొరత జగన్ ఆయన అవినీతి మీడియా సృష్టి అని





విమర్శించారు. సూపర్‌సిక్స్ పథకాల కంటే సభ సూపర్‌హిట్ అవుతుందని ప్రత్తిపాటి అన్నారు. 17 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చానని చెప్పుకుంటున్న జగన్ వాటిని సకాలంలో పూర్తిచేసి పేద విద్యార్థులకు ఎందుకు వైద్యవిద్యను అందుబాటులోకి తీసుకురాలేకపోయారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు బాగస్వామ్యం అనేది ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలలో ఉందని, ఆ విధానం లేకుండా ఏ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో జగన్ చెప్పాలని అన్నారు. సూపర్‌సిక్స్ - సూపర్‌హిట్ విజయోత్సవ సభా నిర్వహణలో బాగంగా ప్రత్తిపాటిఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించారు. సభను విజయవంతం చేయడంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పయ్యావుల కేశవ్, సవిత, సత్యకుమార్,ఛీఫ్‌విఫ్ జీవి ఆంజనేయులుతో కలిసి అనంతపురం జిల్లా ఇంద్రప్రస్థనగర్‌లో ఏర్పాటుచేసిన సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్‌రెడ్డిని, ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, ఏలూరు సాంబశివరావు, ఆరిమల్ల రాధాకృష్ణ, లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావుతో కలసి జనసమీకరణ ఏర్పాట్లు గురించి చర్చించారు.

**మెడికల్ కాలేజీలపై డబ్బాలు కొట్టుకోవడం తప్ప జగన్ చేసిందేమిలేదు:**

జగన్ కేవలం దోపిడి కోసమే వైద్య కళాశాలలను తీసుకొచ్చినట్లు ఉందని ప్రత్తిపాటి తెలిపారు. నిజంగా రాష్ట్ర వైద్యరంగాన్ని బలోపేతం చేయాలనే ఆలోచన ఆయనకుంటే కళాశాలలు నిర్మించేవాడని అన్నారు. జగన్‌ది ప్రచార ఆర్భాటమైతే చంద్రబాబుది ఆచరణాత్మక విధానమని తెలిపారు. ప్రైవేటు కళాశాలకు ధీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్ని కూటమి ప్రభుత్వం సమర్ధవంతంగా నిర్వహిస్తుందని అన్నారు. జగన్‌కు తెలిసింది విషప్రచారమేనని, వైసిపి విధానాలతో విసుగెత్తే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని అన్నారు.

**రూ10లక్షలకోట్లు పెట్టుబడులు రావడం, ఆ ఫలాలు ప్రజలకు అందడం సామాన్య విషయం కాదు:**

పెట్టుబడుల ఆకర్షణలో ప్రపంచమంతా రాష్ట్రంవైపు చూసే పరిస్థితి వచ్చిందని ఆందుకు కారణం పారిశ్రామికవేత్తలలో చంద్రబాబు పట్ల ఉన్న విశ్వసనీయత, నమ్మకమేనని ప్రత్తిపాటి తెలిపారు. రూ 10లక్షల కోట్లు పెట్టుబడులు రానుండటం, వాటి ఫలితాలు ప్రజలకు అందడం సామాన్య విషయం కాదన్నారు.

## రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి : ఆర్డీఒకు వైకాపా నేతల వినతి

చిలకలూరిపేట,సెప్టెంబర్9,ప్రభాతవార్త: వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన అన్నదాత పోరు పిలుపుమేరకు మంగళవారం మాజీమంత్రి విడదల రజిని నరసరావుపేటలో జరిగిన అన్నదాత పోరు కార్యక్రమంలో వైసిపి నాయకులతో కలసి



పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్‌డిఓని కలిసి రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ రైతులు ఎరువులు అందక ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎరువులు కూడా బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా యూరియా పంపిణీలో అవినీతిని అరికట్టాలని కోరారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆర్‌డిఓకు వినతిపత్రం అందించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా కౌన్సిల్ అత్యవసర సమావేశం

### వార్డుల్లో సమస్యలను తెలియచేసిన సభ్యులు

చిలకలూరిపేట,సెప్టెంబర్9,ప్రభాతవార్త: మైలవరపు గుండయ్య కౌన్సిల్‌హాల్‌లో మంగళవారం జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశం సాదాసీదాగా కొనసాగింది. సమావేశానికి మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు తమ వార్డులలో ఉన్న సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. 8వ వార్డు కౌన్సిలర్ కొత్తకుమారి మాట్లాడుతూ వార్డులో పారిశుధ్య పరిస్థితి అధ్వానంగా ఉందని,పనిచేసే నలుగురు సిబ్బందిలో ఇద్దరిని వేరే చోటకు పంపించారని, ఈ కారణంగా మిగిలిన ఇద్దరితో వార్డు మొత్తం పారిశుధ్య పనులు సక్రమంగా








కొనసాగటంలేదని తెలిపారు. పారిశుధ్య అధికారి రమణరావు సమాధానం చెపుతూ ఇద్దరు పర్మినెంట్ పారిశుధ్యకార్మికులు ఉద్యోగ విరమణ చేశారని, ఆ కారణంగా కొంచెం అక్కడ సిబ్బంది తగ్గారని వేరేవారు ఇద్దరిని రేపటినుంచి ఆ వార్డుకు కేటాయిస్తామని తెలిపారు. 32వ వార్డు కౌన్సిలర్ బిట్రా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ వార్డు పరిధిలో ఖాళీ స్థలాలలో పిచ్చిచెట్లు విపరీతంగా పెరిగిపోయి పాము,పుట్రా తిరుగుతున్నాయని, జంగిల్ క్లియరెన్స్ చేయించాలని కోరారు. డిఈ షేక్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ బుధవారం జెసిబితో జంగిల్ క్లియరెన్స్ చేపిస్తానని సమాధానం చెప్పారు. కౌన్సిరల్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ పట్టణంలో గడియారస్థంభం సెంటర్, కళామందిర్, చౌత్రాసెంటర్, పోలీస్ స్టేషన్ సెంటర్ ప్రాంతాలలో నడిరోడ్డుపై గుంటలు పడ్డాయని, ఆ గుంటలలో వాహనదారులు పడి గాయాలపాలు అయిన సంఘటనలు జరుగుతున్నాయని, ఈ విషయాన్ని ఇంతకుమందు కూడా సమావేశాలలో తెలియచేసినప్పటికి దానిపై చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మున్సిపల్ కమీషనర్ సమాధానం చెప్తూ అవి ఆర్‌అండ్‌బికి సంబందించిన రోడ్లు అని ఇప్పటికే వాటిని పూడ్చమని ఆర్‌అండ్‌బి అధికారులను అడగటం జరిగిందని, వారు పూడ్చకపోతే వారంరోజులలోపు వాటిని మున్సిపాలిటి ద్వారానే పూడ్పిస్తామని తెలియచేశారు. కెబి రోడ్‌లో మాత్రమే ఆక్రమణలు తీసారని, పట్టణంలో చాలాచోట్ల ఆక్రమణలు ఉన్నాయని వాటన్నింటిని కూడా వెంటనే తొలగించాలని కోరారు. అదేవిధంగా కుక్కల బెడద కూడా ఎక్కువగా ఉందని, ఆపరేషన్ చేసిన వాటిని తిరిగి రోడ్లపైకి వదులుతున్నారని, ఆపరేషన్ చేసినవి, చేయనివి ఏమిటో ప్రజలకు అర్ధం కావటంలేదని ప్రశ్నించారు. కమీషనర్ సమాధానం చెప్తూ ఆపరేషన్ చేసిన కుక్కలకు చెవులు కొంచెం కత్తిరించి ఉంటాయని, ఆపరేషన్ చేసిన తరువాత వాటిని వదలటం మినహా వాటిని ఇంకేమి చేసే అధికారం మనకు లేదని తెలియచేశారు. కూనల ప్రమీల మాట్లాడుతూ తమ వార్డులో మంచినీటిపైప్ లైన్‌లో మురుగునీరు వస్తున్నాయని వాటిని సరిచేయాలని కోరారు. వాటిని పరిశీలించి వెంటనే లీకులను అరికడగామని డిఈ అబ్దుల్ రహీం తెలియచేశారు. టిడిపి కౌన్సిలర్ పాములపాటి శివకుమారి మాట్లాడుతూ తన వార్డు పరిధిలో మంచినీటి పైప్‌లైన్లు తరచుగా మరమ్మత్తులకు గురవుతున్నాయని, వాటి స్థానంలో నూతనంగా పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. కొత్త పైప్ లైన్లు వేయడానికి అంచనాలు తయారుచేసి పంపించడం జరిగిందని, వాటికి అనుమతి రాగానే కొత్త లైన్లు వేస్తామని తెలిపారు. కనమర్లపూడి లక్ష్మీ తిరుమల మాట్లాడుతూ తమ వార్డు పరిధిలో సిసి రోడ్డు వేయమనిచాలాసార్లు అడిగానని, అది ఏమైందని ప్రశ్నించారు. ఆ రోడ్డుకు టెండర్లు పిలవడం జరిగిందని త్వరలో ఆ రోడ్డు నిర్మాణం చేపడగామని డిఈ వివరించారు. అనంతరం ఎజెండాలోని అంశాలైన పట్టణంలోని వివిధ గృహాలకు రెండు కుళాయిలు కనెక్షన్లు ఉన్నట్లుగా, కొన్ని భవనాలకు కుళాయి కనెక్షన్లు లేకపోయినా ఉన్నట్లుగా ఆన్‌లైన్లో డిమాండ్ చూపిస్తున్నదని, వాటన్నింటిని రద్దుపరుస్తూ కౌన్సిల్ సమావేశంలో తీర్మానించారు. సుభాని నగర్‌లో ఉన్న కమ్యూనిటీహాల్ వినియోగంలోకి తెచ్చుటకు, మద్దినగర్ కమ్యూనిటి హాల్‌కు రూ 25లక్షలు, సుభాని నగర్ కమ్యూనిటీ హాల్‌కు రూ25లక్షలతో అభివృద్ధి కొరకు తయారుచేసిన అంచనాలను కౌన్సిల్ సమావేశంలో ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, మున్సిపల్ డిఈ షేక్ అబ్దుల్ రహీం, టౌన్ ప్లానింగ్ అధికారి వెంకటేశ్వర్లు, పారిశుద్య అధికారులు రమణరావు, సునీత, మున్సిపల్ ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పసుమర్రు హైస్కూల్‌లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న పద్మావతి, ఖాదర్ మస్తాన్‌లకు సత్కారం

చిలకలూరిపేట,సెప్టెంబర్9,ప్రభాతవార్త: పసుమర్రు హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బి పద్మావతి, పఠాన్ ఖాదర్ మస్తాన్‌లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. దీనిని పురస్కరించుకొని మంగళవారం పాఠశాలలో వారికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. వారిద్దరిని పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు యడవల్లి హనుమంతరావు, పాఠశాల పూర్వవిద్యార్థి సంఘ నాయకులు గద్దె హరిబాబు,పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అవార్డు గ్రహీతలను సత్కరించారు.



## విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్, మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన

యడ్లపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ ఆదేశాల మేరకు యడ్లపాడు గ్రామంలోని ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ పర్యవేక్షణలో మంగళవారం సెయింట్ ఆన్స్, ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా జూనియర్ కాలేజి నందు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్ట్ ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్ 2025లో భాగంగా సిహెచ్ ఐసీటీసీ కౌన్సిలర్ ఎం హనుమంతరావు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల విద్యార్థులు అవగాహనతో ఉండాలని, హెచ్ఐవి ఎయిడ్స్ అంటే ఏమిటి ఎన్ని విధాలుగా వస్తుంది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు అపోహలు గురించి, మాదక ద్రవ్యాలు గురించి అవగాహన కలుగజేసారు. తదుపరి గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించి విద్యార్థినులకు పంపిణీ చేసారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ నిర్మల మేరీ, అధ్యాపకులు అమని, భవ్య అమూల్య, జబ్బార్, క్లస్టర్ లింక్ వర్కర్ షేక్ నాగులబి, మెర్సీ ఫ్లారెన్స్ పాల్గొన్నారు.



## డిప్యూటీ సిఎం పర్యటన ప్రాంతాలను పరిశీలించిన బాపట్ల జిల్లా కలెక్టర్

బాపట్ల,సెప్టెంబర్9,ప్రభాతవార్త: ఏపీ రాష్ట్ర డిప్యూటీ సీఎం కె.పవన్ కళ్యాణ్ ఈనెల 11న బాపట్ల పర్యటనకు రానున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



పర్యటించనున్న ప్రాంతాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బాపట్ల మండలంలోని నగరవనంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతరించి పోతున్న తాటి మొక్కలను సంరక్షించాలనే సదుదేశంతో నగరవనానికి వచ్చే మార్గంలో పవన్ కళ్యాణ్ తాటి మొక్కను నాటతారన్నారు. అనంతరం నగరవనంలో అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరిస్తారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అటవీ సిబ్బందికి నివాళులు అర్పించనున్నారన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులతోనూ ఆయన సమావేశం అవుతారన్నారు. పవన్ కళ్యాణ్ హెలికాప్టర్ ద్వారా బాపట్ల కుచేరుకుంటారని ఆయన తెలిపారు. పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను ఎస్పీ తుషార్ డూడి పర్యవేక్షిస్తారన్నారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా సంయుక్త కలెక్టర్ డి ఆర్ ఓ జి గంగాధర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## 60 టన్నుల యూరియా పంపిణీకి సిద్ధం

కర్లపాలెం,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త: కర్లపాలెం మండలం యాజలి మరియు పేరలి గ్రామాలలో రైతు సేవా కేంద్రాల ద్వారా మొత్తం 50.4 టన్నుల యూరియా, అలాగే మన గ్రోమోర్ ద్వారా 19.8 టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని వ్యవసాయ శాఖా అదికారులు తెలిపారు. ఇంకా మండలంలో రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ కొరకు 60 టన్నులు యూరియా సిద్ధంగా ఉందన్నారు. ఈ వారంలో మార్క్ఫెడ్ ద్వారా ఇంకా 90 టన్నుల యూరియా రావాల్సి ఉందన్నారు.



అందువలన రైతులు యూరియా కొరత ఉంటుందని అపోహ పడి, ఆందోళనలకు లోనై, అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని వ్యవసాయ శాఖ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. అవసరానికి మించి కొందరు రైతులు యూరియా కొనుగోలు చేయడం వలన నిజంగా యూరియా అవసరమైన రైతులకు అందడం లేదన్నారు.. దేని వలన అవసరత ఉన్న రైతులు ఇబ్బంది పడుతున్నారు... యూరియా కు ప్రత్యామ్నాయంగా నానో యూరియా ఎకరాకు 500 మి లీ పిచికారీ చేసుకోవచ్చు. ఇది యూరియా కంటే సమర్థవంతంగా పని చేస్తుందని అలాగే పురుగు లేదా తెగులు మందులతో కలిపి కూడా పిచికారీ చేసుకోవచ్చు. వెద లేదా నాటిన పొలాలలో 25 రోజులకు మరియు 50 రోజులకు ఒకసారి పిచికారీ చేయడం వలన మంచి లాభాలను సాధించవచ్చునన్నారు.

## తీరంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

బాపట్ల,సెప్టెంబర్9,ప్రభాతవార్త: బాపట్ల సూర్యలంక సముద్రతీరంలో అలల తాకిడికి యుకుడు మృతిచెందిన సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ కి చేందిన విద్యార్థి సాయి గా పోలీసులు గుర్తించారు.స్థానికుల కథనం ప్రకారం హైదరాబాదు నుండి తీరంలో స్నానాలు ఆచరించడానికి వచ్చిన ముగ్గురు వ్యక్తులు అలల ఉధృతతకు



సముద్రంలోనికి కొట్టుకుపోయారు.పరిస్థితిని గమనించిన పోలీసులు త్వరిత గతినస్పందించి ముగ్గురిని కాపాడారు.అదే సమయంలో నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సాయి తన మిత్రులతో కలిసి సముద్రస్నానాలు అచరిస్తుండగా ముగ్గురు యువకులు తీరంలోకి కొట్టుకుపోతుండగా ఆ ముగ్గురిని పోలీస్ సిబ్బందితో కలిసి రక్షించబోయి చావును కొనితెచ్చుకున్నాడు. అలల తాకిడికి సాయి తీరంలో కొట్టుకుపోయాడు ఈ విషయాన్ని తెలుసుకున్నపోలీసులు సాయి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కొద్దిసేపటికి మృత్యువాత పడి సాయి మృతుదేహం తీరానికి కొట్టుకువచ్చింది.సాయి మృతి చెందడంతో స్నేహితులలో తీవ్ర విషాదం నెలకొంది. తీరంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సాయి వివరాలను సేకరించారు. విజయవాడ పట్టణానికి చెందిన సాయి నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ నందు మొదటి సంవత్సరం బీటెక్ విద్యను అభ్యసిస్తున్నాడు. తీరంలో స్థానాలు ఆచరించేవారు పటిష్ట భద్రతను పాటిస్తూ పోలీసులు, గజ ఈతగాళ్ల సూచించిన స్థాయిలో మాత్రమే స్నానాలు ఆచరించాలని పోలీసులు కోరుచున్నారు.ఈ మేరకు మృత దేహాన్నిపోస్టుమార్టమ్ నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

## 'రైతులను ఆదుకోవడంలో 'కూటమి' ప్రభుత్వం విఫలం'

బాపట్ల,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త: రైతు సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అద్యక్షులు మేరుగ నాగార్జున అన్నారు.రైతు సమస్యల పై వైసిపి ఇచ్చిన అన్నదాత పోరుకు భారీ స్పందన లబించింది.అన్నదాత పోరుకు రైతులు కదం తొక్కారు.ఎండను సైతం లేక్క చేయకుండా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అధిక సంఖ్యలో తరలివచ్చారు.స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ప్రారంబమైన అన్నదాత పోరు నిరసన ర్యాలీ జిబిసిరోడ్డు మీదుగా పాత బస్టాండ్,కొత్త బస్టాండ్ ,చీల్‌రో డ్డు మీదుగా కలెక్టర్ కార్యాలయ వరకు



సాగింది.ఈ ర్యాలీలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలిపారు.వైసిపి చేపట్టిన అన్నదాత పోరుకు అధిక సంఖ్యలో రైతులు చేరుకుంటారని గమనించిన పోలీసులు బారీగా మోహరించారు.డిఎస్పీ రామంజనేయులు,సిఐ రాంబాబు అధ్వర్యంలో పోలీసులు కలెక్టర్ కార్యాలయం చేరుకునే దారిలో మోహరించారు.నాయకులు కలెక్టర్ కార్యాలయానికి చేరుకోకుండా బారీ బారికేట్లు ఏర్పాటు చేసి ఆర్డీవో గ్లోరియాను బయటకు పిలిపించి వినతీ పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అద్యక్షులు మేరుగ నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం రైతుల ను పూర్తిగా విస్మరించిందన్నారు. పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించక పోగా కనీసంరైతులు పండించుకునేందుకు కూడాయూరియాను సరఫరా చేయలేని పరిస్థితిలో ఉందన్నారు.రైతు కన్నీరు కూటమి ప్రభుత్వానికి శాపంగా మారే రోజులు దగ్గర పడ్డాయన్నారు.రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు.రైతు సంక్షేమం వైసిపితోనే సాధ్యమన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసేందుకు చంద్రబాబు కుట్రచేస్తున్నారన్నారు.రైతు విత్తనం వేసిన దగ్గర నుంచి పంట విక్రయించే వరకు అన్ని విధాలుగా రైతులను ఆర్‌బికెలతో వైసిపి ప్రభుత్వం గతంలో సేవలు అందించారన్నారు.ఆర్‌బికెలు, సొసైటీలయూరియా విక్రయించాల్సిన ప్రభుత్వం బ్లాక్ మార్కెట్లో తరలించడం సరికాదన్నారు. 260ఉన్న యూరియా మార్కెట్లో 400 నుంచి 600 లకు విక్రయిస్తున్నారన్నారు.ప్రభుత్వం రూ.732కోట్లు భీమా చెల్లించి,నష్టపోయినరైతులను ఆదుకోవాలన్నారు.రైతులకు అండగా వైసిపి ప్రభుత్వం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో డిపిగా ఫోటోలు పెట్టవద్దు

తాడేపల్లి,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త : వాట్సాప్,టెలిగ్రామ్,ఇన్‌స్టాగ్రామ్,ఫేసుబుక్,ట్విట్టర్,స్నాప్ చాట్ వంటి సామాజిక మాధ్యమాల్లో యువతులు డిపిగా తమ ఫోటోలను పెట్టుకోవడం వలన సైబర్ నేరగాళ్ళు వాటితో డబ్బు కోసం బెదిరింపులు,లైంగిక వేధింపులకు పాల్పడవచ్చని కెఎల్‌యు ఎన్ఎస్ఎస్ విభాగం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి.ఉషారాణి సూచించారు.



మంగళవారం దుగ్గిరాల మండలంలోని తుమ్మపూడి గ్రామంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎంపిఎ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరగాళ్ళు ఎలాంటి నేరాలకు పాల్పడుతున్నారో వివరించడం జరిగింది. డిపిగా పెట్టుకున్న ఫోటోలను మార్ఫింగ్ చేసి లైంగిక వేధింపులు,డబ్బు కోసం బెదిరింపులకు పాల్పడుతున్నారని,అందువలన డిపిగా అక్షరాలు లేదా సీనరీ ఇమేజ్‌లను పెట్టుకోవాలని అవగాహన కల్పించినట్లు ఎంపిఎ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.ఇలాంటి బెదిరింపులకు,వేధింపులకు ఎవరైనా గురైతే భయపడకుండా తల్లిదండ్రుల సహాయంతో సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో లేదా ఆన్‌లైన్ ద్వారా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి మరియు మహిళలకు అత్యవసర సహాయం కోసం 181కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.సామాజిక మాధ్యమాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని,అపరిచితులకు సామాజిక మాధ్యమాల ఖాతా వివరాలు తెలియపరచవద్దని,అమ్మాయిలు అబ్బాయిలతో ఫోటోలు దిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని,ఆ ఫోటోలు ఎవరికి షేర్ చేసినా దుర్వినియోగానికి పాల్పడే ప్రమాదం లేకపోలేదని ఎంపిఎ ప్రొఫెసర్ డాక్టర్ డి.సురేంద్ర వివరించారు.ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్,వాలంటీర్లను యూనివర్శిటీ విసి డాక్టర్ జి.పార్ధసారధివర్మ,ప్రొవైస్ చాన్సలర్ డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎ న్.వెంకట్రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,సహాధ్యాపకులు డాక్టర్ హబీబుల్లాఖాన్,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంతిరెడ్డి తదితరులు అభినందించారు.

## వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా జస్ట్ బేక్



తాడేపల్లి,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త : మంగళగిరి నగర పరిధిలో జస్ట్ బేక్ అనే ఆధునిక బేకరీ షోరూమ్‌ను కొలపాటి శ్రీనివాసరెడ్డి,సతీమణి కనకదుర్గ మంగళవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వ్యాపార వర్గాలు,పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ప్రారంభోత్సవం సందర్భంగా ప్రొప్రైటర్ మధుసూదన్ రెడ్డి , జస్ట్ బేక్ బ్రాంచ్ పార్టనర్ మన్నెద్ది రాధాకృష్ణ,జస్ట్ బేక్ కంపెనీ బిజినెస్ హెడ్ తాడి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## బీచ్ పెస్టివల్‌ను విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

బాపట్ల,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త: సూర్యలంక బీచ్ లో ఈనెల 26, 27, 28 తేదీలలో జరగనున్న బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫెస్టివల్‌ను వేడుకగా



నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు..బీచ్ వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. సముద్ర తీరం ఇసుకలో రాళ్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బాపట్ల నుంచి సూర్యలంక బీచ్‌కు వచ్చే రహదారికి ఇరువైపులా ఉన్న చిల్లకంప చెట్లను తొలగించాలన్నారు. యంత్రాలతో వేగంగా జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా సంయుక్త కలెక్టర్ డి ఆర్ ఓ జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జిల్లా పర్యటన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త: జాతీయ అటవీ శాఖ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణ అటవీశాఖ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి కె. పవన్ కళ్యాణ్ ఈ నెల 11న బాపట్ల జిల్లా అడివిపాలెం పంచాయతీ పరిధిలో పర్యటించనున్నారని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే



వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ మంగళవారం పరిశీలించడం జరిగిందన్నారు. హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాన్ని, సూర్యలంక నుండి నగరవనానికి వచ్చే మార్గమధ్యంలో తాటి మొక్క నాటనున్న ప్రదేశాన్ని, నగరవనంలో అమరవీరులకు నివాళులు అర్పించనున్న స్థూప ఏర్పాటును, అమరవీరుల కుటుంబాలతో సమావేశం జరగనున్న ప్రదేశాలను పరిశీలించామన్నారు. అదేవిధంగా, సూర్యలంక నుండి నగరవనానికి వచ్చే మార్గంలో ట్రాఫిక్, భద్రతాపరమైన అంశాలపై సమగ్రంగా సమీక్షించి, తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ బాపట్ల జిల్లాలో తొలిసారి పర్యటించనున్న నేపథ్యంలో, పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు. జాతీయ అటవీ శాఖ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 11న బాపట్ల జిల్లా అడివిపాలెం పంచాయతీ పరిధిలో ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి ప్రజల్లో ప్రజాదరణ కలిగిన నాయకుడిగా ఉండటంతో భద్రతా దృష్ట్యా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డిఆర్‌ఓ గంగాధర్ గౌడ్, జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్, రెవెన్యూ, పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బత్తుల హరిదాసుకు పలువురి అభినందన

మంగళగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన బత్తుల హరిదాసును మంగళవారం మంగళగిరి పట్టణంలోని ఎమ్మెస్ఎస్ భవన్ టిడిపి కార్యాలయంలో, పద్మశాలియ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ నందం అబద్దయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్



శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హరిదాసుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య, జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ, "బత్తుల హరిదాసు అనుభవం, నిబద్ధత, ప్రజాసేవా భావం ఈ నియామకానికి దోహదపడింది. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఆయన కృషి చేస్తారని మాకు విశ్వాసం ఉంది" అని అన్నారు. టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడూ క్రమశిక్షణ, పనితీరు ఉన్న నాయకులను గుర్తించి బాధ్యతలు అప్పగిస్తుందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎర్రగుంట్ల భాగ్య రావు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, క్రోసూరి రాజశేఖర్,కట్టెపోగు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు

తెనాలి రూరల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: తెనాలి డివిజన్లో ఎరువుల కోసం రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పనులు ముమ్మురంగా సాగుతున్న ఈ సమయంలో, ఎరువులు సకాలంలో అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ అధికారులు యూరియా అందుబాటులో ఉందని చెప్తున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది.రూరల్ మండల గ్రామమైన కొలకలూరు లో మంగళవారం యూరియా కోసం రైతన్నలు ఎగబడ్డారు.గ్రామంలోని పంపిణీ కేంద్రం వద్దకు ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు చేతబట్టుకొని పంపిణీ కేంద్రము



వద్దకు చేరుకున్నారు. గ్రామంలోని కోఆపరేటివ్ సొసైటీ తోపాటు కొలకలూరు పరిధిలోని ఇతర సొసైటీల ద్వారా రైతులకు 6503.6 మెట్రిక్ టన్నుల యూరియా మంగళవారం ఒక్కరోజే పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సుధీర్ బాబు తెలియజేశారు. ప్రతి ఒక్క రైతుకు అవసరం మైన మేరకు ఎరువులు అందిస్తామని,ప్రభుత్వం వద్ద అందుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని వ్యవసాయ అధికారి తెలిపారు.

## తెనాలిలో ఆకస్మిక భారీ వర్షం: విద్యుత్ సరఫరాకు అంతరాయం



తెనాలిటౌన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: పట్టణంలో మంగళవారం ఆకస్మికంగా కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో విద్యుత్ కి అంతరాయం కలిగింది. ఉదయం నుంచి మండే ఎండతో ఉక్కిరిబిక్కిరైనా ప్రజలకు మధ్యాహ్నం కురిసిన వర్షం ఉపశమనం కలిగించింది. ఈదురు గాలులతో కూడిన వర్షానికి పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు విరిగిపడే అవకాశం ఉండటంతో అధికారులు ముందు జాగ్రత్తగా విద్యుత్ సరఫరా నిలిపివేశారు. భారీ వర్షం కారణంగా పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గత కొన్ని రోజులుగా మండుతున్న ఎండల కారణంగా,వృద్ధులు పిల్లలు ఉక్కిరి బిక్కిరి అవుతున్న వారికి ఈ వర్షం చాలా ఉపశమనం కలిగించింది.

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

కాకుమాను, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: మండల పరిధి కొమ్మూరు గ్రామంలోని మదర్సాలో ఖుద్దూస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి హైదరాబాద్,కారంచేడు వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు.వైద్య శిబిరాన్ని ముస్లిం మత గురువు అబ్దుల్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అంతే కాకుండా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతోమంది పేద విద్యార్థులతో పాటు ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటున్నామన్నారు.ఈ క్యాంపు లో 242 మందికి వైద్య పరీక్షలు



నిర్వహించగా, అందులో ఆపరేషన్ 84 మందికి,కంటి పొరలు 40 మందికి,కళ్లజోళ్లు 28 మందికి అవసరమని వైద్యులు ధృవీకరించారు.పై వారందరికీ ఉచిత చికిత్స చేయిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో కుద్దూస్ ఫౌండేషన్ చైర్మన్ అబ్దుల్ కుద్దూస్,ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి వైద్య సిబ్బంది,ముస్లిం లు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాలో 'కూటమి' ప్రభుత్వం విఫలం: మాజీ ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : రైతులకు యూరియా సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు అండగా నిలుస్తూ మంగళవారం తెనాలిలో అన్నదాత పోరు కార్యక్రమాన్ని వైసిపి నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవోస్తున్న రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, రైతు వెన్నుముక్క నిలబెట్టాలని రైతుకి కేరాఫ్ అడ్రస్ ఉండాలని రైతు భరోసా కేంద్రాలు తీసుకువచ్చిన వ్యక్తి జగన్ అన్నారు. రైతుల్లో చైతన్య వంతం తీసుకువచ్చి అన్ని రకాలుగా రైతులకు అండగా నిలబడ్డ వ్యక్తి జగన్ అన్నారు. రైతాంగం రోడ్ల





మీదకు వచ్చి అన్యాయం జరుగుతుందని మమ్మల్నీ అండగా నిలబడాలని కోరుతున్నామన్నారు. అకాల వర్షాల వల్ల మూడు పంటలు పోయి రైతాంగం నష్టాల్లో ఉంటే ఇప్పుడు యూరియా కూడా రైతులకు సకాలంలో సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. చంద్రబాబునాయుడు, లోకేష్ రాష్ట్రంలో ఉన్న వ్యవస్థని నాశనం చేస్తుంటే పవన్‌కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ వీరమల్లు సినిమా ప్రమోషన్లు చేస్తున్నారని, జగన్ రైతులని ఎలా ఆదుకున్నారు వాటికి కూటమి ప్రభుత్వం ఇన్వమేంట్ చేస్తే చాలన్నారు. మురళి మాట్లాడుతూ వేసుకున్న నాట్లు ఆకాల వర్షానికి నష్టం వాటిల్లిందని, రైతులకు యూరియా ఇచ్చినట్టు ప్రభుత్వం లేఖల్లో చూపటం విడ్డూరంగా ఉందన్నారు. కొండవీటి వాగు వల్ల పొన్నూరులో 30వేల ఎకరాల్లో నష్టం వాటిల్లిందని, నష్టపరిహారం 10వేలు యూరియా అందించాలని, రైతులకు యూరియా ఇవ్వని పక్షంలో నిరసనలు ఉధృతం చేస్తామన్నారు. వేమిరెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ పాలనలో రైతులు హాయిగా బతికారని, కూటమి ప్రభుత్వం రైతునిఅవమానిస్తున్నారన్నారు. రైతులు కంట తడిపెడితే రాష్ట్రానికి నష్టం, యూరియా ఇచ్చాము అంటున్నారు, ఎరువులు కోసం రైతులు ఎందుకు బారులు తీరారని, కూటమి ప్రభుత్వం ఎక్కిన దగ్గర నుంచి అతివృష్టి అనావృష్టి, రాష్ట్రాల్లో రైతుని పట్టించుకునే నాయకుడు కావాలన్నారు. శ్యామల మాట్లాడుతూ ఇటీవల ఏర్పడిన చంద్ర గ్రహణం మూడు గంటల్లో వీడినప్పటికీ ఏడాదిన్నర క్రితం రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణం ఇంకా విడిపోలేదని, మూడేళ్ళు ఆ గ్రహణం రాష్ట్రానికి ఉంటుందని, రైతుల కడుపు కొట్టి కూటమ నేతలు కడుపు నింపుకుంటున్నారని అన్నారు. రైతులను మనిషిగా కూడా ఈ ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. లక్ష్మీ పార్వతి మాట్లాడుతూ మన రాష్ట్రం నుంచి అత్యధికంగా పంటలు, ఇతర దేశాలకు వెళ్తాయి, రైతాంగం కోసం ప్రాజెక్టు, నీళ్ళు పెట్టబడులు, తీసుకురావాలనే ప్రభుత్వం రాష్ట్రానికి రాహువులాగా పట్టాడు సిగ్గుమాలిన ప్రభుత్వం యూరియా కోసం రైతులు అల్లాడిపోతుంటే పిట్ట కథలు చెబుతున్నారని విమర్శించారు. జగన్ ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా అండగా నిలబడ్డారని, రైతులకు వ్యతిరేక దుర్మార్గ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. ఇదిలా ఉండగా వేమూరు, చుండూరు ఓవోలు తెనాలి అగ్రికల్చర్ అధికారులకు సిఫారసు చేసి దళాలకు ఎరువులు భారీ స్థాయిలో ఇప్పించే ఏర్పాటు చేశారని తెనాలి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర మండలాల అధికారులకు తెనాలి మండల అధికారులకు రికమండేషన్ చేసి రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా దళారులకి యూరియా అందజేశారని రైతుల తీవ్రంగా ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, మంత్రులు జోక్యం చేసుకుని తెనాలి అగ్రికల్చరల్ అధికారులు చేస్తున్న తీరుపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. సకాలంలో ఎరువులు అందజేసి రైతులను కాపాడాలని కోరారు. తొలుత స్థానిక దేవిచౌక్ నుండి ఎడ్లబండ్లపై తెనాలి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త శివకుమార్ నేతృత్వంలో వైసిపి ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, లేళ్ళ అప్పిరెడ్డి, వైసిపి మహిళా నేతలు ఎన్.లక్ష్మీపార్వతి, యాంకర్ వ్యామల, పొన్నూరు, మంగళగిరి నియోజకవర్గం అంబటి మురళీకృష్ణ, డి.వేమారెడ్డిలు విశేష సంఖ్యలో వైసిపి శ్రేణులు, రైతన్నలు ప్రదర్శనగా సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకుని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార ్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల్లో కూడా ఎరువులు--మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి

కొల్లిపర,సెప్టెంబరు 8 ప్రభాతవార్త: రైతు సేవా కేంద్రాల్లో కూడా ఎరువులు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి



పేర్కొన్నారు.మంగళవారం మండల పరిధిలోని పిడపర్రులో వ్యవసాయాధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి ఖరీఫ్‌లో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తగిన జూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 113 టన్నుల యూరియా ఇప్పటి వరకు మండలంలోని రైతులకు అందించామన్నారు.రైతులకు అందుబాటులో యూరియా ఉందన్నారు.రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు యూరియా స్టాక్ ఇండెంట్‌ను పెట్టడం జరిగిందన్నారు.రైతులు ఎవరూ కూడా ఎరువులు లేవని కంగారు పడవలసిన అవసరం లేదన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు,అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

కొల్లిపర,సెప్టెంబరు 9 ప్రభాతవార్త: గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు,అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.తొలుత ప్రభుత్వ అధికారులతో శాఖలవారీగా సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ 15 వ ఆర్థిక సంఘ నిధులతో గ్రామాల్లో ప్రారంభించిన అభివృద్ధి పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.గ్రామాల్లో అంటువ్యాధులు ప్రభలకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ మహాత్మాగాంధీ



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా డొంకరోడ్ల అభివృద్ధికి రూ.3 కోట్లు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు.సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు,తహశీల్దార్ గుమ్మడి సిద్దార్ధ,పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి,డిప్యూటి ఎంపీడీవో భార్గవ్,మండల వ్యవసాయ ఆధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి,సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసమూర్తి,వివిధ శాఖాధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 'అన్నదాత పోరు' కు వైకాపా నేతల పయనం



కొల్లిపర,సెప్టెంబరు 9 ప్రభాతవార్త: అన్నదాత పోరు కార్యక్రమానికి మండలం నుండి వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళారు. మండలంలోని వివిధ గ్రామాలతోపాటు వల్లభాపురం నుండి వైసీపీ యువనేత వంగా సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు..వైసీపీ నాయకులు..కార్యకర్తలు భారీగా తరలి వెళ్ళారు.

## ఉనికి కోసమే వైకాపా రైతుపోరు: తెదేపా నేతల ఎద్దేవా

తెనాలిటౌన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త: ఉనికి కోసమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు పోరు కార్యక్రమం చేస్తుందని,ఒక్క రైతు కూడా లేకుండా రైతు పోరు కార్యక్రమం నిర్వహించిన ఘనత వైసీపీకే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎద్దేవా చేశారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి.ఖుద్దుస్ మాట్లాడుతూ, ఈరోజు వైసీపీ నాయకులు నిర్వహించిన రైతు పోరు కార్యక్రమంలో, ఒక్కరు కూడా రైతులు లేరని అందరూ ఆ పార్టీ



కార్యకర్తలు ఎక్కడెక్కడో నుండు డబ్బులు ఇచ్చి, పక్క నియోజకవర్గాల నుంచి మనుషుల్ని తీసుకువచ్చి నిర్వహించారని,వైసీపీ నాయకులకు నిజంగా రైతులపై చిత్తశుద్ధి ఉంటే, మార్కెట్ యార్డ్ గోదాములకి వెళ్లి,రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి,ఎరువుల నిల్వలు రైతులకు అందుబాటులో ఉన్నాయో లేదో పరీక్షించుకోవచ్చు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1071 టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉందని, ప్రభుత్వం సొసైటీల ద్వారా గ్రామాల్లో రైతులకు ఎరువులు పంపిణీ చేస్తుందన్నారు. ఏదేమైనా రైతులకు మేలు చేసేది రైతులకు అండగా నిలబడేది తెలుగుదేశం పార్టీ ఒక్కటేనన్నారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో కోనసీమలో రైతులు పంటలు వేయకుండా క్రాప్ హాలిడే ప్రకటించారని,దీనిపై వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. వైసిపి ప్రభుత్వం నిజంగా ప్రజలకు, రైతులకు మేలు చేసి ఉంటే వారికి 11 సీట్లు ఎందుకు ఇచ్చారో ఆలోచించుకోవాలన్నారు. ప్రజలకు,రైతులకు వీరిపట్ల ఉన్న వ్యతిరేకతకి అద్దం పడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు రైతు కూలీలకు అండగా నిలుస్తుందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్,అర్బన్ బ్యాంకు చైర్మన్ అభ్యర్థి మంగమూరి హరిప్రసాద్, మండల తెలుగు రైతు అధ్యక్షులు కావూరి చంద్రమోహన్,పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వసంతం అశోక్,ఇతర పార్టీ నాయకులు,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతికి కారణమైన ఆటో డ్రైవర్‌కు జైలు



అమరావతి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఋషికుమార్ అనే చిన్నారి మృతికి కారణమైన అప్పిఆటో డ్రైవర్ కు రెండవ అదనపు సివిల్ జడ్జి సుజన్‌కుమార్ ఏడాది పాటు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా, 338 సెక్షన్‌కు ఆరు నెలలు జైలు, రూ.1000లు జరిమానా విధించినట్లు సి.ఐ. అచ్చయ్య తెలియజేశారు. ఏపిపి ప్రసాద్ వాదనలు వినిపించారు. కానిస్టేబుల్ నాగరాజు సాక్షులను ప్రవేశపెట్టారు. 2018 నవంబర్ 28వ తేదీ రాత్రి అమరావతికి చెందిన కిరణ్ తన కుటుంబసభ్యులతో బైక్‌పై విజయవాడ నుండి అమరావతికి వస్తున్నారు. పెద్దమద్దూరు గ్రామ చప్టా వద్ద వారి బైక్‌ను ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి ఢీకొట్టాడు. ఈ సంఘటనలో కిరణ్‌కు, ఆయన భార్యకు తీవ్ర గాయాలు కాగా వారి కుమారుడు ఋషికుమార్ కనుమూశారు. దీనిపై అప్పటి ఎస్.ఐ. పి.అనీల్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

## వైకాపా నేతల 'అన్నదాత పోరుబాట' ఓ డ్రామా!: 'యాగంటి'

మాచర్ల, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: వైసీపీ పార్టీ చేసే అన్నదాత పోరుబాట డ్రామా అని రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క రైతు సోదరుడు నమ్మడు. యూరియా సమస్య దేశమంతా ఉందని తెదేపా సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. యూరియా కొరత ఉన్నా ఆ ప్రభావం పడకుండా సీఎం చంద్రబాబు పర్యవేక్షిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని మెప్పించి ఈ రోజు కూడా 50 వేల టన్నులు రాష్ట్రానికి కేటాయించినట్లు చంద్రబాబు వెల్లడించారు. ఢిల్లీలో యూరియా కొరత పేరు ఎత్తే దమ్ము లేక ఇక్కడ వీధి నాటకాలకు జగన్ తెరలేపారని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మి భయపడాల్సిన పని లేదని, యూరియా సరిపడా నిల్వ ఉన్నాయని యాగంటి తెలిపారు. 10 రోజుల్లో 23,592 మెగా టన్నుల యూరియా వస్తోందన్న అధికరులు, యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి సీఎం చంద్రబాబు నడ్డాతో మాట్లాడారు. కాకినాడకు వచ్చే నౌకలో ఏడు రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు. చంద్రబాబు విజ్ఞప్తికి సానుకూలంగా కేంద్ర మంత్రి నడ్డా స్పందించారు. కాబట్టి రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. రైతులు దగ్గరలోని రైతు భరోసా కేంద్రాల్లో , సొసైటీ ఆఫీసుల్లో డీసీఎంఎస్ కేంద్రాల్లో మందుకట్టలు అందుబాటులో ఉంటాయని యాగంటి తెలిపారు. కార్యక్రమంలో శ్యామరాజుపురం గ్రామ సర్పంచ్ తాటి రామారావు, గోలి వెంకటేశ్వర్లు, ఎస్సీ నాయకుడు రమేష్, తిక్కా కొండలు, దుర్భాకుల ప్రసాద్‌రావు, కృష్ణ, రఫి తదితరులు పాల్గొన్నారు.



## బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తూ రైతులను దగా చేస్తున్న 'కూటమి' ప్రభుత్వం: పీఆర్కే

మాచర్ల, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: రైతులకు అందాల్సిన ఎరువులను ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి బ్లాక్ మార్కెట్ ద్వారా కూటమి ప్రభుత్వం రూ.250 కోట్లు నుంచి రూ.300 కోట్లు స్కామ్ చేసి రైతులను దగా చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దెయ్యబట్టారు. మంగళవారం మాచర్లలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను ప్రభుత్వ ఆధీనంలోని మార్క్ ఫెడ్‌కు 50 శాతం కేటాయించి ఎరువులను ప్రభుత్వ ఆధీనంలోని మార్క్ ఫెడ్‌కు 50 శాతం కేటాయించి మార్కెట్ యార్డుల ద్వారా పీఏసీఎస్, పీఎఫ్ఓల నుంచి రైతులకు పంపిణీ చేస్తారు. 50 శాతం ప్రైవేటు దుకాణాలకు కేటాయించి రైతులకు అందిస్తారు. మార్క్‌ఫెడ్‌కు కేటాయించిన 50 శాతం నుంచి కోత విధించి ప్రైవేటు దుకాణాలకు కేటాయించారు. రూ.270 ఉన్న యూరియా బస్తాను రూ.450 నుంచి రూ.600 కు అమ్ముతూ రైతుల ముక్కుపిండి వసూలు చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి ద్వారా రూ.7802 కోట్లు ఖర్చు చేసి రైతులకు అండగా నిలిస్తే కూటమి ప్రభుత్వం దానికి మంగళం పాడిందన్నారు. రైతులకు చేదోడుగా నిలిచే ఆర్బీకే వ్యవస్థను నాశనం చేశారన్నారు. ఉచిత పంట భీమాకు పాతర వేశారు. పంట సీజన్ అయిపోయాక, నష్టపోయిన పంటకు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ, తరవాత వేసే పంటకు ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్సును ధ్వంసం చేశారన్నారు. రైతులకు సున్న వడ్డీ పథకాన్ని, రైతు భరోసాను ఎత్తివేసి అన్నదాత సుఖీభవ పేరుతో ఏటా రూ.20 వేలు ఇస్తామని మామీ ఇచ్చి రెండు సంవత్సరాలకు కలిపి ఇవ్వాల్సిన రూ.40 వేలు బదులు రైతుల ఖాతాలో రూ.5 వేలు వేసి దగా చేశారు. చంద్రబాబుకు ఓటు వేస్తే భవిష్యత్తుకు గ్యారెంటీ అని నమ్మబలికి గెలిచాక సీఎం చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఇద్దరూ ఎరువుల కొరత లేదు, గతంలోట కంటే ఇప్పుడు ఎక్కువే ఇచ్చామని బుకాయిస్తూ రైతులకు యూరియా బస్తాలు కూడా అందించకుండా మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.



## యూరియా అవసరమైన మేరకే వినియోగించాలి: ఏఒ పాపకుమారి

మాచర్ల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: రైతులు యూరియాను అవసరమైన మేరకే వినియోగించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.పాపకుమారి అన్నారు. మాచర్ల మండలం మాచర్ల, కంభంపాడు గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా ఔట్ రీచ్ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలో మూడు దశల్లో విడివిడిగా యూరియా వాడుకోవాలని సూచించారు. ఎక్కడైనా యూరియా కృతిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నానో యూరియా, నానో డీఏపీ వాడితే మొక్కలకు అధిక మోతాదులో పోషకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో మాచర్ల వ్యవసాయ విస్తరణాధికారి ఎం.మార్కండేయులు, రైతుసేవా కేంద్రాల సిబ్బంది అంజి నాయక్, చౌదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జగన్, గోపీ కృష్ణ, మాచర్ల, కంభంపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే 'కాసు' జన్మదిన వేడుకలు

గురజాల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్తః గురజాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం గురజాల పట్టణంలో ఘనంగా నిర్వహిచారు. వైసీపీ బూత్ కమిటి ప్రధాన కార్యదర్శి కర్రా చిన కోటేశ్వరరావు ఆధ్వర్యాన ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా వైసీపీ గురజాల నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు చల్లా రామిరెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. గురజాల నియోజకవర్గంలో కాసు చేసిన అభివృద్ధిని కొనియాడారు. కర్రా బ్రదర్స్ దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ పీర్ అహ్మద్, కలివెల ప్రభుదాసు, కొడిదేటి శ్యామలరావు, కోటా చందు, కిన్నెర మోహన్ గాంధీ, పేరెల్లి పిచ్చయ్య, మస్తాన్, కర్రా ప్రవీణ్‌కాంత్, తగరం సైదులు, చాగంటి పుల్లారావు, కలకండ సంపత్ తదితరులు పాల్గొన్నారు.





## బ్లాక్ మార్కెట్‌లో యూరియా అమ్మకాలు: వైసీపీ పరిశీలకుడు గౌతమ్‌రెడ్డి ధ్వజం

### గురజాలలో అన్నదాత కోసం 'పోరు బాట'

గురజాల, సెప్టెంబరు 9, ప్రభాతవార్తః కూటమి ప్రభుత్వంలో బ్లాక్ మార్కెట్‌లో యూరియా అమ్మకాలు జరుపుతున్నారని వైసీపీ నరసరావుపేట పార్లమెంటరీ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్సీ పూనూరు గౌతమ్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం గురజాల పట్టణంలో వైసీపీ ఆధ్వర్యాన నిర్వహించిన అన్నదాత – పోరుబాటలో ఆయన పాల్గొన్నారు. పోలీసు ఆంక్షలు ఉన్నప్పటికీ వైసీపీ నేతలు, కార్యకర్తలు వందలాదిగా రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆంక్షలు విధించడంతో కొందరు నేతలను మాత్రమే కార్యాలయంలోకి అనుమతించారు. ఏవో సుజాతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్డీవోకు వినతిపత్రం అందించాలన్నా పోరాటం చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రైతాంగం పేరుతో రాజకీయం చేస్తే కూటమి ప్రభుత్వం కూలడం ఖాయమన్నారు. అనంతరం డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత కొమ్మినేని వెంకటేశ్వర్లు (కెవి), మండల అధ్యక్షుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (బుజ్జి), పట్టణ అధ్యక్షుడు కె అన్నారావు, ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, నగర పంచాయతీ మాజీ ఛైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ కలకండ ఆంధ్రయ్య, అమరారెడ్డి, కొమ్మినేని రవిశంకర్‌రావు, బొమ్మిన అల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





# పల్నాడు జిల్లా వార్త



## నరసరావుపేటను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మారుస్తున్నాం : ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ'

నరసరావుపేట, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : జిల్లా కేంద్రమైన నరసరావుపేటను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మారుస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని 12వ వార్డు పరిధిలోని కంభంపాలెంతో పాటు ప్రధాన వీధుల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది, పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్, క్రాంతికుమార్‌లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. వీధులను శుభ్రం చేశారు. డ్రైన్లలో సిల్ట్ తొలగించారు. పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. స్వచ్ఛమైన పరిసరాలతో ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. అంటువ్యాధులు ప్రభలుతున్న ప్రస్తుత తరుణంలో పరిశుభ్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సూచించారు.



## ఘనంగా ఫిజియోథెరపీ డే

నరసరావుపేట, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : ఎస్ఎస్ఎన్ నర్సింగ్ కళాశాలలో మంగళవారం ఫిజియోథెరపి డే వేడుకలను నిర్వహించారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, డాక్టర్ అభిషేక్ పాల్గొని మాట్లాడారు. ఫిజియోథెరపి విద్యార్థులకు భవిష్యత్తులో ఉండే ఉపాధి అవకాశాలను వారు వివరించారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పటల్స్‌లో మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఫిజియోథెరపి ప్రాముఖ్యతను తెలియజేశారు. ఎక్సైజ్, హీట్, కోల్డ్, ఎలక్ట్రో థెరపి గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుధీర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాససాయి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రేణుకాదేవి, నీలిపీటర్ తదితరులు పాల్గొన్నారు.



## 'జనసేన'లో ప్రతి కార్యకర్తకు గుర్తింపు : సయ్యద్ జిలానీ



నరసరావుపేట, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : జనసేన పార్టీలో ప్రతి కార్యకర్త కష్టానికి తగిన గుర్తింపు ఉంటుందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన వీరవల్లి వంశీకి సయ్యద్ జిలానీతో పాటు పట్టణ అధ్యక్షులు జి.వి.ఎస్.ప్రసాద్, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ మాట్లాడుతూ పల్నాడు జిల్లా నుండి మొట్టమొదటిసారిగా కార్పోరేషన్ డైరెక్టర్ పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. దీంతో పాటు పల్నాడు జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో నామినేటెడ్ పోస్టులు నాయకులు, కార్యకర్తలకు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తల సేవలకు ఈ గుర్తింపు లభించిందని తెలిపారు. డైరెక్టర్ వీరవల్లి వంశీ మాట్లాడుతూ తనకు కార్పోరేషన్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు, ప్రోత్సహించిన సయ్యద్ జిలానీకి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్జీవోలు భాగస్వాములు కావాలి : జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్

రొంపిచర్ల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్జీవోలు భాగస్వాములు కావాలని జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శివరాంప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయానికి విచ్చేసిన ఆయనను జిల్లా భద్రతా కమిటీ సభ్యులు ఆర్.కె.దుర్గపద్మజా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి సూచనలు చేశారు. హెల్మెట్ లేకుండా వాహనాలను నడపవద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి సంజీవ్‌కుమార్, ఎంవిఐ శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే



రొంపిచర్ల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు నాయనమ్మ, తాతయ్యల వేషధారణలో పాల్గొని ర్యాంప్ వాక్ చేశారు. ఆట పాటల్లో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. ఛైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాశరావు, డైరెక్టర్ నాగోతు సబిత, ప్రిన్సిపాల్ రేఖ కార్యక్రమంలో పాల్గొని బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కుటుంబాల సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.

## ట్రాన్స్‌జెండర్స్ కోసం పరీక్షలు

నకరికల్లు, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలోని ట్రాన్స్‌జెండర్స్ కోసం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతులశాఖ అధికారి మంగళవారం తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. 21 సెంచరీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ఆప్టిట్యూడ్ లాజికల్ రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ కరెంట్ అఫైర్స్, బేసిక్ కంప్యూటర్ ప్రవీణ్యం, సాఫ్ట్‌స్కిల్స్ తదితర అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంగ్లీష్ మరియు తెలుగు ప్రాథమిక పఠనం, రచన నైపుణ్యాలు బోధించడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత ఇంటర్వ్యూలు డాక్యుమెంట్ వెరిఫికేషన్ ద్వారా చేసే ఎంపికల అవకాశాన్ని జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విభిన్న ప్రతిభావంతులశాఖ అధికారి తెలియజేశారు.

## జాతీయ కరాటే పోటీల్లో కెరిడ్జ్ విద్యార్థుల ప్రతిభ

నకరికల్లు, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : జాతీయస్థాయి కరాటే పోటీలలో కెరిడ్జ్ విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. పల్నాడు జిల్లా దాచేపల్లి నందు జాతీయస్థాయి కరాటే పోటీలు ఈ నెల 7వతేదీన జరిగాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభను కెరిడ్జ్ విద్యార్థులు ప్రదర్శించి గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌ను రక్షిత, టూవిన్, డి.ఆనంద్, మోహిత్‌సాయిచరణ్, మనోజ్ఞరెడ్డి, తేజా యోగానంద్, శ్రేష్ఠ నిహాస్వి కైవసం చేసుకున్నారు. ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ బర్నబాస్, క్యాంపస్ ఇన్‌ఛార్జి కోట బాపూజీలు విద్యార్థులతో పాటు కోచ్ శివకృష్ణ, సునీతవాణిలను అభినందించారు.

## వ్యక్తిగతంగా హెచ్ఐవి స్థితిని అంచనావేసే క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ

నరసరావుపేట క్రైం, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : వ్యక్తిగతంగా హెచ్ఐవి స్థితిని అంచనావేసే క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణను మంగళవారం నిర్వహించారు. స్టిక్కర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి ఆవిష్కరించి మాట్లాడారు. ఆగస్టు 12 నుండి అక్టోబర్ 12 వరకు ఇంటెన్సీఫైడ్ఐఈసి క్యాంపెయిన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కొరకు రిస్క్ ఇన్ మినిట్స్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరించామని తెలిపారు. స్టిక్కర్ ఆన్ చేయగానే 14 ప్రశ్నలు వస్తాయని, వీటి ద్వారా జబ్బు అంచనా వేయవచ్చన్నారు. డాక్టర్ మురళీకృష్ణ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది, కౌన్సిలర్ జ్యోతి, లింక్ వర్కర్స్ జోనల్ సూపర్‌వైజర్ విశ్వేశ్వరరావు, కౌన్సిలర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పోషకాహారం పంపిణీ



అమరావతి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : ఈసృష్టిలో మాతృత్వానికి మించిన మాధుర్యం మరొకటి లేదని అలాంటి మాతృమూర్తులైన గర్భిణీలకు ప్రతి నెల 9వతేదీన పోషకాహారాన్ని పంపిణీ చేస్తున్నామని జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్ళూరి సాంబశివరావు అన్నారు. మండల టిడిపి నాయకులు అమరావతికి చెందిన పోలిశెట్టి సాయిబాబు, సుశీల కుటుంబసభ్యుల సహకారంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వివిధ వైద్య పరీక్షల నిమితనతం ఆసుపత్రికి వచ్చినటువంటి గర్భిణీలకు పంపిణీ చేశారు. సాయిబాబు మాట్లాడుతూ గర్భిణీలకు పోషకాహారం అందించడం తమ కుటుంబానికి ఎంతో తృప్తినిచ్చిందన్నారు. జనచైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనీల్‌కుమార్ మాట్లాడుతూ గర్భం దాల్చిన నాటి నుండి డెలివరీ అయ్యే వరకు వైద్యుల సూచనలు పాటించాలన్నారు. పోలిశెట్టి వెంకటేశ్వరరావు, కవిత, వెంకట అభిరామ్, కోలా వెంకటేశ్వరరావు, కోల మల్లి, మల్లెల శివశంకర్, కుంచాల వెంకట్రావు, ఎస్.బి.కానిస్టేబుల్ సుబ్బరాయుడు, కోలా సాంబయ్య, తోట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా,విద్యార్థులకు పుస్తకాలు,స్టేషనరీ అందజేత



ఈపూరు,సెప్టెంబర్9,ప్రభాతవార్త: రోటరీక్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు గాండ్ల నాగేంద్రుడు తన తల్లిదండ్రుల జా ్ఞపకార్థం మండలంలోని కొచ్చెర్ల ప్రాథమిక పాఠశాలకు బీరువా అలాగే బోడేపూడివారిపాలెం ఆర్‌సిఎం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు గాండ్ల నాగేంద్రుడు ఆయన సతీమణి లక్ష్మి సామ్రాజ్యం, క్లబ్ జిల్లా ముఖ్యులు అలా శ్రీనివాసరావు,ముత్తినేని గిరిబాబు,మాజీ అధ్యక్ష,కార్యదర్శులు గుమ్మా శ్రీకాంత్‌రెడ్డి,గుత్తా గురునాథం,అడ్మినిస్ట్రేటర్ కూచి రామాంజనేయులు,ఫౌండేషన్ డైరెక ్టర్ షేక్ మస్తాన్,సభ్యులు దావులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన



నూజెండ్ల,సెప్టెంబర్9,ప్రభాతవార్త: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఐనవోలు,పెద్దారం గ్రామాల్లోని రైతులకు పొగాకు ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం,పంట మార్పిడిపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.. కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి ఆంజనేయులునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని రైతులు పొగాకు పంటను వదిలి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలన్నారు. పొగాకు పంట వల్ల గడిచిన కాలంలో ఎదుర్కొంటున్న మార్కెట్ సమస్యలు,ఆరోగ్య సమస్యలు,పర్యావరణ సమస్యలు వివరించారు. ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలు తెలియజేశారు. అనంతరం యూరియా వాడకంపై అవగాహన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు ఇంటర్వ్యూలు



వినుకొండ,సెప్టెంబర్9,ప్రభాతవార్త: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజి నందు ఎకనామిక్స్,కంప్యూటర్ సైన్స్,ఫిజికల్ డైరెక్టర్ గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకుల నియామానికి ఈ నెల 15వ తేది ఇంటరూ ్యలు నిర్వహించబడుతుందని కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) నందు 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థులు హాజరుకావచ్చన్నారు. నెట్,సెట్,పిహెచ్‌డి వారికి అధిక ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.


## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి : ఎమ్మెల్యే 'కన్నా'




సత్తెనపల్లి, సెప్టెంబరు 9. ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో రూరల్, మండల అనుబంధ కమిటీల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దార్శనికుడని, విజన్ ఉన్న లీడర్ అని తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తెలియజేయాలన్నారు. పార్టీ పదవులు ఉన్న ప్రతి ఒక్కరూ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో సంఘటితంగా ముందుకు పోవాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.

## యూరియాను సకాలంలో అందించారని పంట పొలంలో పార్టీ జెండా ఆవిష్కరణ

సత్తెనపల్లి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త : సకాలంలో రైతులకు యూరియా అందించారని, ఆనందాన్ని తెలియజేస్తూ బొల్లవరం అడ్డరోడ్డు వద్ద తన పంట పొలంలో ఓ రైతు పార్టీ కూటమి పార్టీల జెండాలను ఎగురవేశారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ నాయకత్వంలో నియోజకవర్గంలో ఎక్కడా యూరియా కొరత లేదన్నారు. సకాలంలో సరిపడ యూరియాను రైతులందరికీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అందించారన్నారు. తమ అభిమానాన్ని రైతు పార్టీ జెండాలను పొలంలో ఎగురవేసి చాటిచెప్పారు.



## తోట సురేష్‌కు నివాళులర్పించిన డాక్టర్ 'గజ్జల'



సత్తెనపల్లి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త : పట్టణ 17వ వార్డుకు చెందిన వైకాపా కార్యకర్త తోట సురేష్ అనారోగ్యంతో మంగళవారం కనుమూశారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి సురేష్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సురేష్ మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. డాక్టర్ సుధీర్‌భార్గవ్‌రెడ్డి వెంట నాయకులు అచ్యుత శివప్రసాద్, సహారా మౌలాలి, యాసారపు బాబు, వి.నరసింహారావు, ప్రసాద్‌బాబు, సాయి ఉన్నారు.

## 'అన్నదాత పోరు' కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ 'గజ్జల'



సత్తెనపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : పట్టణంలోని మంగళవారం నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావులుపాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రెడ్‌బుక్ పాలన పక్కనపెట్టి రైతులకు అందాల్సిన ఎరువులు, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. గత వైకాపా పాలనలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆర్‌బికేల ద్వారా సకాలంలో ఎరువులను అందించినట్లు గుర్తు చేశారు. అదే విధంగా రైతులకు తమ హయాంలో ఎప్పుడూ రాజకీయాలు అంటగట్టి వెత్యాసం చూపలేదని డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావులు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌలు రైతు కోటేశ్వరరావుకు నివాళులర్పించిన కౌలు రైతు సంఘం నాయకులు



సత్తెనపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో బలవన్మరణానికి పాల్పడిన కౌలు రైతు యర్రంశెట్టి కోటేశ్వరరావుకు మంగళ వారం కౌలు రైతు సంఘం నాయకులు వై.రాధాకృష్ణ, జిల్లా నాయకులు పెండ్యాల మహేష్, గుంటుపల్లి బాలకృష్ణ, జాలయ్య, కందిమళ్ళ సాంబశివరావులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాధాకృష్ణకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. అప్పులు భారంగా ఉన్నాయని కొస్టంలో ఉరి వేసుకొని చనిపోయాడని తెలిపారు.

## కలెక్టర్ ఆదేశాలతో అక్రమంగా తరలుతున్న యూరియా పట్టివేత

నకరికల్లు, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాల మేరకు తెలంగాణకు అక్రమంగా తరలివెళ్తున్న యూరియాను అధికారులు పట్టుకున్నారు. తహశీల్దార్ పుల్లారావు, ఎస్.ఐ. సురేష్ తదితరులు ప్రత్యేక టీంగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. నకరికల్లు, త్రిపురాపురం గ్రామాల మధ్య ఉన్న జాతీయ రహదారిపై కుంకలగుంట గ్రామం నుండి 20 బస్తాల యూరియాను ఆటోలో తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. రమావత్ లచ్చు, ఇస్లావత్ వెంకట్రావులపై క్రిమినల్ కేసు నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## ఎరువులపై రైతులకు అవగాహన కార్యక్రమం



పెదకూరపాడు, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : మండలంలోని బలుసుపాడు, జలాలపురం, కంభంపాడు గ్రామాలలో యూరియా లభ్యతపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం మండల ప్రత్యేక అధికారి మహబూబ్‌సుభాని ఆధ్వర్యంలో నిర్వహించారు. సదస్సులో తహశీల్దార్ ధనలక్ష్మి మాట్లాడుతూ రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందవద్దన్నారు. పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్, మొబైల్ నెంబర్‌తో రైతు సేవా కేంద్రానికి రావాలన్నారు. వ్యవసాయ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అధికారులు ఎన్.సోమయాజులు, రైతులు పాల్గొన్నారు.

MN 9 GNT F_10-9Pg5 GNT-f.qxd 9/10/2025 1:14 AM Page 1



# నిషేధం ఎత్తివేసినా ఆగని నిరసనలు

## నేపాల్ మొత్తం ఉద్రిక్తం.. మాజీ ప్రధానులు, మంత్రుల ఇళ్లపై రాళ్ల దాడులు.. నిషేధాజ్ఞలు లెక్కచేయని ఆందోళనకారులు



**కఠ్మాండు, సెప్టెంబరు 9:** సామాజిక మాధ్యమాలపై నిషేధం ఎత్తివేసినా నేపాల్‌లో ఆందోళనలు సద్దుమణగలేదు. ప్రధాని పదవికి కెపి శర్మ ఓలి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలకు దిగారు. అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలంటూ కఠ్మాండు సహా పలు జిల్లాల్లో యువత ముఖ్యంగా విద్యార్థులు నిరసన చేపట్టారు. ప్రజలు గుమిగూడకూడదని ఆంక్షలున్నా లెక్కచేయకుండా ఆందోళన చేపట్టారు. మాజీ ప్రధానులు, మంత్రుల ఇళ్లపై రాళ్ల దాడులు జరిగాయి. నేపాల్‌లో వరుసగా రెండో రోజూ ఆందోళనలు కొనసాగుతున్నాయి. సోమవారం జరిగిన హింసాత్మక ఆందోళనల తర్వాత ప్రభుత్వం సామాజిక మాధ్యమాలపై నిషేధం ఎత్తివేసినప్పటికీ యువత మంగళవారం నిరసనలు చేపట్టారు. నేపాల్‌రాజధాని కఠ్మాండులోని కాలంకి, బనేశ్వర్, లలిత్‌పూర్ జిల్లాలోని చపాగౌన్‌టెచోలో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. సోమవారం నిరసనల తర్వాత కఠ్మాండులో నిరవధిక కర్ఫ్యూవిధించారు. ప్రజలు గుమిగూడకుండా నిషేధం విధించారు. నిషేధాజ్ఞలు బేఖాతరు చేస్తూ యువత ముఖ్యంగా విద్యార్థులు మళ్లీ భద్రతా దళాలతో ఘర్షణకు దిగుతున్నారు. విద్యార్థులను చంపవద్దంటూ నినాదాలు చేస్తున్నారు. ప్రధాని కెపి శర్మ ఓలి రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతి పరులైన నాయకులపై చర్యలు తీసుకోవాలని పట్టుబడుతున్నారు. కాలంకి ప్రాంతంలో టైర్లు తగలబెట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధానిని దొంగగాపేర్కొంటూ కెపి శర్మ దేశాన్ని వదిలిపోవాలని డిమాండ్ చేస్తున్నారు. లలిత్‌పూర్‌లో నేపాల్ కమ్యూనికేషన్ల మంత్రి పృథ్వీ సుబ్బా గురుంగ్ నివాసంపై రాళ్ల దాడిచేశారు. నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై నిషేధానికి గురుంగే ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఇంటిపై దాడి జరిగింది.

**మాజీ ప్రధానుల ఇళ్లు ధ్వంసం**

లలిత్‌పూర్‌లో ఉన్న మాజీ ప్రధానమంత్రి పుష్ప కమల్ దహల్ ప్రచండనివాసాన్ని సైతం నిరసనకారులు ధ్వంసంచేశారు. కఠ్మాండులోని బుదానిల్‌కాంత ప్రాంతంలో ఉన్న మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా నివాసం ఎదుట విద్యార్థులు నిరసన ప్రదర్శన చేశారు. వరుసగా రెండోరోజూ ఆందోళనలు కొనసాగుతున్న వేళ నేపాల్ వ్యవసాయశాఖమంత్రి రామ్‌నాథ్ అధికారి తనపదవికి రాజీనామా చేశారు. సోమవారం నిరసనకారులపట్ల ప్రభుత్వం అనుసరించిన తీరును ఆయన ఖండించారు. ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం వల్ల 19 మంది ప్రాణాలు కోల్పోయారని ఆయనతెలిపారు. ఇప్పటికే ఘర్షణలకు బాధ్యత వహిస్తూ నేపాల్ హోంమంత్రి రమేష్ లేఖక్ రాజీనామా చేశారు. భద్రతా బలగాలతో యువత మళ్లీ ఘర్షణకు దిగడంతో ఉదయం 8 గంటల 30 నిమిషాల నుంచి కాఠ్‌మాండూ, భక్తాపూర్, లలిత్‌పూర్ తదితర జిల్లాల్లో నిరవధిక కర్ఫ్యూ విధించారు. కాఠ్‌మాండూలో సైన్యం పహారా కాస్తోంది. అయినప్పటికీ నిరసనకారులు ఏమాత్రం తగ్గడంలేదు.

సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించడంపై నేపాల్‌లో సోమవారం యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నేపాలీ యువత కఠ్‌మాండులో నిరసనకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో కొందరు నిరసనకారులు పార్లమెంటు ఆవరణలోకి చొచ్చుకెళ్లడంతో పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించారు. ఈ ఘటనలో 19 మంది మృతి చెందగా 300 మందికి పైగా గాయపడ్డారు. మరోవైపు, ఆందోళనల్లో పలువురు మరణించడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. సామాజిక మాధ్యమాలపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆందోళనల్లో మరణించిన వారికి పరిహారం చెల్లిస్తామని నేపాల్ ప్రధాని కెపి శర్మ వెల్లడించారు. గాయపడిన వారికి ఉచితంగా చికిత్స అందిస్తామని పేర్కొన్నారు.

## ఆర్థికమంత్రిని వెంటాడి కొట్టిన ఆందోళనకారులు

**కఠ్మాండు, సెప్టెంబరు 9:** నేపాల్‌లో అవినీతిపై కదం తొక్కిన నేపాల్ యువత. మంత్రులు, అధికార పార్టీకి చెందిన నేతలే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నారు. రాజధాని కఠ్మాండు, ఇతర ప్రధాన నగరాల్లోని మంత్రుల నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పు పెడుతున్నారు. తాజాగా ఆ దేశ ఆర్థిక మంత్రి, డిప్యూటీ ప్రధాని బిష్ణు ప్రసాద్ పౌడేల్‌పై ఆందోళనకారులు దాడికి పాల్పడ్డారు. కాలితో తన్ని, వీధుల్లో పరిగెత్తించి మరీ కొట్టారు. ప్రాణ భయంతో పారిపోయేందుకు ప్రయత్నించిన అతడిని వెంబడించి మరీ చితకబాదారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. మరోవైపు భక్తపూర్‌లోని ప్రధాని కెపి శర్మ ఓలి ప్రైవేట్ నివాసంపై దాడి చేసిన నిరసనకారులు దానికి నిప్పు పెట్టారు. అనంతరం డ్యాన్స్ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం వైరల్ అవుతోంది. యువత ఆందోళనలతో రాకీయ సంక్షోభం తలెత్తింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చెలరేగడంతో నేపాలీ ప్రధాని ఈ మధ్యాహ్నం తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దేశంలో జరుగుతున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో సైన్యం సూచన మేరకు ఆయన ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. ఆయన దేశం విడిచి వెళ్లే పరిస్థితి ఏర్పడింది.




## నేపాల్‌కు విమానసర్వీసులు నిలిపివేత

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 9:** నేపాల్‌రాజధాని ఖాట్మండూలో చెలరేగిన తీవ్ర అల్లర్ల కారణంగా విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భద్రతా కారణాల దృష్ట్యా అక్కడి త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అధికారులు మూసివేశారు. దీంతో ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ఖాట్మండూకు తమ సర్వీసులన్నింటినీ తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. పలు ఇతర అంతర్జాతీయ విమానాలను ఉత్తరప్రదేశ్‌లోని లక్నో విమానాశ్రయానికి మళ్లించారు. ఈ పరిణామాలపై ఇండిగో ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఖాట్మండూ విమానాశ్రయం మూసివేత కారణంగా, మా విమాన సర్వీసులను రద్దు చేశాం. ప్రయాణికులు ఎదుర్కొన్న అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపింది.

## ప్రతి విద్యార్థికి చదవడం-రాయడం నేర్పాలి



పొన్నూరు, సెప్టెంబరు 9,ప్రభాతవార్త: ప్రతి విద్యార్థికి చదవడం-వ్రాయడం నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మండల విద్యాశాఖాధికారి డి.రాజు ఆదేశించారు. పట్టణంలోని నేతాజీనగర్ మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను, వారి హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందజేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్‌లకు సంబంధించిన రిజిష్టర్‌ను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి నివేదిక కార్డులను చూశారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులచేత చదివించడం, వ్రాయించడం వంటి కార్యక్రమాలు చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సంబంధించిన నివేదికలను ఎంఈఓకు వివరించారు.

## 'అన్నదాత పోరు'కు తరలివెళ్లిన నేతలు



పొన్నూరు, సెప్టెంబరు 9,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ఎంపిపిలు, జడ్పీటీసీలు, ఎంపిటీసిలు, సర్పంచ్‌లు, మాజీ ఎంపిపిలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపిటీసిలు, వివిధ విభాగాల నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని పార్టీ ఇన్‌చార్జిలు ఈ కార్యక్రమానికి తరలి వెళ్లాలని పార్టీ అధిష్టానం చెప్పడంతో తెనాలి డివిజన్ పరిధిలోని పార్టీ ఇన్‌చార్జిలు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలను మోహరింపచేశారు. పోలీసులు ఒకవైపు అనుమతులు లేవని, కార్యక్రమానికి హాజరు కావద్దని ముందస్తు ఇన్‌చార్జిలకు నోటీసులను అందజేశారు. అయినప్పటికీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తెనాలి డివిజన్ మొత్తం మీద పొన్నూరు నియోజకవర్గం నుంచే పెద్ద ఎత్తున తరలి వెళ్లినట్లు తెలిసింది. పోలీసులు అడ్డుకొంటారేమోనన్న ముందస్తు సమాచారంతో ఎవరికి వారు మోటారు సైకిళ్ళుపై భారీగా తరలి వెళ్ళినట్లు సమాచారం. నాయకులు షేక్ నాజర్, ఆకుల వెంకటేశ్వరరావు, రుద్రపాటి ఆదిశేషు, అంబటి వెంకటేశ్వరరావు, గేరా సంజీవ్, బోయిన శివనాగరాజు, ఎండేటి వెంకటసుబ్బయ్య, రమేష్ తదితరులున్నారు.



## భారత సంతతి ప్రజలపై ఆసీస్ సెనేటర్ ఫైర్

### తక్షణమే క్షమాపణలు చెప్పాలని ప్రధాని సీరియస్

**కాన్‌బెర్రా, సెప్టెంబరు 9:** ఆస్ట్రేలియాలో భారత సంతతి ప్రజలను కించపరిచేలావ్యాఖ్యలు చేసిన సెనెటర్‌పై ఆ దేశ ప్రధాని ఆంథోనీ అల్బనీస్ తీవ్రంగా స్పందించారు. సదరు సెనెటర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, భారత సమాజానికి తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆస్ట్రేలియాలో పెరుగుతున్న జీవన వ్యయానికి, ఇతర సమస్యలకు భారత వలసదారులే కారణమంటూ సెంటర్ రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనెటర్ జసింటా ప్రిన్స్ ఆరోపించారు. అధికార లేబర్ పార్టీ కేవలం ఓట్ల కోసమే భారతీయులను పెద్ద సంఖ్యలో దేశంలోకి రప్పిస్తోందని ఆమె విమర్శించారు. లేబర్ పార్టీకి వచ్చిన ఓట్లను, ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్యను పోల్చి చూస్తే విషయం అర్థమవుతుందని ఆమె వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై ఆస్ట్రేలియాలోని భారత సంతతి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జసింటా ప్రిన్స్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. మరోవైపు, ఆమె సొంత పార్టీ అయిన లిబరల్ పార్టీ కూడా ఈ వ్యాఖ్యలను ఖండించడం గమనార్హం. ఈ వివాదంపై ప్రధాని ఆంథోనీఆల్బనీస్ స్పందిస్తూ, సెనెటర్ చేసిన వ్యాఖ్యలు భారత సమాజాన్ని తీవ్రంగా బాధించాయి. ఆమె వెంటనే క్షమాపణ చెప్పాలి. ఆమె సొంత పార్టీ నాయకులు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారని స్పష్టం చేశారు. ఈ పరిణామాలను భారత విదేశాంగ శాఖ నిశితంగా పరిశీలిస్తూ, ఆస్ట్రేలియా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది.

## నేపాల్ ఆందోళనకు కేంద్రబిందువు 'హామీనేపాల్'




**కఠ్మాండు, సెప్టెంబరు 9:** సామాజిక మాధ్యమాలపై నిషేధిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకంగా నేపాల్ ప్రభుత్వాన్ని కూలదోసింది. పోలీసుల చర్యల వల్ల ఇప్పటివరకు కనీసం 20 మంది ప్రాణాలు కోల్పోగా, 300 మందికి పైగా గాయపడ్డారు. పరిస్థితి తీవ్రతరమవడంతో పలువురు మంత్రులు కూడా రాజీనామా చేశారు. ఆందోళనకారుల డిమాండ్లకు కెపి శర్మ ఓలి తలొగ్గి ప్రధాని పదవికి రాజీనామా చేశారు. దీంతో ప్రభుత్వం ఈ నిషేధంపై వెనక్కి తగ్గి, అత్యవసర మంత్రివర్గ సమావేశం నిర్వహించి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొంది. అయితే ఈ స్థాయిలో ఉద్యమం తలెత్తడానికి కారణం ఓ వ్యక్తి. అతడే 36 ఏళ్ల సుదన్ గురుంగ్. హమి నేపాల్ అనే ఎన్‌జీవో సంస్థకు అధ్యక్షుడు. 2015లో భారీ భూకంపం తర్వాత ఈ సంస్థను ఆయన స్థాపించారు. ఆ విపత్తులో తన బిడ్డను కోల్పోవడం ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. అప్పటివరకు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో ఉన్న సుదన్, తర్వాత పౌర సేవా కార్యక్రమాల్లోకి అడుగుపెట్టారు. భూకంపం తర్వాత సహాయ కార్యక్రమాలు చేపట్టిన ఆయన, తరువాత బిపి కొయిరాల హెల్త్ ఇన్‌స్టిట్యూట్‌లో పారదర్శకత కోరుతూ 'ఘోప క్యాంప్' పేరుతో ఆందోళనలు వ్యక్తం చేశారు. ఈ సారి సామాజిక మాధ్యమాల నిషేధంపై యువతలో ఉధృతమైన ఆగ్రహాన్ని ఆయన ఒక దారిలోకి నడిపించారు. తాజాగా నేపాల్‌లో జరిగిన నిరసనల్లో ఎక్కువగా పాల్గొన్న వారు పాఠశాల, కాలేజీ విద్యార్థులే. వెంటనే సోషల్ మీడియా బ్యాన్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. పరిస్థితి వేడెక్కడం వల్ల కొందరు పార్లమెంట్ కాంప్లెక్స్‌లోకే దూసుకెళ్లారు. దీంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు జలఫిరంగులు, భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. చివరికి కాల్పులు జరిపే స్థితి ఏర్పడింది. ఈ ఆందోళనలు పోఖరా, బుట్వాల్, భైరహ్వా, భరత్‌పూర్, ఇటాహరి, దమక్ వంటి ప్రాంతాలకు విస్తరించాయి. ఫలితంగా అనేక చోట్ల కర్ఫ్యూ అమలు చేయాల్సి వచ్చింది.

ఈ ఆందోళనతోపాటు మరో కొత్త తరహా ఉద్యమం కూడా ఊపందుకుంది. రాజకీయ నాయకుల పిల్లలు, ధనవంతుల వారసులు అవినీతి సొమ్ముతో సుఖాలు అనుభవిస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళనలు చేపట్టారు. నెపో కిడ్ మూవ్‌మెంట్‌గా పిలుస్తున్నారు. ఇక ప్రధాని పదవికి కెపి శర్మ ఓలీ రాజీనామాతో ఆ దేశ పగ్గాలు సైన్యం చేతుల్లోకి వెళ్లనున్నాయని తెలుస్తోంది. రాజీనామాకి ముందు నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌తో ప్రధాని కెపి శర్మ ఓలీ మాట్లాడి సమగ్ర చర్చలుజరిపారు. ఈ క్లిష్ట పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు, ప్రధాని నివాసం నుంచి సురక్షితంగా వెళ్లిపోయేందుకు మిలిటరీ సహాయం కావాలని అడిగినట్లు తెలిపాయి. అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఓలీకి ఆర్మీ చీఫ్ సూచించినట్లు తెలుస్తోంది. ఈ ఘర్షణలను సైన్యం అదుపులోకి తీసుకు వస్తుందని పేర్కొన్నట్లు సమాచారం. దేశంలోని అస్థిర పరిస్థితుల వేళ త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. అన్ని విమానాలను రద్దు చేశారు. 300 మంది సైనికులను అక్కడ మోహరించారు. మంత్రులను వారి అధికారిక నివాసాల నుంచి ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా తరలిస్తున్నారు.

## కోర్టు ఉత్తర్వులతో ఇంటిని కూల్చిన అధికారులు



పొన్నూరు, సెప్టెంబరు 9,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వుల మేరకు మండల పరిధిలోని మన్నవ గ్రామంలో మల్లెల లీలావతికి చెందిన ఇంటిని అధికారులు కూల్చేశారు. పోలీసుశాఖాధికారులు, పంచాయితీరాజ్‌శాఖాధికారులు, రెవెన్యూశాఖాధికారుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మన్నవ గ్రామంలో ప్రభుత్వం పేద ప్రజలకు నివేశన స్థలాలను పంపిణీ చేసింది. ఈ పేద ప్రజలకు చెందిన స్థలాలకు వెళ్ళే రహదారిని ఆక్రమించి లీలావతి ఇంటి నిర్మాణం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. 2019సంవత్సరంలో ప్రభుత్వం భూమిని సేకరించి 25మంది పేదలకు ఒక్కొక్కరికి సెంటున్నర చొప్పున స్థలాలను అందజేశారు. 2019లో టిడిపి అధికారాన్ని కోల్పోయాక, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2021లో మల్లెల లీలావతి తాను ప్రభుత్వానికి 49సెంట్లు భూమిని విక్రయించానని, మిగిలిన తన మూడు సెంట్ల భూమిలో గృహనిర్మాణం చేపట్టినట్లు ఆమె స్పష్టం చేసినట్లు తెలిసింది. లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళే ప్రధాన రహదారి లీలావతి ఇంటి నిర్మాణంతో మూసివేతకు గురైంది. దీనిపై లబ్దిదారులు లీలావతి అనే మహిళ, మురుగునీటి శాఖ స్థలం, రహదారిని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టినట్లు న్యాయస్థానాలను ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం లీలావతి ఇంటి నిర్మాణం అక్రమమేని గుర్తిస్తూ చర్యలు తీసుకోవాలని 2023లోనే మండల పరిషత్ అధికారులను కోర్టు ఆదేశించింది. అయితే అప్పటి అధికార పార్టీ నేతల అండదండలతో గృహాన్ని తొలగించే కార్యక్రమం వాయిదా పడుతూ వచ్చింది. ఇటీవల లబ్దిదారులు మళ్ళీ కోర్టును ఆశ్రయించి న్యాయస్థానం కోర్టును అధికారులు అమలు చేయడంలేదని చెప్పారు. దీంతో హైకోర్టు ఆదేశాల మేరకు గృహాన్ని కూల్చే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్, రూరల్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## సరిహద్దుల్లో భారత్ మరింత అప్రమత్తం

**కఠ్మాండు, సెప్టెంబరు 9:** హిమాలయ దేశం నేపాల్‌లో ఉద్రిక్తతలు హింసాత్మకంగా మారాయి. ప్రధాని, డిప్యూటీప్రధాని, ఇతర విపక్ష నేతల ఇళ్లకు ఆందోళన కారులు నిప్పుపెట్టడంతో పరిస్థితి మరింత తీవ్రస్థాయికి చేరింది. ఆందోళనకారులు సుప్రీంకోర్టుకుసైతం నిప్పంటించారు. దీనితో దేశంలో పరిస్థితి అధ్వానంగా మారింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఐదురాష్ట్రాల సరిహద్దులవద్ద భారీగా దళాలను మొహరించింది. బీహార్, ఉత్తరాఖండ్, కోల్‌కత్తా, ఉత్తరప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలు నేపాల్‌సరిహద్దును పంచుకుంటున్నాయి. భారత్‌నేపాల్ సరిహద్దు వద్ద పోలీసులు హైఅలర్ట్ అయ్యారు. పశ్చిమ బెంగాల్‌లోని నేపాల్ సరిహద్దు పానిటాంకి వద్ద పోలీసు పోస్టును ఏర్పాటు చేశారు. అక్కడికి అదనపు బలగాలను మోహరించినట్లు ఎస్పీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. బార్డర్ వద్ద అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు యువత ఆందోళనతో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు నేపాల్‌లోని భారతీయులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అక్కడ భారతీయ పౌరులు జాగ్రత్తగా, సురక్షితంగా ఉండాలని సూచించింది. స్థానిక అధికారుల మార్గదర్శకాలను పాటించాలని పేర్కొంది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'నిన్నటి నుంచి నేపాల్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాము. చాలా మంది యువకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. రాజధాని కాఠ్మాండు సహా అనేక నగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించారు. నేపాల్‌లోని భారతీయ పౌరులు జాగ్రత్తగా ఉండాలి. అక్కడి అధికారులు జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలి' అని ప్రకటనలో తెలిపింది.

## సేంద్రియ ఎరువులతో మేలైన దిగుమతులు పొందండి



పొన్నూరు, సెప్టెంబరు 9,ప్రభాతవార్త: సేంద్రియ ఎరువులు వాడడం ద్వారా రైతులు మేలైన, నాణ్యమైన దిగుబడులను సాధించవచ్చని లాం ఫామ్ డాట్ సెంటర్ కోఆర్డినేటర్ ఎ.వినోద్ సూచించారు. మండల పరిధిలోని కసుకర్రు, చింతలపూడి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, సహాయకులు దుర్గమ్మ, ఎంపీఈవో ఎస్.సురేష్‌బాబు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన సైఫుల్లా


పొన్నూరు, సెప్టెంబరు 9,ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డిని రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా మంగళవారం తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ



సందర్భంగా యోగక్షేమాలను అడిగి తెలుసుకొన్నారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి గురించి, కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత గురించి, వారి సూపర్ సిక్స్ పథకాలు తదితరాలపై కొద్దిసేపు ముచ్చటించినట్లు సైఫుల్లా చెప్పారు. అన్నదాత పోరు కార్యక్రమానికి సంబంధించిన విషయాలను కూడా అడిగినట్లు సైఫుల్లా చెప్పారు. పార్టీని వార్డు, బూత్, గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేయాలని జగన్మోహనరెడ్డి సైఫుల్లాకు సూచించారు.

## శిక్ష సరిగ్గా అనుభవించలేదు.. మళ్లీ జైలుకెళ్లండి

### థాయ్‌లాండ్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్రకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు!



**బ్యాంకాక్, సెప్టెంబరు 9:** థాయ్‌లాండ్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్రకు ఆ దేశ సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. గతంలో ఓ కేసులో విధించిన శిక్షను సరిగ్గా అనుభవించలేదనే కారణంతో మరో సారి ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది. 2006లో సైనిక తిరుగుబాటు కారణంగా థాయ్‌లాండ్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్ర పదవి నుంచి వైదొలిగారు. 2008లో రాజీకీయ ప్రేరేపిత ఆరోపణలపై ఆయనకు జైలు శిక్ష విధించడంతో థక్సిన్ దేశం నుంచి పారిపోయారు. విదేశాల్లో ఉంటున్న షినవత్ర 15 ఏళ్ల తర్వాత 2023లో థాయ్‌లాండ్‌కు తిరిగొచ్చారు. ఆయన స్వదేశానికి తిరిగొచ్చిన తర్వాత గతంలో నమోదైన కేసులో భాగంగా ఆయనకు సుప్రీంకోర్టు 8 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అయితే థక్సిన్ అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని శిక్షను యేడాదికి తగ్గిస్తూ రాజు నిర్ణయం తీసుకు న్నారు. జైలు శిక్షను తగ్గించినప్పటికీ వైద్య కారణాలతో థక్సిన్ ఒక్కరోజు కూడా జైల్లో శిక్ష అనుభవించకపోవడంతో అక్కడి ప్రజల్లో పలు అనుమానాలు మొదలయ్యాయి. ఆయన నిజంగానే అనారోగ్యానికి గురయ్యారా లేదా శిక్ష నుంచి తప్పించుకోవడానికి తప్పుడు ఆధారాలు సృష్టించారా అనే ప్రశ్నలు లేవనెత్తారు. ఈ అను మానాల వేళ అప్పట్లో సరిగ్గా శిక్ష అనుభవించని కారణంగా థక్సిన్‌కు ఏడాది పాటు జైలు శిక్ష విధిస్తూ సుప్రీంకోర్టు తాజాగా తీర్పు వెలువ రించింది.

pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A
ఇ-వేలం-స్థిరాస్తి (లు) యొక్క అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా చదువదగు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ- 110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com
విజయవాడ బ్రాంచి: PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ #39-3-1, 2వ అంతస్తు, అంజనేయులు జువెల్లర్స్ పైన, MG రోడ్, విజయవాడ-520010.

[illegible] Ms. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] www.pnbhousing.com [illegible]

| రుణం నెం./రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/ హామీదారు(లు)/ చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం మరియు తేదీ (B) | స్వాధీనతా తరహా(C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు ధర (RP) (E) | బయానా (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్(H) | తనిఖీ తేదీ మరియు సమయం(I) | వేలం తేదీ మరియు సమయం (J) | తెలిసిన భారాలు (K) |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- |
| NHL/VJWD/0718/561419 B.O.: విజయవాడ ఒద్దు శ్రీనివాసరావు, ఒద్దు అంజనీ దేవి | రూ.4220532.67 24.04.2023 తేదీ నాటికి | భౌతికంగా స్వాధీనత | [illegible] 3-14-6, సర్వే నం. 55/ఎ, 55/బి1ఎ, 57/ఎ, 57/బి2, 55/బి2, 55/బి3ఎ, 55/బి3బి, 56/1ఎ, 56/1బి, 56/1సి, 56/1డి, 56/1ఇ, 56/2 మరియు 58/ఎ2లలోని [illegible] 800 చ.గజాల [illegible] 401 [illegible] గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, గుంటూరు, ఇండియా. | రూ. 3011000 | రూ. 301100 | 29.09.2025 | రూ. 10,000 | 18.09.2025 ఉ.11 గం.నుండి సా.5గం. | 30.09.2025 మ.02 గం.నుండి మ.3గం. | తెలియదు |
| NHL/VJWD/0118/474151, NHL/ VJWD/0219/654223, B.O.: విజయవాడ కోటేశ్వరరావు నిమ్మల శశికళ ఎస్ | రూ.8581684.56 20.01.2022 తేదీ నాటికి | భౌతికంగా స్వాధీనత | [illegible] గుంటూరు జిల్లా, సబ్-రిజిస్ట్రార్, చిలకలూరిపేట [illegible] 100, [illegible] 5-727 [illegible] (Doc.No. 6075/2015) [illegible] AMG [illegible] (Doc.No. 6076/2015) [illegible] AMG యొక్క బిల్డింగ్. | రూ. 6142000 | రూ. 614200 | 29.09.2025 | రూ. 20,000 | 18.09.2025 ఉ.11 గం.నుండి సా.5గం. | 30.09.2025 మ.02 గం.నుండి మ.3గం. | తెలియదు |
| HOU/VJWD/0319/660349, B.O.: విజయవాడ [illegible] సుధాకర్, టి లోకేశ్వరి & 9669 ప్రొడక్షన్ హౌస్ | రూ.3872426.79 09.01.2025 తేదీ నాటికి | భౌతికంగా స్వాధీనత | ఫ్లాట్ నం. 505, 4వ అంతస్తు, వసంత రెసిడెన్సీ, డీ.నం. 136/ఎ, మంగళగిరి మునిసిపాలిటీ, గుంటూరు, మంగళగిరి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522503, ఇండియా. | రూ. 3376000 | రూ. 337600 | 29.09.2025 | రూ. 10,000 | 18.09.2025 ఉ.11 గం.నుండి సా.5గం. | 30.09.2025 మ.02 గం.నుండి మ.3గం. | తెలియదు |

[illegible] @ 18% P.A [illegible] PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] PNBHFL [illegible] 2002 [illegible] 9(3) [illegible] 25% [illegible] 9(2) [illegible] 25% [illegible] 75% [illegible] 15 [illegible] ప్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్గావ్, హర్యానా 122003 [illegible] Ms. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [illegible] www.bankeauction.com [illegible] PNBHFL [illegible] Mr. [illegible] 9948562888/9703801419/7428193765 లేదా www.pnbhousing.com [illegible]

ప్రదేశము : గుంటూరు, తేది : 10.09.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

10-9Pg6exHMNWJQE 10 GNT_10-9Pg6exHMNWJQE.qxd 9/9/2025 11:00 PM Page 1





అనంతపురం సభ ప్రాంగణం ఏర్పాట్ల పరిశీలన దృశ్యం

# అందరి కళ్లు చంద్రబాబు పప్పు.. బెల్లాలపైనే!

## అనంతకు ఏమైనా హామీలు ఇచ్చేనా?

## పి-4 తరహాలో పని చేస్తున్న ఆర్డిటి సమస్యపై స్పందించేనా?

## హంద్రీనీవా కింద పిల్ల కాలువలు, సాగునీటి పరిస్థితి ఏమిటి?

## నేడే సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ రాక

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలోని నలుమూలల నుంచి ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు ఇతర టీడీపీ నేతలందరూ బుధవారం అనంతపురంలో జరిగే సూపర్‌సిక్స్–సూపర్‌హిట్ విజయోత్సవ సభకు రానున్నారు. ఈ సభలో లక్షలాది మంది తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ఇతర వర్గాలు హాజరయ్యే విధంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కుస్తీ పడుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి జన సమీకరణకు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు, రెవెన్యూ అధికారులు భారీ కసరత్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలో ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేశామని అనంతపురం సభ ద్వారా కూటమి ప్రభుత్వం చెప్పేందుకు సిద్ధమైంది. వామపక్ష పార్టీలు సూపర్ సిక్స్ పథకాల్లో అరకొర చేశారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా చేయలేదని, మీరిచ్చిన హామీలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని విమర్శనాత్మకంగా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రైతులు, ఇతర వర్గాల వారికి చంద్రబాబు సర్కార్ మోసం చేసిందని, సూపర్‌సిక్స్ పథకాలు సరిగా అమలు చేయడం లేదని వైసిపి నేతలు కూడా విమర్శలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో కడప మహానాడుకు రెట్టింపు స్థాయిలో 10వ తేదిన సూపర్ సిక్స్ విజయోత్సవ సభను 3.5 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు గత వారం పదిరోజులుగా సన్నాహాలు చేస్తూ వచ్చారు. అనంతపురం శివారులోని శ్రీనగర్ కాలనీ అయ్యప్ప గుడి వద్ద అట్టహాసంగా మైదానంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసే బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తదితర ముఖ్యులు హాజరు కానున్నారు. సీఎం, డిప్యూటీ సీఎం అధికార పర్యటనలు ఖరారయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో నేరుగా విజయవాడ నుంచి అనంతపురం వస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రమానికి చేరుకుని అక్కడి నుంచి హెలీ కాప్టర్ లో అనంత పురంకు చేరుకోనున్నారు. ఈ నేపథ్యంలో అనంత పురం లో జరిగే సూపర్ సిక్స్- సూపర్‌హిట్ విజయోత్సవ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఏమి హామీలు ఇస్తారు.. అన్నది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఈ సభ నిర్వహించడం ద్వారా జిల్లాకు మేలు జరుగుతుందని జిల్లా ఎమ్మెల్యేలు, నేతుల వివిధ రాజకీయ పార్టీల నాయకులు భావిస్తున్నారు. ముఖ్యంగా హంద్రీనీవా సుజల స్రవంతి పథకం విషయంలో కాలవ వెడల్పు, లైనింగ్ పనులను మూడు రోజుల్లోనే కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. లైనింగ్ పనుల వల్ల నీరు వృథా కాదన్న అభిప్రాయం ఉన్నప్పటికీ కాలువకు అటు ఇటు భూ గర్భ జలాలు ఇంకవని అభిప్రాయం రైతుల్లో ఉంది. నీరు వృథా కాకుండా ప్రధాన కాలువ లైనింగ్ పనులు చేశామని కూటమి ప్రభుత్వ నేతలు చెబుతుంటే కుప్పంకు నీళ్ల తీసుకెళ్లేందుకే లైనింగ్ పనులు చేశారని, భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా హంద్రీనీవా ప్రధానకాలవను ఇంకా ఎక్కువ సామర్థ్యంతో నీరు వచ్చే విధంగా వెడల్పు వచ్చే విధంగా లైనింగ్ పనులు చేస్తే బాగుండేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం హంద్రీనీవా కాలవలకు పిల్ల కాలవలు తవ్వి చెరువులకు నీరు సంవృద్ధిగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు హంద్రీనీవా కింద పంట పొలాలకు, ఆయకట్టుకు సాగు నీరు ఇచ్చేందుకు దశల వారీగా చర్యలు తీసుకోవాలని, అనంతపురం సభ ద్వారా సీఎం హామీ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అదే విధంగా హంద్రీనీవా పథకానికి అనుబంధంగా బిటిపి ప్రాజెక్టును, పేరూరు ప్రాజెక్టు పనులను పూర్తి చేసేందుకు తగిన నిధులు ఇచ్చేందుకు ఈ సభ ద్వారా సీఎం, డిప్యూటీ సీఎం తగిన హామీ ఇవ్వాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. యాడికి కాలవ కింద కాలవలు తవ్వారని చివరి ఆయకట్టుకు నీరు పోకపోవడంతో కాలువలే పూడిపోయే పరిస్థితి నెలకొందని యాడికి కాలవ విషయంలో కూడా సీఎం శ్రద్ధ చూపాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. ఈ విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాగు నీటి సౌకర్యాలపైన సీఎం స్పందించాలని అన్నదాతలు కోరుతున్నారు. అనంతపురం జిల్లాలో దశాబ్దాల కాలం నుంచి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం వద్ద సమస్య పెండింగ్‌లో ఉంది. ఈ సమస్యపై జిల్లా ప్రజా ప్రతినిధులు కేంద్రాన్ని కలిసి విన్నవించినా, ఇంత వరకు అతీగతి లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ద్వారా పి-4 పథకం కింద పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు, ఇతర సంస్థల ద్వారా దత్తత తీసుకునే కార్యక్రమాలను ఇతర సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు.

# ప్రెస్ కౌన్సిల్ అనే పదాన్ని, దాని చిహ్నాన్ని ఏ ఇతర సంస్థలు ఎవరూ వినియోగించరాదు

### - కౌన్సిల్ కార్యదర్శి డా.ధీరజ్ కకాడియ

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనేది ఖిప్రెస్ కౌన్సిల్ చట్టం, 1978ఖి కింద ఏర్పాటు చేయబడిన సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క చట్టబద్ధమైన సంస్థని,ఇది భారతదేశంలో పత్రికా స్వేచ్ఛను కాపాడటం మరియు వార్తాపత్రికలు మరియు వార్తా సంస్థల ప్రమాణాలను నిర్వహించడం మరియు మెరుగుపరచడం అనే రెండు లక్ష్యాలతో ఏర్పాటు చేయబడిందని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డా.ధీరజ్ కకాడియ అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు వ్రాసిన డిఓ లేఖలో తెలియజేశారు.అంతేగాక ప్రెస్ కౌన్సిల్ సెక్రటేరియట్ సూచ్నా భవన్, దిబివీ కాంప్లెక్స్,లోధీ రోడ్,న్యూఢిల్లీలో ఉందని దీనికి దాని తరపున పని చేయడానికి ఏ రాష్ట్ర శాఖ లేదా అధికృత/ఏ ఇతర సంస్థ లేదని ఆయన స్పష్టం చేశారు.ఇదే పేరును ఇతర ప్రెస్ సంస్థలు ప్రెస్ కౌన్సిల్ అనే పదాన్ని ఉపయోగించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు.ఆవిధంగా వినియోగించడం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యొక్క సంస్థాగత విలువను క్షీణింపజేయడమే కాకుండా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యొక్క ప్రత్యేక డొమైన్ మరియు శీర్షికను కూడా ఉల్లంఘించినట్టు అవుతుందని డా.కకాడియా స్పష్టం చేశారు. కావున కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా మరే ఇతర సంస్థ అయినా ఖిప్రెస్ కౌన్సిల్ ఖి అనే పదాన్ని ఉపయోగించడం,చిహ్నం మరియు పేర్ల(అనుచిత వినియోగం నివారణ)చట్టం, 1950 లోని ఎంట్రీ 7() తో చదవబడిన సెక్షన్ 3 ను ఉల్లంఘించడమేనని న్యాయ వ్యవహారాల శాఖ అభిప్రాయపడిందని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డా.కకాడియా పేర్కొన్నారు. అందువల్ల దేశవ్యాప్తంగా "ప్రెస్ కౌన్సిల్" / లేదా దాని హిందీ సమానమైన పేరును ఉపయోగించి ఏదైనా స్థానిక లేదా ప్రభుత్వ సంఘం / సంస్థ యొక్క రిజిస్ట్రేషన్‌ను నిషేధించడానికి లేదా సరిదిద్దడానికి అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డా.కకాడియలేఖలో విజ్ఞప్తి చేశారు.

### నేటి నుంచి రాష్ట్రం మీదుగా తిరిగే పలు రైళ్లకు హాల్టింగ్‌ల పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 9,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైలు సర్వీసులకు సంబంధించిన హాల్టింగులు/స్టాపింగులను ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 10 నుంచి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే 137రైలు సర్వీసులకు ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్లలో హాల్టింగులు/స్టాపింగులను ఈ నెల 10న బుధవారం నుంచి పునరుద్ధరించింది. వీటిలో రాయలసీమ జిల్లాల మీదుగా తిరిగే 46రైళ్లకు, ఆయా ప్రతిపాదిత 46రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచకొని పునరుద్ధరించామన్నారు.

# వైద్యరంగంలో విశిష్ట ఆవిష్కరణ దిశలో ప్రభుత్వం

## గవర్నర్ అబ్దుల్ నజీర్



ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం స్నాత కోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య రంగంలో విశిష్ట ఆవిష్కరణ దిశలో తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్ అన్నారు,.ఆరోగ్య విద్యలో అనేక సంస్కరణలు,నూతన వైద్యకళావాలల ఏర్పాటు దిశలో విజయవంతంగా ముందుకు అడుగులు వేస్తోందని తెలిపారు.స్దానిక తుమ్మలపల్లి క్షేత్రయ్యగారి కళాక్షేత్రంలో మంగళవారం ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 27, 28వ స్నాతకోత్సవాల్లో గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్ వర్శిటీ కులపతి హోదాలో కీలక ఉపన్యాసం చేసారు.క్యాన్సర్ రహిత సమాజం కోసం తమ ప్రభుత్వం ఆధ్వర్యంలో వైద్యవిశ్వవిద్యాలయ పరిధిలోని మెడికల్ కాలేజీల బోధనాస్పత్రుల్లో నిరంతరం పరిశోధనలు సాగుతున్నాయన్నారు.ఎటువంటి సంక్లిష్ట శస్త్రచికిత్సనైనా అందించే దిశలో కార్యచరణ చేపట్టామన్నారు.తరుణ వ్యాధుల నియంత్రణ,క్షేత్రస్దాయి నుంచి ఆస్పత్రుల ఆధునీకరణ ఇతరంశాల్లో తమ ప్రభుత్వం ఒక స్దిర చిత్తంతో ఉందన్నారు. గ్రామీణ స్దాయిలో విలేజీ క్లినిక్‌ల ఏర్పాటు విస్తృతంగా సాగుతుందన్నారు.ఇక వైద్య విద్యలో ఆరోగ్య విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందిస్తుందని తెలిపారు.ప్రతి వైద్యకళాశాల బోధనాస్పత్రిలో ఆధునీక వైద్యచికిత్స విధానాల్లో శిక్షణ,అత్యాధునీక వైద్యపరికరాలు వినియోగం జరుగుతుందన్నారు.ఎటువంటి సంక్లిష్ట రోగ స్దితులకైన చికిత్స అందుతుందన్నారు.హృద్రోగం,కిడ్నీ,ఆర్ధోపెడిక్,పిడియాట్రిక్స్ సేవలు లభిస్తాయన్నారు.

అంతర్జాతీయ గుర్తింపు ఉన్న వైద్యులు.బోధకులు,. శస్త్రచికిత్స నిపుణులు అందుబాటులో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీకి చెందిన కార్డియో దోరాసిక్ సర్జన్ డాక్టర్ ఒపి యాదవకు డాక్టర్ ఆఫ్ సైన్స్ అవార్డుతో సత్కరించారు.27వ స్నాతకోత్సవానికి సంబందించి 53మందికి,28వ స్నాతకోత్సవానికి సంబంధించి 67 మంది వైద్యవిద్యార్డులకు పతకాలు, నగదు బహుమతులు అందజేసారు.కొందరు ఈ కార్యక్రమంలో గవర్నర్ నుంచి నాలుగు నుంచి ఆరు పతకాలు అందుకున్నారు.

# రైతులు ఆందోళన చేస్తే వ్యంగ్యంగా మాట్లాడతారా?

### వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, సెప్టెంబర్ 09 (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి చంద్రబాబు తెగులు పట్టుకుందని, రైతులకు యూరియా సరిగా సరఫరా చేయలేకపోతున్నారని, హంద్రీ నీవా నీటిని అనంతపురం జిల్లాలో చెరువులకు ఇవ్వకుండా చిత్తూరు జిల్లా కుప్పానికి తీసుకెళ్లారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. దశాబ్దాల క్రితమే వ్యవసాయ దండగ అని ప్రకటించిన చంద్రబాబు పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నట్లు చెప్పారు. యూరియా కొరత, రైతు సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురంలో అన్నదాత పోర్తు నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి హాజరయ్యారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్‌క్లాక్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ఎత్తున రైతులతో కలిసి నరేష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, శింగనమల, తాడిపత్రి, రాప్తాడు సమన్వయకర్తలు శైలజానాథ్, పెద్దారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర ప్రసాద్‌రెడ్డి, పీఏసీ సభ్యుడు మహాలక్ష్మి శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు కదం తొక్కారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి ఆర్డీఓ కేశవనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా నేతలు అనంత వెంకటరామిరెడ్డి, డాక్టర్ శైలజా నాథ, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి , వైసీపీ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 నెలలుగా రైతులు కష్టాల్లో కూరుకుపోయారని, వారి మొర ఆలకించే నాథులే కరువయ్యారని తెలిపారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుంటారన్నారు.

### - ఇఒగా సింఘాల్ మళ్లీ రావడంతో..

# టిటిడిలో మలివిడత ప్రక్షాళనకు శ్రీకారం



**ప్రభాత వార్త ప్రతినిధి- తిరుమల:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో కార్య నిర్వ హణాధి కారిగా ఆత్మస్థైర్యంతో, మొండి పట్టుతో ప్రభుత్వం ఆదేశించిన విషయాలను సమర్థవంతంగా అమలుచేయడంలో ఒక ప్రత్యేకత చాటుకున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అనిల్‌కుమార్‌సింఘాల్ మళ్ళీ ఇఒగా రావడమే ఓ బ్రాండ్‌గా టిటిడి ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. గతంలో ఆయన ఇఒగా 2017లో నియమితులైన తొలిసారిగా కేంద్రంలోని ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు సిఫార్సుతో టిటిడిలోకి రావడం,ఆయన పనిచేసిన నాలుగుసంవత్సరాల కాలంలో ఉద్యోగుల పక్షపాతిగా...సమస్యల పరిష్కారంలో సున్నితత్వంతో వ్యవహరించారనే చెబుతున్నారు. అప్పటి టిటిడి తిరుమల జెఇఒ కెఎస్ శ్రీనివాసరాజు, తిరుపతి జెఇఒ పోలా భాస్కర్‌ల సహకారంతో సమష్టి కృషితో కొన్ని నిర్ణయాలను అమలు చేయగలిగారు. టిటిడి పాలనలో సుప్రీమ్ అయిన టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్,సభ్యులతో సఖ్యతగా వ్యవహరించి పలు కీలక విషయాలను ముందుకు నడిపించిన సమర్థ అధికారిగా సింఘాల్ పేరుతెచ్చుకున్నాడు. 2019వ సంవత్సరంలో ప్రభుత్వరంగ బ్యాంకుల వడ్డీరేట్లు తగ్గడంతో ఆయా బ్యాంకుల్లో కాలపరిమితి ముగిసిన డిపాజిట్ల ద్వారా వెంకన్నకు రాబడి తీసుకువచ్చే దిశగా ఆయన ఆలోచనతో కొన్ని ప్రైవేట్ బ్యాంకుల్లో నగదు,బంగారు డిపాజిట్ చేయడానికి పథకం రచించారు.అధికవడ్డీరేటు ఇస్తారంటూ ప్రైవేట్ బ్యాంకుల్లో డిపాజిట్‌లు చేయించేలా చూశారు. అయితే చివరకు విమర్శలు, ఆరోపణలు వచ్చినా ఒకటిరెండు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయించారు. దీనిపై అటు టిటిడి ఉద్యోగులు ఇటు ప్రజలకు ఎక్కడా సమాచార లోపం రానీయకుండా సానుకూల ధోరణితో సింఘాల్ ముందుకు నడిచాడు. 2019 మే నెలలో అప్పట్లో రాష్ట్రంలో ప్రభుత్వం మారి వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదికిపైగా ఆయన ఇఒగా కొనసాగారంటే సింఘాల్ పని తీరు ఏ పాటిదో అర్థమవుతుంది. 2019లోనే టిటిడి తిరుమల ఆలయంతోబాటు అనుబంధ ఆలయాల్లో సుదీర్ఘకాలంగా వయసుభారంతో అర్చకత్వం కొనసాగించిన ప్రధాన అర్చకులతో బాటు అర్చకులను పదిమంది వరకు పదవీ విరమణ చేయించి వారికి బెనిఫిట్స్ ఖాతాల్లో జమచేయించాడు. ఈ విషయంలో మాజీ ప్రధాన అర్చకులు ఏకంగా న్యాయ స్థానాన్ని ఆశ్రయించినా, పలు రకాల ఆరోపణలు చేసినా సింఘాల్ బేఖాతర్ చేశారు. ఆ తరువాత అర్హత, అనుభవం ఉన్న అదే వంశస్థులైన అర్చకులను ప్రధానఅర్చకులుగా నియమించడంలో ఇఒగా ఈయన సఫలీకృతులు కాగలిగారు.

### దసరా మహోత్సవాలకు సిఎం నారా చంద్రబాబు నాయుడికి ఆహ్వానం

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరిగే దసరా మహోత్సవాలకు సీఎం నారా చంద్రబాబు నాయుడిని దేవస్థానం ఉన్నతాధికారులు, అర్చకులు ఆహ్వానించారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వారు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి.. ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దుర్గ గుడి ఈవో శీనా నాయక్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్‌తో పాటు అర్చకులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇవి అక్టోబర్ 2వ తేదీతో ముగియనున్నాయి. ఈ సారి దసరా నవ రాత్రులు 11రోజులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారు.. 11 అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అదీకాక ఈ ఏడాది దసర నవరాత్రుల వేళ.. విజయవాడ వేదికగా విజయవాడ ఉత్సవ్ నిర్వహించాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

# తిరుమల సమాచారం

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో భక్తులకు రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న వెంగమాంబ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాత 10లక్షలు రూపాయలు విరాళమిచ్చాడు. మంగళవారం ఉదయం రాజమండ్రికి చిరంజీవి తలారి హాశితశ్రీఐశ్వర్య విరాళాన్ని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు డిడిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డుసభ్యుడు జ్యోతులనెహ్రూ పాల్గొన్నారు.

## మీ సేవలు అపురూపం

### - కూరగాయల దాతలను అభినందించిన అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలలో అన్నప్రసాదాలు మరింత నాణ్యతగా రుచికరంగా అందిస్తూ ,భక్తుల సంతృప్తిని టిటిడి పొందగలిగిందని, ఇందుకు కూరగాయల దాతల సహకారం కూడా ప్రధానమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. 24మంది దాతలు 25 రకాల కూరగాయలు అందిస్తుండటం అపురూపమన్నారు. మీ సేవలు టిటిడి ఎన్నటికీ మరచిపోదన్నారు. అన్నప్రసాద సేవలందించి భక్తుల మన్ననలు అందుకోవడానికి తోడ్పడుతున్న కూరగాయల దాతల సేవలు అమూల్యమైనవని అన్నారు. బ్రహ్మోత్సవాల ముందు ఆనవాయితీగా కూరగాయల దాతలను ఆహ్వానించి సన్మానించడం పరిపాటి. మంగళవారం తిరుమలలో అన్నమయ్యభవనంలో కూరగాయల దాతలతో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూరగాయల దాతలు సేవలను ప్రత్యేకంగా ఆయన కొనియాడారు. అన్నప్రసాదం విభాగం అధికారులు డైనమిక్ మ్యాపింగ్ ద్వారా వివిధ రకాల కూరగాయలను దాతల నుండి సేకరించాలన్నారు. దాతలతో వాట్సాప్‌గ్రూప్ ప్రారంభించి మరింత ఉపయోగకరంగా సేవలందుకోవాలని సూచించారు. రానున్న బ్రహ్మోత్సవాల సమయంలో రోజుకు 10టన్నులు కూరగాయలు అవసరం ఉంటుందని, దాతలు సరఫరాచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దాతలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,అన్నప్రసాదం ఎఇఒ శివశంకర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ శ్రీవారి ప్రసాదాలు, శేషవస్త్రంతో ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ అభివృద్ధికే సమష్టి కృషి

### - సిఎం రేవంత్ విజన్‌తో పనితీరు - తెలంగాణ మంత్రి పొన్నం



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాత వార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిచేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఆశయమని, అందుకు అనుగుణంగా అందరూ కలసి సమష్టిగా కృషి చేస్తున్నామని తెలంగాణమంత్రి పొన్నం ప్రభాకర్‌తెలిపారు. ఒక విజన్‌తో రేవంత్ ముందుకు వెళుతున్నారని అన్నారు. తెలంగాణప్రజలు సంతోషంగా ఉన్నారని, సకాలంలో వర్షాలతో పుష్కలంగా జలాశయాల్లోకి నీరు రావడంతో రైతాంగం ఆనందంగా ఉన్నారన్నారు. తెలంగాణ ప్రజలకు అన్ని విధాలా మంచిచేసేందుకే కాంగ్రెస్ కృషి అన్నారు. మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన పొన్నం ప్రభాకర్ విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అదికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పదేళ్లలో కెసిఆర్ తెలంగాణను అభివృద్ధిచేశారు

### - తిరుమలలో ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** గత పదేళ్ళలో దేశంలోనే ఎక్కడ లేని విధంగా బిఆర్‌ఎస్ అధినేత,మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణను అభివృద్ధిచేశారని ఎమ్మెల్యే మల్లారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని మల్టీనేషనల్ కంపెనీలన్నింటినీ కెటిఆర్ హైదరాబాద్‌కు తీసుకువచ్చాడని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో ఎక్కడా పరిస్థితి బాగోలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. రియల్ ఎస్టేట్‌రంగంలో దేశంలోనే మొదటిస్థానంలో హైదరాబాద్ ఉండేదని, ప్రస్తుతం రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు ఆంధ్రలో ఆస్తులు అమ్ముకుని హైదరాబాద్‌కు వచ్చేవాళ్ళని, ఇప్పుడు తెలంగాణ వాళ్ళు ఏపిలో ఆస్తులు కొంటున్నారని అన్నారు. వ్యాపారాలు మొదలుపెడుతున్నారన్నారు. మొత్తం సీన్ రివర్స్ అయ్యిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబునాయుడు బాగా అభివృద్ధి చేస్తున్నాడన్నారు. తెలంగాణాలో మళ్ళీ కెసిఆర్ వస్తే పాతరోజులు వస్తాయని మల్లారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుంటానన్నారు. గత ఏడాది వచ్చినపుడు యూనివర్సిటీలు కావాలని స్వామివారిని వేడుకున్నానని గుర్తుచేశారు.నా కోరిక మన్నించి దేవుడు నాకు దేశంలోనే మూడు పెద్ద డీమ్డ్ యూనివర్సిటీలను ఇచ్చి నడిపిస్తున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ఆయన మంగళవారం తిరుమల పర్యటనలో టిటిడి నిబంధనలకు విరుద్ధంగా ఆలయం ముందు రాజకీయవ్యాఖ్యలు చేయడం దుమారం రేపుతోంది. మంగళవారం ఉదయం కుటుంబంతో కలసి శ్రీవారి ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంలో ఇద్దరు వేర్వేరు పార్టీల తెలంగాణ ప్రజాప్రతినిధులు కలసి రావడం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒకే సమయంలో ఆలయంలో క్యూలైన్లలో కలుసుకున్నారు.

## శ్రీవారి సేవలో మహిళా క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణి



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహిళ క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణి మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆమె ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనంచేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. వైఎస్ఆర్ కడపజిల్లాకుచెందిన ఈమె ఎడమచేతి స్పిన్నర్, బ్యాటర్‌గా ఇటీవల శ్రీలంకలో జరిగిన మహిళల వన్డేసిరీస్‌లో పాల్గొన్నారు. దేవుని ఆశీస్సులందుకున్నానని, తనకు విజయాలు కలగాలని వేడుకున్నానన్నారు.

## కుటుంబసభ్యుల చెంతకు ఒంటరిమహిళ



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో అనాదిగా,ఒంటరిగా తిరుగుతున్న ఓ మహిళను తిరుమల 1టౌన్ పోలీసులు కనుగొని ఆమెను సురక్షితంగా కుటుంబసభ్యులకు అప్పగించారు. మంగళవారం ఉదయం తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, స్టేషన్ రైటర్ మోహన్‌నాయుడు, సిబ్బంది స్వాతి(38)ని అప్పగించారు. విశాఖపట్నం జిల్లా గాజువాక అక్కిరెడ్డిపాలెంకు చెందిన స్వాతి కొంతకాలంగా తిరుమలలోనే ఉంటుంది. కుటుంబసమస్యలతో ఆమె భర్తనుండి దూరమై పదిరోజులుగా తిరుమలలో సంచరిస్తోంది. పోలీసులు నాకాబందీలో ఆమెను గమనించి చేరదీశారు. ఆప్యాయంగా పలకరించి వివరాలు రాబట్టి మంగళవారం ఆమెను కుటుంబసభ్యులకు అప్పగించారు.

# మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైను త్వరలో సాకారం: ఎంపి బాలశౌరి



**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైను త్వరలో సాకారం కాబోతుంది.మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఈ విషయాన్ని మంగళవారం వెల్లడించారు.ఢిల్లీలో లోక్ సభ సబార్డినేట్ లేజిస్లేషన్ చైర్మన్ హోదాలో వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్. రైల్వే ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైల్వే మంత్రిత్వ శాఖ విధి విధానాల గురించి చర్చించిన లోక్ సభ సబార్డినేట్ లేజిస్లేషన్ చైర్మన్ బాలశౌరి, మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని పలురైల్వే అంశాలను రైల్వే బోర్డ్ చైర్మన్ దృష్టికి తేవడం జరిగింది. కృష్ణా జిల్లా ప్రజలచిరకాల వాంఛ అయిన మచిలీపట్నం రేపల్లె రైల్వే నూతన లైను గురించి రైల్వే బోర్డు చైర్మన్ తో చర్చించడం జరిగింది. ఈ నూతన రైలు మార్గం కోసం గతంలో అనేక ఉద్యమాలు, ఆందోళనలు జరిగాయన్నారు. ఈ మార్గం వలన కోల్ కతా నుండి చెన్నై వెళ్ళే రైళ్ళువిజయవాడ జంక్షన్ మీదుగా వెళ్ళకుండా, మచిలీపట్నం మీదుగా వెళ్ళడానికి అవకాశం కలుగుతుందని, ఈ మార్గం గుండా రైళ్ళు ప్రయాణిస్తే 70 కిలో మీటర్ల మేరకు దుర్గం తగ్గడంతో బాటు, విజయవాడ జంక్షన్ పైన రైళ్ళ ట్రాఫిక్ భారం కూడా కొంతమేరకు తగ్గుతుందని, ప్రయాణ సమయం కలిసి రావడంతో బాటు సరుకు రవాణా ఖర్చులు కుడా గణనీయంగా తగ్గుతాయని తెలపడం జరిగింది, త్వరలో పూర్తి కానున్న మచిలీపట్నం పోర్టు నుండి కుడా సరుకుల రవాణాను తక్కవ ఖర్చుతో చేయవచ్చుని చైర్మన్ కు ఎంపి వివరించారు.తీరప్రాంతంలో అత్యంత ముఖ్యమైన కోస్టల్ లైనుగా ఇది భవిష్యత్తులో ఉపయోగపడుతుందని, ప్రధానంగా మచిలీపట్నం పోర్టుకు సరుకు రవాణాలో కీలక మార్గం కాబోతుందని వివరించడం జరిగింది. ప్రతిపాదిత కోస్టల్ రైల్వే కారిడార్ లో ( నరసాపూర్ - మచిలీపట్నం - రేపల్లె - నిజాంపట్నం - బాపట్లలను కలుపుతూ ) ఇది ముఖ్యమైన పాత్ర వహిస్తుందని, అందువలన సదరు మచిలీపట్నం రేపల్లె రైలు మార్గం యొక్క డి.పి.ఆర్ తయారిని వెంటనే పూర్తిచేసి పనులకు అవసరమైన అనుమతులు మంజూరు చేయవలసినదిగా ఎంపి కోరారు. కృష్ణా జిల్లా ప్రజల నుండి వస్తున్న అనేక విజ్ఞప్తుల మేరకు, మరియు ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి గాను, రామవరప్పాడు, గూడవల్లి, తెన్నేరు, పెడన, మచిలీపట్నం లో పెడన, మెడికల్ కళాశాల, బందరు పోర్ట్ మరియు గుడివాడ గేట్ల వద్ద నూతనంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి మరియు రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం కొరకు ప్రతిపాదనలను రైల్వే బోర్డు చైర్మన్ కు ఎంపి బాలశౌరి అందచేశారు. ఇవన్నికూడా కృష్ణా జిల్లాలో ట్రాఫిక్ సమస్యలకు తగ్గించడానికి సరైన పరిష్కారంగా నిలుస్తాయని వివరించారు. కృష్ణా జిల్లా ప్రజలు ఎప్పటినుండో మచిలీపట్నం నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు ఏర్పాటు చేయాలనీ కోరుతున్నారు. దీనిగురించి చైర్మన్ తో మాట్లాడుతూ గతంలో నర్సాపురం నుండి కొన్ని బోగీలు, మచిలీపట్నం నుండి కొన్ని బోగీలు గుడివాడలో కలిపి తిరుపతికి వెళ్ళేవారని, అందువలన తిరుపతి వెళ్ళే ప్రయాణికులకు ముఖ్యంగా వృద్ధులకు, మహిళలకు అసౌకర్యంగా ఉంటుంది అని, లగేజిని తీసుకు వెళ్ళడం, ప్లాట్ ఫారం లు మారడం ఇబ్బందికరంగా ఉందని వచ్చిన ఆరోపణల నేపధ్యంలో మచిలీపట్నం నుండి తిరుపతికి ప్రతిరోజూ తిరిగేలాగున ఒక రైలు ఏర్పాటు చేయాలని చైర్మన్ ను కోరడంజరిగింది.

# దసరా ఉత్సవాల ఆహ్వానపత్రిక ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు



దసరా ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి కావాల్సిన ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. ఈ దసరా ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను సిఎం చంద్రబాబు నాయుడు మంగళవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ కె రామచంద్ర మోహన్, ఇఓ వికె శీనా నాయక్, ఆలయ స్థానాచార్యులు శివప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, వేదపండితులు మంగళవారం ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ సిఎం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించగా, వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు. కమీషనర్, ఇఓ లు సిఎంకు ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. మూలా నక్షత్రం రోజున శ్రీ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించాలని కోరారు. దుర్గమ్మ ఆలయంలో భక్తులకు వైద్య సేవలందించడానికి ఇద్దరు వైద్యులను కేటాయిస్తూ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. భక్తులకు సేవలందించడానికి ఇద్దరు అర్హత కలిగిన ఎంబిబిఎస్ వైద్యులను కేటాయించాలని ఇఓ వికె శీనా నాయక్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖకు లేఖ రాశార. ఆ మేరకు వైద్య ఆరోగ్య శాఖ డా సురేష్‌బాబు, డా ఉదయకృష్ణ లను డిప్యుటేషన్‌పై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంకు కేటాయిస్తూ ఉత్తర్వులిచ్చింది. ఘాట్‌రోడ్డుపై, కనకదుర్గానగర్‌వైపు కూడా అంబులెన్సులు ఇప్పటికే సిద్ధం చేశామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మవారిని ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి కృష్ణమోహన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికిదుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోను ఎఇవో రమేష్‌బాబు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# గణనాధునికి 'మహానందీశ్వరుని' పట్టువస్త్రాలు సమర్పణ



శ్రీమహానంది దేవస్థానం తరపున కాణిపాకం స్వామివారికి పట్టు వస్త్రసాలను తీసుకువస్తున్న ఈఓ శ్రీనివాస్‌రెడ్డి,కాణిపాకం ఈఓ పెంచల కిషోర్, అధికారులు,అర్చకులు.

**కాణిపాకం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మహానంది శ్రీమహానందీశ్వర స్వామి దేవస్థానం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ప్రతి ఏటా కాణిపాకం దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీమహానందీశ్వర స్వామి దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు మంగళవారం శ్రీమహానంది దేవస్థానం ఈఓ ఎన్.శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అధికారులు కాణిపాకం ఆలయం ఈఓ ఈఓ కె.పెంచల కిషోర్‌లతో కలసి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ఈమేరకు పట్టువస్త్రాలను స్థానిక దేవస్థానం అతిది: గృహం నుండి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో అందజేశారు. వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామి,అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ, ప్రసాదాలను, శేషవస్త్రాలను, స్వామివారి చిత్రపటాలను అందజేశారు.

అలాగే మహానంది దేవస్థానం ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అధికారులను సత్కరించి స్వామివారి చిత్రపటాలను,

ప్రసాదాలను అందజేశారు.

ఈకార్యక్రమంలో శ్రీమహానంది దేవస్థానం ఏఈఓ మధు సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు,

టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చిట్టిబాబు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

# తిరుపతిలో జాతీయ మహిళా సాధికారత కాన్ఫరెన్స్ నిర్వహించడం చరిత్రాత్మకం

## - కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి కలెక్టరేట్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :** తిరుపతిలో సెప్టెంబరు 14,15వ తేదీల్లో రెండు రోజులు పాటు నిర్వహించడం దేశ చరిత్రలోనే ఏపీ రాష్ట్రానికి చారిత్రాత్మక ఘట్టమని జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈ కాన్ఫరెన్స్ దిగ్విజయంగా నిర్వహించుటకు లైజన్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించుటపై దిశా నిర్దేశం చేశారు. ఈ జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ మన రాష్ట్రం మన జిల్లా నందు మొట్ట మొదటి సారిగా జరుగుందని, దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చు ప్రముఖులకు ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారులకి స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి శిక్షణా తరగతులు నిర్వహించి వారికి వచ్చు ప్రముఖులతో ఎలా వ్యవహరించాలనే విషయాలపై తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ కార్యాలయపు సిబ్బంది, రెవెన్యూ డివిజన్ అధికారి రామ్మోహన్, ప్రోటోకాల్ డెప్యూటీ కలెక్టర్ శివరాం నాయక్, జిల్లా అధికారులు, లైజనింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# వైకాంగ్రెస్ ఆధ్వర్యంలో అన్నదాత పోరు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, ముఖ్యంగా యూరియా దొరక్క వారు పడుతున్న తీవ్ర ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం మంగళవారం వైకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు ఆందోళన కార్యక్రమాలు జరిగాయి.,పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని తరలి వచ్చారు.దాదాపు ప్రతి నియోజకవర్గంలో నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమం సందర్భంగా పోలీసులు కొన్ని షరతులు విధించడంతో కొన్ని చోట్లు వైకాంగ్రెస్ కార్యకర్తలు అసహనం వ్యక్తం చేసారు.తాము చేపట్టింది శాంతియుత కార్యక్రమమని ఆ పార్టీ శ్రేణులు వ్యాఖ్యానించాయి.పోలీసులు తమపై అత్యుత్సాహం ప్రదర్శించారని ఆ పార్టీ ఆరోపించారు.నందిగామ,విజయవాడలోని కొన్ని డివిజన్లో అన్నదాత పోరు ఆందోళన పోలీసులతో వైకాంగ్రెస్ నాయకులు వాగ్వాదానికి దిగారు.రైతులతో కలిసి రాష్ట్రంలోని అన్ని ఆర్డీఓ కార్యాలయాలకు వెళ్లి, ఆర్డీఓలకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయ రంగంలో సంక్షోభం మొదలైందని.. విత్తనాలు మొదలు, పంటలు అమ్ముకునే వరకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వైయస్సార్‌సీపీ స్పష్టం చేసింది. ఇప్పుడు సాగు సీజన్ ఆరంభమైనా ఎక్కడా యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, రోజంతా క్యూలో నిల్చున్నా, ఒక్క బస్తా కూడా దొరకడం లేదని.. బ్లాక్ మార్కెట్‌లో ఒక్కో బస్తాపై రూ.300కు పైగా ఎక్కువ వసూలు చేస్తున్నారని వైయస్సార్‌సీపీ వెల్లడించింది. ఇంత కఠోర వాస్తవాలు కళ్ల ముందే కనిపిస్తున్నా, ప్రభుత్వం మాత్రం యూరియా కొరత లేదంటూ బొంకుతోందని ఆక్షేపించింది. అందుకే రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపింది.

# ప్రవాసాంధ్రులు శక్తివంతులుగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## - ఫ్రాంక్‌ఫర్ట్‌లో భారత కాన్సులేట్‌ను సందర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రవాసాంధ్రులు శక్తివంతులుగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని, విధ్య, ఉద్యోగం, వ్యాపార అభివృద్ధి కోసం ఖండాంతరాలు దాటిన ప్రవాసాంధ్రులు మరింతగా అభివృద్ధి పథంలో పయనించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గత వారం రోజులుగా విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రెండు రోజుల పాటు జర్మనీలోని పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశంలోని ఫ్రాంక్ ఫర్ట్ లో ఉన్న భారత దౌత్య కార్యాలయాన్ని సందర్శించి, భారత కాన్సులేట్ జనరల్ బృందంతో భేటీ అయ్యారు. జర్మనీలో నివశిస్తున్న తెలుగువారి యోగ క్షేమ సమాచారాలను, అక్కడ తెలుగు ఎన్నారైలకు ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. యన్ ఆర్ ఐల అభివృద్ధికి ఏ పీ యన్ ఆర్ టి విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి భరోసానిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో జర్మన్ పెట్టుబడుల అవకాశాలపై మంత్రి శ్రీనివాస్ కాన్సులేట్ జనరల్ బృందంతో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో చిన్న, మధ్యతరహా పారిశ్రామిక రంగంతోపాటు, ఇతర ప్రాధాన్య రంగాల్లో కూడా జర్మన్ పెట్టుబడులకు అవకాశాలను మంత్రి చర్చించారు. జర్మనీలో పలు కంపెనీలలో సిఇవోలు గా కీలక స్థానాలలో ఉన్న పలువురు ప్రవాసాంధ్రులు ఈ సమావేశంలో పాల్గొని విలువైన సూచనలు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని, పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు అందిస్తుందని భరోసా మంత్రి బరోసానిచ్చారు.



జర్మన్ పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై అక్కడి కాన్సులేట్ జనరల్ బృందంతో సమీక్షిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఈ సమావేశంలో తెలుగు వెలుగు సంస్థ అధ్యక్షులు ప్రభంజన్, ఉపాధ్యక్షులు సూర్య వెలగ, జవ్వాజి గ్రూప్ సి ఇ వో కృష్ణ జవ్వాజి, ప్రవాసాంధ్రులు సుమంత్ కొర్రపాటి, టిట్టు మద్దిపట్ల, నరేష్ కోనేరు, పవన్ కుర్రా, శివ బాతల, వంశీ కృష్ణ దాసరి, పాల్గొన్నారు.

# రైతు ద్రోహి జగన్ రైతు బాంధవుడు సిఎం చంద్రబాబు

## గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు




**విశాఖపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** రైతుల పట్ల జగన్ ముఠా చూపిన వైఖరి అసలు రైతు శ్రేయస్సు కోసం కాదని, కేవలం మొసలి కన్నీరు కారుస్తూ మోసం చేసిన పాలన అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. దేశంలోనే కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచిన వాస్తవం, జగన్ పాలన రైతులపై ఎలాంటి ద్రోహం జరిగిందో స్పష్టంగా చెబుతోందని ఆయన అన్నారు. పల్లా మాట్లాడుతూ"జగన్ దృష్టి ఎప్పుడూ రైతుపై కాదు, మాఫియాలపై. ఇసుక మాఫియా, మద్యం మాఫియాలకు అండగా నిలిచి రైతు సమస్యలను విస్మరించాడు. వేలాది ప్రాణాలు తీసిన విషపూరిత మద్యం కుంభకోణం నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి ధర్నాల పేరుతో కొత్త నాటకాలాడుతున్నారు. కానీ రైతులు జగన్ దగా ఎప్పటికీ మర్చిపోరు" అని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని వివరించిన ఆయన"ఈ ఖరీఫ్ సీజన్‌లోనే ఏకంగా 7 లక్షల టన్నుల యూరియా సరఫరా చేశాం. ఇది జగన్ పాలనలో కంటే లక్ష టన్నులు ఎక్కువ. రైతు భరోసా పేరుతో జగన్ ఇచ్చింది కేవలం 7,500 మాత్రమే. కానీ చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ ద్వారా 14,000 అందించారు. ఎవరు రైతు బాంధవుడు? ఎవరు రైతు ద్రోహి? సమాధానం రైతులే చెబుతున్నారు" అని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోళ్లలోనూ కూటమి రికార్డు సృష్టించిందని ఆయన తెలిపారు."జగన్ పాలనలో కేవలం 42 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి, రూ 1,674 కోట్లు బకాయిలు పెట్టారు. కానీ కూటమి ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే 68 లక్షల టన్నులు కొనుగోలు చేసి, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో రూ 18 వేల కోట్లు జమ చేసింది. ఇదే రైతు పట్ల నిజమైన నిబద్ధత" అని పల్లా గారు స్పష్టం చేశారు. ఇన్పుట్ సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్, పావలా వడ్డీ రుణాలు అన్నీ జగన్ పాలనలో రైతులకు ద్రోహంగా మారాయని పల్లా గారు ఆరోపించారు."చంద్రన్న 90 శాతం సబ్సిడీ ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్‌ను రద్దు చేసి, పావలా వడ్డీ రుణాలను నిలిపివేసి రైతులపై భారం మోపింది జగన్ ప్రభుత్వం. ఇరిగేషన్ ప్రాజెక్టులపై 2014-19 మధ్య చంద్రన్న రూ.71 వేల కోట్లు ఖర్చు చేస్తే, జగన్ కేవలం రూ.30 వేల కోట్లు మాత్రమే పెట్టాడు. కొత్త ప్రాజెక్టు ఏదీ ప్రారంభించలేదు" అని విమర్శించారు."అన్నమయ్య ప్రాజెక్టు విషాదానికి, ఇసుక మాఫియాకు 43 మంది ప్రాణాలు బలైపోయారు. రైతు కోసం కాకుండా మాఫియాకు అండగా నిలిచిన ప్రభుత్వం జగన్‌దే. రైతు పట్ల నిబద్ధతతో వ్యవహరించిన నాయకుడు ఒక్కరే..చంద్రబాబు నాయుడు " అని రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# ముద్రగడను కలిసిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ

**గండేపల్లి సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త) :** మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం స్వగృహం కిర్లంపూడిలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ కలసి ఆరోగ్య పరిస్థితి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.దీంతో వీరి ఇద్దరి కలయిక జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాల్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. కిర్లంపూడి లో ముద్రగడ పద్మనాభం నివాసానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే వర్మ కు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు సాదరంగా స్వాగతం పలికారు. పిఠాపురం నియోజకవర్గ టిడిపి నేతలను మాజీ ఎమ్మెల్యే వర్మ ముద్రగడ పద్మనాభం కు పరిచయం చేశారు. ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబును మాజీ ఎమ్మెల్యే వర్మ కలవడంతో రాజకీయా వర్గాల్లో ఆసక్తి చర్చ జరిగింది. ఇటీవల కాలంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల్లో ముద్రగడ, వర్మ కలియక భవిష్యత్‌లో ఏమి జరుగుతుందోనని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# తురకపాలెంలో చేపడుతున్న కార్యక్రమాలపై కలెక్టర్ నాగలక్ష్మి సమీక్ష

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 9:** గుంటూరు గ్రామీణ మండలం తురకపాలెం గ్రామాన్ని జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో వైద్య నిపుణుల బృందం మంగళవారం సందర్శించి, ఇన్ఫెక్షన్ కారణాలను విశ్లేషించి చేపట్టిన నియంత్రణ చర్యలను సమీక్షించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం సంయుక్త సంచాలకులు డాక్టర్ హేమలత, డాక్టర్ ప్రవీణ్ నిపుణుల బృందం గ్రామంలోని ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ అసాధారణ మరణాల కారణాలను పరిశీలిస్తున్నారన్నారు. ఇంటింటికి నిర్వహించిన సర్వేలో సేకరించిన రక్త నమూనాలో అసాధారణ ఫలితాలు వచ్చిన వారికి గ్రామంలోని వైద్య శిబిరంలో చికిత్సలు అందించడంతో పాటు , మందులు , సూచనలు ఇవ్వడం జరిగిందని , అవసరమైన వారికి అధునాతన స్కాన్ల కోసం జీజీహెచ్ రిఫర్ చేస్తున్నారన్నారు. గుంటూరు మెడికల్ కళాశాల బృందం, ప్రైవేట్ ఆసుపత్రుల సంక్రమణ వ్యాధి నిపుణులతో కలిసి కేసు షీట్లు పరిశీలిస్తూ మరణాల కారణాలను నిర్ధారించే ప్రక్రియను ప్రారంభించారన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్లు గ్రామంలో నిధి కార్యక్రమాల ద్వారా వ్యక్తిగత పరిశుభ్రత, చుట్టుపక్కల శుభ్రత, భద్రమైన ఆహార అలవాట్లపై గ్రామస్తులకు నిరంతరం విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారన్నారు. డాక్టర్ ఏ.సిరి ఆధ్వర్యంలోని రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ గ్రామంలోని ఆరోగ్య పరిస్థితులను క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. అదే విధంగా అసాధారణ మరణాల కారణాలను పలు రాష్ట్రాల వైద్య ఆరోగ్య అధికారులు విశ్లేషిస్తు న్నారని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమాలను పరిశీలిస్తున్నారన్నారు.

# వైఎస్సార్సీ ఒక విషవృక్షం : మంత్రి సుభాష్

**సచివాలయం,సెప్టెంబర్ 09,ప్రభాతవార్త :** విషప్రచారాలను చేయడంలో వైసీపీ విష వృక్షంగా తయారైందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవ చేశారు.రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసిల్లో చేరుస్తున్నారంటూ వైసీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చీర్ల జగ్గిరెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు.మంగళవారం వెలగపూడి సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగ్గిరెడ్డి అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు.మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన జగ్గిరెడ్డి అవగాహన లోపం ఉందనేది ఆయన మాటల తీరుతో అర్థమవుతుందన్నారు.వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి కనీస అవగాహన లేకుండా మాట్లాడడం శోచనీయమన్నారు.శెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక అర్హత జగ్గిరెడ్డికి లేదని సుభాష్ స్పష్టంచేశారు.ఫోటోలతో ప్రచారం చేసుకోవడమనేది వైసీపీ నాయకులకు అలవాటు అని,తమకు వారిలా ఫోటోల పిచ్చిలేదని మంత్రి తెలియజేశారు.ఫోటోల పిచ్చితోనే 11స్థానాలకే పరిమితమైన వారిలో జ్ఞానోదయం రావడం లేదని సుభాష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.తమ ధోరణిని మార్చుకోకపోతే ఒకటికే పరిమితం కావలసి వస్తుందన్నారు.బిసిల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు.ఈనెల 12న విజయవాడలో బిసి మంత్రులు,శాసనసభ్యులతో సమావేశం కూడా నిర్వహిస్తున్నామన్నారు.స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 24శాతానికి తగ్గించిన వైసీపీ నేడు బిసీల పట్ల మొసలీ కన్నీరు కారుస్తుందన్నారు.బిసిలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ తెలుగుదేశమని,బార్లు,వైన్ షాపుల్లో శెట్టి బలిజలకు అవకాశం కల్పించిన ఘనత చంద్రబాబునాయుడు కే దక్కుతుందని మంత్రి తెలిపారు.సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో వైసీపీ నాయకులకు దిమ్మతిరిగి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు.యూరియా పై కూడా రైతుల్లో అనవసర భయాందోళనలు కల్పించి దుష్ప్రచారానికి వైసీపీ తెర తీసిందని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు.జగన్‌రెడ్డి తన ఐదేళ్ళ పాలనలో ఏటా సగటున 5లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారని,కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్‌లో 7లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోనికి తెచ్చామని ఆయన వివరించారు.ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712టన్నులు,ఈనెలలో 94,482టన్నులు సరఫరా చేశారన్నారు.

# సమాజ శ్రేయస్సుకు పాత్రికేయులు పాటుపడాలి

## ఆధ్యాత్మికవేత్త గౌరీ శంకర్ గురూజీ

**విజయవాడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువలను పెంచి, తద్వారా సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయులు పాటుబడాల్సిన అవసరం ఎంతైనా వుందని శ్రీ మహా విద్య ఉపాసకులు, బ్రహ్మశ్రీ డాక్టర్ పి.వి.గౌరీ శంకర్ గురూజీ పిలుపిచ్చారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన గురు పూజా మహోత్సవాలను పురస్కరించుకుని గురూజీ గోరంట్ల శివా గ్రీన్ వ్యాలీలో సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు దంపతులను శ్రీవారి శేషవస్త్రంతో సత్కరించి, ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ.. నిమ్మరాజు గడచిన 45 ఏళ్లుగా జర్నలిజం వృత్తిని నమ్ముకుని అటు సమాజ శ్రేయస్సుకు, ఇటు యూనియన్ నేతగా సహచర జర్నలిస్టు మిత్రుల సంక్షేమానికి తనవంతుగా పాటుపడుతున్నారని ప్రశంసించారు. అదే బాటలో అందరూ తమవంతు కృషి చేయాల్సిన అవసరముందన్నారు. నిమ్మరాజు స్పందిస్తూ.. గౌరీ శంకర్ గురూజీ కుటుంబంతో తనకు నాలుగు దశాబ్దాల సాన్నిహిత్యం వుందని సంతోషం వ్యక్తపరిచారు.

# అణుశక్తి వినాశ కారేకాదు,అత్యంత ప్రయోజనకారి

## - విజయవాడలో అణుశక్తి వినియోగాలను వివరించే ప్రత్యేక వైజ్ఞానిక ప్రదర్శన



విజయవాడలో అణుశక్తి వినియోగాలను వివరించే ప్రత్యేక వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థినీ,విద్యార్థులు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల విద్యార్థులు శాస్త్రవేత్తలతో కలిసి అణుశక్తి వినియోగాలను వివరించే ప్రత్యేక వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు.తమిళనాడులోని కల్పక్కం ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటమిక్ రీసెర్చ్ నిపుణుల ఆధ్వర్యంలో సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగిన ఈ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. వ్యవసాయం, వైద్యం, అంతరిక్షం, రక్షణ రంగాల్లో అణుశక్తి వినియోగంపై స్పష్టమైన అవగాహన కల్పించడమే దీని లక్ష్యమని విద్యార్థులు ప్రదర్శనంశాలను వివరిస్తూ తెలిపారు. కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఈ ప్రదర్శనకు సమన్వయాన్ని అందించింది.వైద్యంలో అణు సాంకేతిక వినియోగం: క్యాన్సర్ చికిత్సలో ఇప్పటికీ అనేక రోగులు కీమోథెరపీ వాడకం వల్ల జుట్టు ఊడిపోవటం, బలహీనత వంటి దుష్ప్రభావాలను ఎదుర్కొంటున్నారు. దీనికి పరిష్కారంగా బాబాట్రాన్ పరికరంను ప్రదర్శనలో చూపించారు. ఈ పరికరంలో ఉండే కోలిమీటర్ సాంకేతికత వల్ల క్యాన్సర్ కణితిపై నేరుగా చికిత్స చేయవచ్చు. దీంతో ఆరోగ్యకర కణాలు ప్రభావితం కావు. రోగికి అనవసరమైన బలహీనత రాదు. వ్యవసాయం, ఆహార భద్రతలో అణుశక్తి: వ్యవసాయ ఉత్పత్తులు, ఆహార పదార్థాలను ఎక్కువ రోజులు నిల్వ ఉంచడం పెద్ద సవాలుగా ఉంటుంది. దీని పరిష్కారం గామా ఛాంబర్ పరికరం. గామా కిరణాల సాయంతో ధాన్యాలు, పండ్లు, కూరగాయలు చెడిపోకుండా ఎక్కువకాలం నిల్వ చేయవచ్చు. దీని వల్ల రైతులకు అధిక లాభం, వినియోగదారులకు భద్రత కలుగుతుంది. అలాగే గామా కంపాక్ట్ పరికరం రక్తాన్ని శుద్ధి చేయడంలో విస్తృతంగా ఉపయోగపడుతుందని విద్యార్థులు వివరించారు. రక్షణ, అంతరిక్ష రంగాల్లో అణు సాంకేతికత: ప్రదర్శనలో న్యూక్లియర్ రియాక్టర్ పనితీరు, అణుఇంధనం ఉత్పత్తి, ప్రోటోటైప్ బ్రీడర్ రియాక్టర్లు వంటి సాంకేతిక అంశాలను ప్రదర్శించారు. రక్షణ రంగంలో అణుశక్తి ఆధారిత పరికరాల ప్రాముఖ్యతను కూడా వివరించారు. అంతరిక్ష పరిశోధనల్లో దీని ఉపయోగం వల్ల కొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమమవుతుందని శాస్త్రవేత్తలు చెప్పారు.

# రైల్వే ఎడిఆర్‌ఎంల నియామకం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 9,ప్రభాతవార్త** రైల్వేలో పనిచేస్తున్న పలువురు అధికారులకు అదనపు డిఆర్‌ఎంలుగా నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఈశాన్య రైల్వే జోన్‌లో పనిచేస్తున్న ఐఆర్‌టిఎస్ అధికారిణి నీతును లక్నో అదనపు డిఆర్‌ఎంగా అలాగే ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వేలో హైదరాబాద్ ఏడిఆర్‌ఎంగా పనిచేస్తున్న కె ముత్యాల నాయుడును సికింద్రాబాద్ ఏడిఆర్ ఎంగా బదిలీ చేసి ఆయన స్థానంలో దక్షిణ మధ్య రైల్వేలో ఎస్ఏ గ్రేడ్ హోదాలో పనిచేస్తున్న ఐఆర్ఎస్ఇ అధికారి డిఎస్ రామారావును హైదరాబాద్ డివిజన్‌లో అదనపు డిఆర్‌ఎంగా నియమించారు.

# సమాచార శాఖలో ఆరుగురు ఎడిలకు డిడిలుగా పదోన్నతులు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సమాచార శాఖ(ఐఅండ్‌పీఆర్)లో సహాయ సంచాలకులుగా(ఎడీ)లుగా పని చేస్తున్న ఆరుగురికి పదోన్నతి లభించింది.ఐఅండ్‌పీఆర్‌లో పి,వెంకటరాజు గౌడ్, ఎం,భాస్కరనారాయణ, ఎన్,వేలాయుధం, పి,వేణుగోపాలరెడ్డి, డి.రమేష్, ఎల్,రమేష్‌లు ఇప్పటివరకు ఎడీలుగా ఉన్నారు.

10-09pg10 12 GNT_10-09pg10.qxd 9/9/2025 10:48 PM Page 1



## టీమిండియాకు షాక్
# ఒక్కొక్కరూ ఔట్
### 4 నెలల్లో ఐదుగురు రిటైర్మెంట్

**న్యూఢిల్లీ:** భారత క్రికెటర్ల రిటైర్మెంట్ పరంపర కొనసాగుతోంది. నాలుగు నెలల్లో టీమిండియా నుంచి ఐదుగురు ఆటగాళ్లు అన్ని ఫార్మాట్ల నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. రోహిత్, విరాట్ రెండు ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యారు. వరుణ్ ఆరోన్, వృద్ధిమాన్ సాహా, చతేశ్వర్ పుజారా తర్వాత, ఇప్పుడు అమిత్ మిశ్రా కూడా టెస్ట్, వన్డే, టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. భారత మాజీ ఫాస్ట్ బౌలర్ వరుణ్ ఆరోన్ ఈ ఏడాది జనవరి 10న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. వరుణ్ టీమిండియా తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. చివరిసారిగా నవంబర్, 2015లో భారత టెస్ట్ జట్టులో కనిపించాడు. అలాగే భారత వికెట్ కీపర్‌బ్యాట్స్‌మెన్ వృద్ధిమాన్ సాహా ఫిబ్రవరి 1న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. డిసెంబర్, 2021లో చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఇక భారత టెస్ట్, టీ20 జట్ల మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వరల్డ్ కప్ 2024 గెలిచిన తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ తర్వాత, భారత్ ఇంగ్లాండ్ పర్యటనకు ముందు మే 7న టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. భారత స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కూడా టీ20, టెస్ట్ ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యాడు. కోహ్లీ కూడా టీ20 ప్రపంచ



కప్ 2024 తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అదేవిధంగా, రోహిత్ టెస్ట్ రిటైర్మెంట్ తీసుకున్న ఐదు రోజుల తర్వాత, మే 12న టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ తీసుకున్నాడు. చతేశ్వర్ పుజారా ఆగస్టు 24న అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. పుజారా భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ జూన్, 2014లో ఆడాడు. అదేవిధంగా జూన్, 2023లో ఆస్ట్రేలియాపై చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. తాజాగా భారత బౌలర్ అమిత్ మిశ్రా ఈ నెల 4న టెస్ట్, వన్డే, టీ20 అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అమిత్ భారత్ తరపున చివరి వన్డే అక్టోబర్, 2016లో, చివరి టెస్ట్ డిసెంబర్‌లో, చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఫిబ్రవరి, 2017లో ఆడాడు. టీమిండియా నుంచి చాలా కాలంగా దూరంగా ఉన్న అమిత్ మిశ్రా ఇప్పుడు 2025లో రిటైర్మెంట్ ప్రకటించాడు.

ఆట




## వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్..
# క్వార్టర్ ఫైనల్స్‌కు జైస్మిన్

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్ అస్తానా బంగారు పతక విజేత, భారత్ బాక్సర్ జైస్మిన్ లంబోరియా రెండుసార్లు ఒలింపియన్ బ్రెజిల్‌కు చెందిన జుసిలెన్ సెర్క్వేరా రోమియుపై ఆధిపత్య విజయంతో క్వార్టర్ ఫైనల్ స్థానాన్ని బుక్ చేసుకుంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని లివర్‌పూల్‌లో మంగళవారం జరిగిన ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ మహిళల 57 కిలోల విభాగంలో జైస్మిన్ రోమియోను మట్టి కరిపించింది. భారత బాక్సర్ గట్టి పోరాటం తర్వాత విజయం సాధించింది. లివర్‌పూల్‌లో, జైస్మిన్ మూడు రౌండ్లలో ఆధిపత్యం చెలాయించి 5-0 తీర్పును సాధించింది. దీంతో ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకానికి కేవలం ఒక విజయం దూరంలో ఉంది. ఇక ప్రపంచ బాక్సింగ్ కప్ రజత పతక విజేత అభినాష్ జామ్వాల్ కూడా పురుషుల 65 కిలోల రెండవ రౌండ్‌లో మెక్సికోకు చెందిన హ్యూగో బారన్‌పై 5-0 తేడాతో విజయం సాధించి తన ప్రచారాన్ని సజీవంగా ఉంచుకున్నాడు.

అయితే, మహిళల 54 కిలోల బరువు విభాగంలో సాక్షి 16వ రౌండ్‌లో టర్కీకి చెందిన హాటిస్ అక్బాస్ చేతిలో 0-5 తేడాతో ఓడిపోవడంతో ఆమె ముగింపు పలికింది. పురుషుల 80 కిలోల విభాగంలో జోర్డాన్‌కు చెందిన హుస్సేన్ ఇయాషైష్‌ను ఓడించి భారత్‌కు చెందిన లక్ష్య చాహర్ క్లినికల్ ప్రదర్శనతో 16వ రౌండ్‌కు చేరుకున్నాడు. లక్ష్య దూకుడుగా బౌట్‌ను ప్రారంభించినా జోర్డాన్ ఆటగాడు రెండవ రౌండ్‌లో అంతరాన్ని తగ్గించగలిగాడు. అయితే, మూడవ రౌండ్‌లో భారత ఆటగాడు 5-0 ఆధిక్యతతో విజయం సాధించాడు.

## ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్
## క్వార్టర్ ఫైనల్స్‌కు
# నిఖత్ జరీన్

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్ తన అద్భుతమైన పరుగును కొనసాగించింది. లివర్‌పూల్‌లో మంగళవారం జరిగిన మహిళల 51 కిలోల ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌కు చెందిన యుమా నిషినాకాను 5-0 తేడాతో ఓడించింది. 29 ఏళ్ల ఆమె తొలి రౌండ్‌లో ఉత్సాహభరితమైన సవాలును ఎదుర్కొంది కానీ నిషినాకా తన లయకు అంతరాయం కలిగించలేకపోయింది. జపాన్ బాక్సర్ మితిమీరిన క్లించింగ్‌కు రెండు పెనాల్టీ పాయింట్లు కూడా అందుకుంది. ఇది ఈ సంవత్సరం నిఖత్ యొక్క మొదటి అంతర్జాతీయ పోటీలో విజయం. కాగా మరో ముగ్గురు భారత మహిళా బాక్సర్లు పోడియం చేరుకోవడానికి కేవలం ఒక విజయం దూరంలో ఉన్నారు. పురుషుల ఈవెంట్ 60 కిలోల విభాగంలో సచిన్, 75 కిలోలలో సుమిత్, 90+ కిలోల విభాగంలో నరేందర్ అందరూ తమ తమ పోటీలలో ఓడిపోవడంతో వారి ప్రచారం ముగిసింది. సచిన్ 1-4 తేడాతో కజకిస్తాన్‌కు చెందిన బిబార్స్ జెక్సెన్ చేతిలో ఓడిపోయాడు, సుమిత్ బల్గేరియాకు చెందిన రామి కివాన్ చేతిలో 0-5 తేడాతో, నరేందర్ 1-4 తేడాతో ఇటలీకి చెందిన డియెగో లెంజీ చేతిలో ఓడిపోయాడు. మహిళల 65 కిలోల ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో, నీరజ్ ఫోగట్ ఇంగ్లాండ్‌కు చెందిన సచా హిక్కీపై ధైర్యంగా పోరాడింది. కానీ 2-3 తేడాతో ఓడిపోయింది. నిఖత్ జరీన్ ఈ పోటీలో ముందుండడంతో, 2025 ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లు క్వార్టర్ ఫైనల్స్ దశకు చేరుకోవడం రికార్డని చెప్పవచ్చు.

## గ్రాండ్ స్విస్: పసికూన చేతిలో
# గుకేష్ సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** గ్రాండ్ స్విస్ 2025, చరిత్రలో అతి పిన్న వయస్కుడైన గ్రాండ్‌మాస్టర్ అభిమన్యు మిశ్రా చేతిలో ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేష్ సంచలన ఓటమి చెందాడు. గ్రాండ్ స్విస్‌లో 5వ రౌండ్‌లో మిశ్రా చేతిలో పరాభవం చెందాడు. 16 ఏళ్ల మిశ్రాతో జరిగిన మ్యాచ్‌లో గుకేష్ డ్రాతో సరిపెట్టుకోకుండా, విజయం కోసం ప్రయత్నించి మూల్యం చెల్లించుకున్నాడు. అమెరికన్ అయిన మిశ్రా 12 సంవత్సరాల, 4 నెలల, 25 రోజుల వయసులో ఈ ఘనతను సాధించి చరిత్రలో అతి పిన్న వయస్కుడైన గ్రాండ్‌మాస్టర్‌గా రికార్డు సృష్టించాడు. అయితే, గుకేష్ త్వరలోనే స్కోరును సమం చేశాడు. అయితే డ్రాతో సరిపెట్టుకోవడానికి నిరాకరించిన గుకేష్ దాడిని మిశ్రాపైకి తీసుకెళ్లడానికి ప్రయత్నించాడు. ఈ ప్రక్రియలో అతను కొన్ని తప్పులు చేయడంతో ఓటమిపాలయ్యాడు. మరోచోట, ప్రజ్ఞానంద రమేష్‌బాబు కూడా ఐదవ రౌండ్‌లో ఓడిపోయాడు. మథియాస్ బ్లూబామ్ తెల్లటి పావులతో అతనికి షాక్ ఇచ్చాడు. ఓపెన్ విభాగంలో మరో చోట, నిహాల్ సరిన్ లియోన్ మెండోంకాతో జరిగిన అఖిల భారత పోరులో తన దేశ సహచరుడిని తెల్లటి పావులతో ఓడించి విజయం సాధించాడు. అర్జున్ ఎరిగైసి తెల్లటి పావులతో నికితా విటియుగోవ్‌పై కూడా విజయం సాధించగా, అభిమన్యు పురాణిక్ అధిక రేటింగ్ పొందిన వ్లాదిమిర్ ఫెడోసీవ్‌ను ఓడించాడు. మరోవైపు ఇటీవల గ్రాండ్‌మాస్టర్‌గా పట్టాభిషేకం చేసిన దివ్య దేశ్‌ముఖ్, అదే సమయంలో షంసిద్దీన్ వోఖిడోవ్ చేతిలో ఓడిపోయింది.



# నేషన్స్ కప్: ఒమన్‌పై భారత్ గెలుపు

**న్యూఢిల్లీ:** సిఎఎఫ్ఎలో నేషన్స్ కప్‌లో భారత్ చరిత్రలో తొలిసారి ఒమన్‌ను ఓడించింది. పెనాల్టీలతో భారత్ ఫుట్‌బాల్ జట్టు 3-2 తేడాతో ఒమన్‌ను ఓడించింది. నేషన్స్ కప్‌లో పెనాల్టీ షూటౌట్‌లో కెప్టెన్ గురుప్రీత్ సింగ్ సంధు అద్భుతమైన సేవ్ చేయడంతో భారత్ ఒమన్‌ను ఓడించి కాంస్యం గెలుచుకుంది. తజికిస్తాన్‌లో జరిగిన ఈ నేషన్స్ కప్‌లో అదనపు సమయంలో 1-1తో ముగిసిన తర్వాత పెనాల్టీలతో 3-2 తేడాతో ఉన్నత స్థానంలో ఉన్న ఒమన్‌ను ఓడించి, భారత్ మూడో స్థానంలో నిలిచింది. ఉదాంత సింగ్ కుమామ్ 80వ నిమిషంలో చేసిన గోల్, జమీల్ అల్ యహ్మది 55వ నిమిషంలో చేసిన ఓపెనర్ ఆటను రద్దు చేసిన తర్వాత, 30 నిమిషాల అదనపు సమయం కూడా ఎటువంటి ఫలితాన్ని ఇవ్వకపోవడంతో భయంకరమైన పెనాల్టీ షూటౌట్ ద్వారా అంతా రద్దయింది. 96వ నిమిషంలో ఒమన్ డిఫెండర్ అలీ అల్ బుసైదికి రెడ్ కార్డు పడింది. పెనాల్టీలలో భారత్ తరపున లలియన్జువాలా చాంగ్టే, రాహుల్ భేకే, జితిన్ ఎంఎస్ గోల్స్ చేయగా, అన్వర్ అలీ స్పాట్‌కిక్‌ను సేవ్ చేసి ఉదాంత గోల్ చేయడంలో విఫలమయ్యాడు. ఇంతలో, ఒమన్ తరపున థాని అల్ రుషైది, ముహ్సేన్ అల్ గస్సాని మాత్రమే స్పాట్ కిక్‌లు సాధించారు. హారిబ్ అల్ సాది, అహ్మద్ అల్ కాబి తమ గోల్‌ను మిస్ అయ్యారు. అయితే గురుప్రీత్ సింగ్ సంధు నాటకీయ రీతిలో జమీల్ అల్ యహ్మది నుండి ఆట చివరి కిక్‌ను సేవ్ చేశాడు. రెండు జట్లు దాదాపు సమాన సంఖ్యలో అవకాశాలను పంచుకున్నాయి. భారత్ ఆడటం ప్రారంభించి వింగ్స్‌పై విక్రమ్ ప్రతాప్ సింగ్, లలియన్జువాలా చాంగ్టే ద్వారా ఎదురుదాడులు ప్రారంభించింది. రెండవ అర్ధభాగంలో పునఃప్రారంభమైన 10 నిమిషాల్లోనే గోల్ చేశాడు. రాహుల్ భేకే 80వ నిమిషంలో వేసిన లాంగ్ త్రోను డానిష్ ఫరూఖ్ హెడ్ ద్వారా ఫార్ పోస్ట్ వైపు ఫ్లిక్ చేశాడు, ఉదాంత వేగంగా వచ్చి సహజంగానే హెడర్ కొట్టి నెట్‌లోకి దూసుకెళ్లి గోల్ చేశాడు. ఇక అదనపు 30 నిమిషాల్లో భారత్ షూటౌట్‌లో 2-0 ఆధిక్యంతో కాంస్య పతకాన్ని గెలుచుకుంది.



# తులం 1.10 లక్షలు



## బులియన్ చరిత్రలో కనివినీ ఎరుగని బంగారం రికార్డు ధరలు.. అదే దారిలో వెండి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశంలో బంగారం ధరలు కనీవినీ ఎరుగని రీతిలో పెరిగాయి. అమెరికా సుంకాలు, రష్యా అమెరికా యుద్ధం, నేపాల్ హింస వంటి వాటిప్రభావం బులియన్‌మార్కెట్‌కు సానుకూలంగా మారింది. దీనికితోడు ఈక్విటీ మార్కెట్లు సైతం ఈ వారంలో నత్తనడకలనే నడిచాయి. దీనితో ఇన్వెస్టర్లుసురక్షిత మార్గంగా బంగారంపై పెట్టుబడులను ఎంచుకున్నారు.

మంగళవారంక్కొరోజే తులం బంగారం లక్షా 10 వేలకు చేరింది. యాక్సిస్ మూచువల్‌ఫండ్ నివేదికలను అనుసించి చూస్తే 2025లో గతచరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని, ఔన్స్‌కి అంతర్జాతీయ మార్కెట్‌లో 3475 డాలర్లుగా ఉందని, వెండిధరలు కూడా ఔన్స్ ఒక్కింటికి 40 డాలర్లుగా నడుస్తోంది. ఈ రెండు విలువైన ఖనిజాలు కూడా ఏటికేడాది చొప్పున 35నుంచి 45శాతం పెరిగాయి. గ్లోబల్ ఇన్వెస్టర్లుకూడా సురక్షిత విభాగాలనే ఎంచుకోవడంతో ఇపుడు బంగారం,వెండిపై పెట్టుబడులు పెరిగిపోయాయి. ఫెడ్‌రిజర్వుకూడా వడ్డీరేట్లను తగ్గించవచ్చున్న అంచనాలు కూడా బులియన్ మార్కెట్‌ను ప్రభావితంచేసాయి. డాలర్ సూచీలో గడచిన ఫిబ్రవరి నుంచి 110 పాయింట్లు డాలర్ తగ్గి 99.7కి చేరింది. అమెరికా వ్యవసాయేతర గణాంకాలు కూడా నిరాశగా ఉన్నాయి. కేవలం 73 వేల మందికి మాత్రమే ఉపాధి కల్పించారు. 1.25 లక్షలమంది లక్ష్యం అయితే అధిగమించలేకపోయింది. దీనికితోడు డాలర్ మరింత క్షీణించగలదన్న అంచనాలు కూడా పెరగడంతో ఇపుడుబంగారంపై పెట్టుబడులు ఒక్కటే మార్గం అని బులియన్ నిపుణులు చెపుతున్నారు. డాలర్ క్షీణిస్తే బంగారం చౌకధరలకు మళ్లుతుందని ఇతర కరెన్సీల ఇన్వెస్టర్లుకూడా ఇపుడు ఇలాంటి అంశాలపైనే ఫోకస్ ఎక్కువ పెంచుతారని నిపుణుల అంచనా. అమెరికా ద్రవ్యోల్బణం 2.7శాతంగా జులైలో నమోదయింది.

ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లను 60 బేసిస్‌పాయింట్లవరకూ ఈఏడాదిచివరినాటికత గ్గించవచ్చుని, సెప్టెంబరులోనే 80శాతం రేట్‌కట్ అవకాశాలున్నట్లు కరెన్సీ నిపుణుల అంచనా. రెండోత్రైమాసికంలో బంగారం డిమాండ్ మూడుశాతంపెరిగి 1249 టన్నులకు చేరింది. ఈటీఎఫ్‌లలో కూడా మొదటి అర్ధభాగంలోనే 400 టన్నులవరకూ పెట్టుబడులుపెట్టారు. కేంద్ర బ్యాంకులు నికరంగా 166 టన్నులు అదనంగా కొనుగోలుచేసారు. ఆభరణాలు వార్షిక పద్ధతిలోచూస్తే 357 టన్నులు వినియోగించారు. పారిశ్రామికంగా కూడా 680 మిలియన్ ఔన్సుల వినియోగం జరిగింది.



## జేన్‌స్ట్రీట్ అప్పీళ్లను స్వీకరించిన శాట్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** సెక్యూరిటీస్ అప్పిలేట్‌ట్రిబ్యునల్ అమెరికాకు చెందిన జేన్‌స్ట్రీట్ అనుబంధ సంస్థలు దాఖలుచేసిన అప్పీలును విచారణకు స్వీకరించింది. హైఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ సంస్థగా ఉన్న జేన్‌స్ట్రీట్ అనుబంధ సంస్థల నిఫ్టీ బ్యాంకుసూచీ ఆధారంగా లొసుగులను పట్టుకుని అవకతవకలకు పాల్పడటంతో సెబీ జేన్‌స్ట్రీట్‌సంస్థను ట్రేడింగ్‌నుంచి సస్పెండ్‌చేసింది. దీనిపై ముగ్గురుసభ్యులున్న శాట్ బెంచ్ సెబీని ఇందుకు సంబంధించి మూడువారాల్లోపు వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది. వచ్చే విచారణను నవంబరు 18వ తేదీకి వాయిదావేసింది. దేశీయ డెరివేటివ్ మార్కెట్‌లో బోర్డు పరంగా సమస్యలున్నందున నవంబరు 18వ తేదీవరకూ విచారణకు అనుమతించింది. జేన్‌స్ట్రీట్ ప్రతినిదులు సెబీనుంచి వ్యక్తిగత విచారణకూడా ఈనెల 15వ తేదీకి వాయిదావేసింది. సెబీ తరపున సీనియర్ కౌన్సెల్ గౌరవ్ జోషి తన వాదనలు వినిపిస్తూ జేన్‌స్ట్రీట్ ఇప్పటికీ తన వివరణను సమాధానాన్ని దాఖలుచేయలేదని, జులై 3వ తేదీ వరకూ ఇవ్వకపోవడంవల్లనే ఎక్స్‌పార్టీ తాత్కాలిక ఉత్తర్వులు జారీచేస్తూ సంస్థ ట్రేడింగ్ యాక్సెస్‌ను సస్పెండ్‌చేసినట్లు వివరించారు. సెబీ సంస్థ ఇందుకు సంబంధించి సంజాయిషీ నోటీసు కూడా ఇవ్వలేదని గుర్తుచేసారు. జేన్‌స్ట్రీట్ తమ ట్రేడింగ్ వ్యూహాల వివరాలను సెబీకి ఇవ్వాలని, ముసాయిదా నివేదికలు, మీటింగ్స్ మినిట్స్, సర్క్యులర్ల విశ్లేషణ వంటివాటిని చేయడానికి ఎలాంటి వివరాలు ఇవ్వలేదని వెల్లడించారు. అప్పిలెంట్ల తరపున హాజరయిన సీనియర్ కౌన్సెల్ డేరియస్ ఖంబాటా తన వాదనలో ఎన్ఎస్, సెబీ సమీకృత నిఘావిభాగం దర్యాప్తులో ఎలాంటి అవకతవకలు గుర్తించలేదన్నారు.

# పంజాబ్‌నేషనల్ బ్యాంక్ ఛార్జీల బాదుడు




**ముంబయి, సెప్టెంబరు 9:** ప్రభుత్వరంగంలో రెండో అతిపెద్ద బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ తమ కస్టమర్లకు ఊహించని షాక్ ఇచ్చింది. కొన్ని సేవలకు సంబంధించిన సర్వీస్ ఛార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. కొత్త ఛార్జీలను దసరా ముందు రోజు అంటే అక్టోబర్ 1 నుంచే అమలులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. కొత్త మార్పుల్లో లాకర్ ఛార్జీలు, స్టాప్ పేమెంట్ ఇన్‌స్ట్రక్షన్ ఛార్జీలు, స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్, ఫెయిల్యూర్ ఛార్జీలు, నామినేషన్ ఛార్జీలు ఉన్నాయి. ప్రధానంగా లాకర్ తీసుకున్న వారిపై అదనపు భారం పడనుంది. బ్యాంకు ఉన్న ప్రాంతం, లాకర్ పరిమాణం వంటి కేటగిరీల ఆధారంగా లాకర్ ఛార్జీలను పెంచింది. 5 గ్రామీణ కేటగిరీల్లో 3 కేటగిరీలకు లాకర్ రేట్లను మార్చకుండా ఊరట ఇచ్చింది. అన్ని 5 సేమీ అర్బన్ కేటగిరీల్లో మాత్రం ఛార్జీలు పెంచేసింది. వీటితో పాటు అర్బన్, మెట్రో సిటీల్లోనూ ఛార్జీలు పెంచడంతో పాటు వేరు వేరుగా ఉంటాయని తెలిపింది. అలాగే స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్ ఫెల్యూర్ నెలవారీ ఛార్జీలను కొత్తగా తీసుకొస్తున్నామని తెలిపింది. ప్రస్తుతం పీఎన్‌బీఐ ఒక్క ఇన్‌స్ట్రూమెంటుకు స్టాప్ పేమెంట్ ఇన్‌స్ట్రక్షన్ ఛార్జీ రూ.100గా ఉంది. అయితే, ఒకేసారి ఎక్కువ చెక్కులు జారీ చేస్తూ స్టాప్ పేమెంట్ రిక్వెస్ట్ చేసినట్లయితే ఆ ఛార్జీలు రూ.300లుగా ఉన్నాయి. అయితే, ఇప్పుడు దానిని రూ.500 లకు పెంచారు. ఒక్క రిక్వెస్ట్ అయితే ఛార్జీలు రూ.100గానే ఉంటాయి 3 ఆపైన చెక్కులు జారీ చేసి రిక్వెస్ట్ చేస్తే మాత్రం ఇకపై రూ.500 పైన ఛార్జీలు కట్టాలి. లాకర్ పరిమాణం, బ్రాంచ్ ప్రాంతం బట్టి ఛార్జీలను పెంచింది పీఎన్‌బీ. వచ్చే సంవత్సరం రెంటు బకాయిలకు కొత్త ఛార్జీలు వర్తిస్తాయి. చిన్న లాకర్లకు అయితే గ్రామీణ ప్రాంతాల్లో రూ.1000గానే ఉంటారు. సెమీ అర్బణ్ ప్రాంతంలో అయితే రూ.1250 నుంచి రూ.1500లకు పెంచారు. ఇక అర్బన్, మెట్రో ప్రాంతాల్లో రూ.2000 స్థిరంగానే ఉంది. ఇక మధ్య స్థాయి పరిమాణం గల లాకర్లకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.2200 నుంచి రూ.2500లకు పెంచారు. సెమీ అర్బణ్ అయితే రూ.2500 నుంచి రూ.3 వేలకు పెంచారు. మెట్రో ప్రాంతాల్లో రూ.3500 నుంచి రూ.4 వేలకు పెంచారు. ఇక పెద్ద లాకర్లకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.2500 నుంచి రూ.4 వేలకు పెంచారు. సెమీ అర్బన్ రూ.3 వేల నుంచి రూ.5000 చేశారు. అర్బన్ ఏరియాల్లో రూ. 6500గా నిర్ణయించారు. మెట్రో ప్రాంతాల్లో రూ.5500 నుంచి రూ.7 వేలకు పెంచారు. వీ లార్జ్ లాకర్ల ఛార్జీల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఏ మార్పు లేకుండా రూ.6000 గా ఉంది. సెమీ అర్బణ్ ప్రాంతంలో రూ.6 వేల నుంచి రూ.7 వేలకు పెంచారు. అర్బణ్ ఏరియాలో రూ.8500, మెట్రో ప్రాంతాల్లో రూ.9000 పెంచారు. ఇలార్జ్ లాకర్లు అయితే గ్రామీణ ప్రాంతాల్లో రూ.10 వేలు, సెమీ అర్బణ్ రూ.10,500, అర్బణ్ ఏరియా రూ.11 వేలు, మెట్రోలో రూ.12 వేలుగా ఛార్జీలు పెంచారు. లాకర్ తీసుకునే సమయంలో వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం గ్రామీ, సెమీ అర్బణ్ ప్రాంతాల్లో ఈ ఛార్జీలు రూ.200, అర్బన్ మెట్రో ప్రాంతాల్లో రూ.500గా ఉన్నాయి. కొత్త ఛార్జీల ప్రకారం గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో అన్ని సైజుల లాకర్లకు రూ.200, స్మాల్, మీడియం లాకర్లు అర్బణ్, మెట్రో ప్రాంతాల్లో అయితే రూ.500గా నిర్ణయించారు. ఇక అర్బణ్, మెట్రో నగరాల్లో లార్జ్, వెరీ లార్జ్, ఎక్స్‌ట్రా లార్జ్ లాకర్లకు రూ.1000కి పెంచారు. ఇక నామినేషన్ ఛార్జీలను రూ.100గా నిర్ణయించారు.

# స్టాక్ సూచీలకు టెక్ కంపెనీల జోష్



**ముంబయి, సెప్టెంబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. ముఖ్యంగా ఐటి షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఈనెల 11న జరిగే బోర్డు సమావేశంలో షేర్ల బైబాక్‌పై నిర్ణయం తీసుకోనున్నట్లు కంపెనీ సంకేతాలివ్వడంతో ఇన్ఫోసిస్‌షేర్లు రాణించాయి. టిసిఎస్, హెచ్‌సిఎల్ షేర్లుకూడా సూచీలకు మద్దతిచ్చాయి. దీనికితోడు అమెరికా ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు తోడవడంతో మన సూచీలు నేడు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 81,129.69 పాయింట్లవద్ద లాభాల్లోప్రారంభం అయింది. రోజంతా అదేజోరు కొనసాగింది. ఇంట్రాడేలో 81,181.37 పాయింట్లవద్ద గరిష్టాన్ని చేరుకున్న సూచీ చివరకు 314 పాయింట్ల లాభంతో 81,101.32 వద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ కూడా 95.45 పాయింట్ల లాభంతో 24,868.60 వద్దముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 88.10గా చెలామణి అయింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్ర, ఆదాని పోర్టులు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటెర్నల్ అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, టైటాన్‌షేర్లు నష్టపోయాయి. ఆసియా మార్కెట్లలో కోస్పి, హ్యాంగ్‌సెంగ్ మార్కెట్లు లాభాల్లోనే ముగిస్తే జపాన్ ణిక్కీమాత్రం నష్టపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచముడు బ్యారెల్‌ధర 66.55 డాలర్లవద్దట్రేడ్ అవుతుంటేబంగారం ఔన్స్ ఒక్కింటికి 3653.04 డాలర్లవద్ద కొనసాగుతోంది.

వాణిజ్యం



## భారీగా పెరగనున్న
# విమాన ఛార్జీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:** విమాన చార్జీలు భారీగా పెరగనున్నాయి. టికెట్ ధరపై ఒక్కసారిగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారం 50 శాతం భారం కస్టమర్లపై పడుతోంది. ఈ నెల 22 నుంచి ఎకానమీ మినహా మిగతా తరగతుల విమాన టికెట్లపై జీఎస్టీ 18 శాతం పడబోతున్నది. ప్రస్తుతం ఇది 12 శాతంగానే ఉండటం గమనార్హం. దీంతో ఇక ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ ప్రయాణికులు 6 శాతం పన్నును అదనంగా చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడబోతున్నాయి. ఈ నెల 24న ప్రయాణించేందుకు, ఈ నెల 4నే మీరు ఓ బిజినెస్ క్లాస్ విమాన సీటును బుక్ చేసుకుంటే అప్పుడు మీ టికెట్ ధరపై 12 శాతం జీఎస్టీనే చెల్లించారు. అయితే ఇదే టికెట్‌ను ఈ నెల 23న బుక్ చేసుకుంటే టికెట్ ధరపై 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి వస్తుంది. చార్టర్డ్ అకౌంటెంట్లు దీప్ కొరాడియా, మానస్ చుగ్, అంకిత్ జోషి మాట్లాడుతూ 'జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం పన్ను రేట్లు మారక ముందు ఇన్వాయిస్, పేమెంట్ జరిగితే ఆ పన్ను రేట్లు మారిన తర్వాత సదరు సేవలు పొందినా పాత ధరలే వర్తిస్తాయి' అంటున్నారు. జీఎస్టీ రేట్లు మారకముందు టికెట్ బుక్ చేసుకుని, రేట్లు పెరిగిన తర్వాత ఒకవేళ ఆ టికెట్‌ను క్యాన్సిల్ చేసుకుంటే సదరు విమానయాన సంస్థ అప్పుడు చెల్లించిన ధర (12 శాతం జీఎస్టీ)నే రిఫండ్ చేస్తుంది. మారిన 18 శాతం రేటుతో చెల్లించదని చార్టర్డ్ అకౌంటెంట్ దీప్ కొరాడియా తెలిపారు. అయితే ఆ విమానయాన సంస్థ అనుసరించే క్యాన్సిలేషన్ చార్జీలు వర్తించే వీలున్నది. అంతేగానీ క్యాన్సిల్ చేసుకున్న టికెట్‌పై గతంలో వసూలు చేసిన జీఎస్టీని తిరిగి రిఫండ్ చేయవద్దని జీఎస్టీ చట్టంలో లేదని కొరాడియా చెప్పారు. కాబట్టి ఏదైనా కారణం చేత జీఎస్టీ పెరుగుదల విమానయాన రంగానికి పెద్ద దెబ్బేనని పరిశ్రమ వర్గాలు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జీఎస్టీ పెంపుతో టిక్కెట్ ధరలు పెరుగుతాయని దీంతో ప్రయాణీకుల సంఖ్య పడిపోవచ్చన్న ఆందోళనల్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ప్రయాణీకులపై ఆ భారం పడకుండా చూస్తే కంపెనీలకు నష్టమని పేర్కొంటున్నారు. ఏదైనా ఈ నిర్ణయం విమానయాన రంగం వృద్ధికి ఇబ్బందేనని చెప్తున్నారు. ఇక ఇప్పటికే పలు అంతర్జాతీయ సంస్థలూ జీఎస్టీ పెంపును విమర్శించిన విషయం తెలిసిందే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14